ఆగస్టు
2018

148

సంపుటి : 13 సంచిక : 4

వెల రు. 10/-

## ఈ సంచికలో........

అర్థ శతాబ్దపు మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం
ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడదాం
ప్రత్యామ్నాయ విధానాలతోనే దళిత హక్కుల పరిరక్షణ
వాణిజ్య యుద్ధాలు - ప్రమాద సూచికలు
జమిలి ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకం
మైనారిటీలపై గోగూండాల దాడులు
క్యూబా ఆరోగ్య రక్షణ వ్యవస్థ
జాత్యహంకారంపై తిరుగుబాటు బావుటా : నెల్సన్ మండేలా

**శతజయంతి నివాళి**

## జాత్యహంకారంపై తిరుగుబాటు బావుటా

# నెల్సన్ మండేలా

**సీతారాం ఏచూరి**

నెల్సన్ మండేలా ఇక లేరు. నా తరం కౌమారావస్థలో ఉన్నప్పుడు ఒక ప్రసిద్ధ గీతం ఈ రకంగా సాగుతూ ఉండేది : 'అసాధ్యమైన స్వప్నాన్ని స్వప్నించేందుకు/అజేయ శత్రువును ఓడించేందుకు/తట్టుకోజాలని విషాదాన్ని భరించేందుకు/ధైర్యశాలి కూడా వెళ్ళేందుకు భయపడేచోటికి పరుగెత్తేందుకు/సరిదిద్దజాలని తప్పును సరిదిద్దేందుకు/చేరుకోజాలని తారను చేరుకునేందుకు/ఇదే నా తపన/ఆ తారను అనుసరించేందుకు/అదిఎంత నిరాశాజనకమైనది అయినప్పటికీ/అది ఎంత దూరాన ఉన్నా పరవాలేదు...' ఎవరైనా ఒక వ్యక్తి ఈ ఆకాంక్షల కోసం జీవించి ఉంటే, ఇంకా ముఖ్యంగా తన జీవితకాలంలోనే ఈ మైలురాళ్ళను సాధించి ఉంటే ఆయనే ఎంతో ప్రేమగా మడీబాగా పిలిపించుకున్న నెల్సన్ మండేలా. ఆయన రాజకీయ జీవితం, కృషిని గురించి నిజంగా చాలా బాగానే పుస్తక రూపంలో వెలువడింది. కాబట్టి వాటిని గురించి పునరావృతం చేయాల్సిన అవసరం లేదు. అహ్మద్ కెథ్రాడా వంటి ఆయన తోటి సాయుధ కామ్రేడ్స్, తదితరులు ఆయన కాలాన్ని గురించి, ఆయన సేవల గురించి రచనలు చేశారు. అవన్నీ భవిష్యత్తులో కచ్చితంగా మరింతగా పరిపుష్టమవుతాయి, మెరుగవుతాయి. నా తరం పెరిగి పెద్దయినాక మండేలా అంటే స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం అశాంతియుతమైన మానవ స్ఫూర్తికి సంకేతంగా మారారు. ఒక యువకునిగా ఆయన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) యువజన విభాగాన్ని ఏర్పాటుచేశారు. తరువాత ఎఎన్‌సి సాయుధ విభాగం ఉమ్‌కోంటో వి సిజ్వేకు తొలి అధిపతి అయ్యారు. దక్షిణాఫ్రికా ప్రజలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడమేగాక వారికి వారి ప్రాథమిక మానవహక్కులను తిరస్కరించిన ద్వేషపూరిత మైన జాత్యహంకార పాలనకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన పోరాటవీరుడాయన. ఆయన అరెస్టయ్యారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన రివోనియా విచారణలో ఆయనకు జీవిత ఖైదు శిక్షపడింది. ఆ



విచారణలో ఆయన తన ప్రకటనను ఈ దిగువ వాక్యాలతో ముగించారు: "నా జీవిత కాలంలో నేను ఆఫ్రికా ప్రజల ఈ పోరాటంలో నన్ను నేను అంకితం చేసుకున్నాను. నేను శ్వేతజాతి పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడాను, నల్లజాతి పెత్తనానికి వ్యతిరేకంగా కూడా పోరాడాను. ప్రజలందరూ సామరస్యంగా, సమాన అవకాశాలతో జీవించే ప్రజాతంత్ర, స్వేచ్ఛాయుత సమాజంలో జీవించాలనే ఆదర్శాన్ని నేను మనసులో నింపుకున్నాను. నేను జీవించాలని, సాధించాలని కోరుకుంటున్న ఆదర్శం అది. ఇంకా అవసరమైతే నేను మరణించడానికి కూడా సిద్ధపడిన ఆదర్శం అది.(జూన్ 11, 1964)

రోబెన్ దీవిలోని అత్యంత కరడుగట్టిన జాత్యహంకార జైలులో అనుభవిస్తున్న తన సుదీర్ఘ కాల నిర్బంధంలో కొన్ని షరతులకు లోబడి విడుదల చేస్తామని ఆయనకు ఆరుసార్లు శ్వేతజాతి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అన్ని సందర్భాలలోనూ ఆయన ఆ వకాశాన్ని తిరస్కరించారు. చివరిసారిగా తిరస్కరిస్తూ ఈ రకంగా చెప్పారు: "ప్రజా సంస్థను నిషేధించి నాకు ఇవ్వదలచుకున్న స్వేచ్ఛ ఎటువంటిది? నా గత ఉల్లంఘనకు నన్ను అరెస్టు చేయ గలిగినప్పుడు నాకు కల్పించబోయే స్వేచ్ఛ ఎటువంటిది? దేశబహిష్కరణకు గురై బ్రాండ్‌ఫోర్ట్‌లో నా ప్రియ సతీమణి ఉండగా నా కుటుంబంతో ఎటువంటి ఆనందమైన జీవితం గడపాలని నాకు ఈ స్వేచ్ఛను కల్పిస్తున్నారు? నేను పట్టణ ప్రాంతంలో మాత్రమే జీవించవచ్చని చెబుతూ నాకు మీరు కల్పించబోయే స్వేచ్ఛ ఎటువంటిది? నేను పనికావాలని కోరేందుకు నా పాస్ మీద స్టాంపు వేయించుకునే అవసరం ఉన్నప్పుడు నాకు కల్పించే స్వేచ్ఛ ఎటువంటిది? నా దక్షిణాఫ్రికా పౌరసత్వాన్ని గౌరవించనప్పుడు నాకు ఇవ్వబోయే స్వేచ్ఛ ఎటువంటిది? స్వేచ్ఛామానవుడు మాత్రమే సంప్రదింపులు జరపగలడు. నేను, నా ప్రజలు స్వేచ్ఛగా లేనప్పుడు నేను ఎటువంటి వాగ్దానాన్నీ ఇవ్వజాలను, ఇవ్వలేను."

శాశ్వతమైన ఉత్తేజాన్ని అందించే ఆయన అజేయమైన స్ఫూర్తి ఇదే. ఆధునిక ప్రపంచంలో వర్ణ వివక్ష అరాచకత్వమంటూ అణచివేత పాలనకు గట్టిగా మద్దతిచ్చేవారితో సహా ప్రపంచం మొత్తం గుర్తించినప్పుడు మాత్రమే ఆయన విడుదలయ్యారు. అంతర్యుద్ధం ముగింపుకు రావడంతో కొన్ని సంవత్సరాల క్రితం అసాధ్యమైందిగా కన్పించిన వినాశకరమైన వర్ణవివక్ష వ్యవస్థ కూడా అంతమైంది. దక్షిణాఫ్రికా ప్రజలకు స్వాతంత్ర్యం లభించింది. వైరుధ్యాల నుంచేచరిత్ర ఎల్లప్పుడూ అవతరిస్తుందని మా తరం వారికి నేర్చుకోవలసిన ఒక పాఠం లభించింది. మండేలా విడుదల, ఆఫ్రికా ఖండంలోని అత్యధిక ప్రాంతాల ప్రజలకు బానిసత్వం నుంచి స్వాతంత్ర్యం లభించడంతో పాటు సోషలిస్టు సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడం, పోటాపోటీగా ఉన్న సైనిక, ఆర్థిక రక్షణలు ముగిసిపోవడంతో ప్రపంచాన్ని మరో సంక్షోభం చుట్టుముడుతున్న సమయం అది. 'ప్రతి సంక్షోభాన్ని చుట్టి ఒక అవకాశం ఉంటుంది' అనే ప్రాచీన చైనా నానుడి నిజమైనట్లు కన్పించింది.

నెల్సన్ మండేలాను కలుసుకునే అవకాశం నాకు మూడుసార్లు లభించింది. మొదటిది ఎఎన్‌సి 48వ మహాసభల సందర్భంగా లభించింది. దాన్ని 1960లో నిషేధించిన అనంతరం 1991 జులైలో దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో మొదటిసారి జరిగింది. ఆ వాతావరణం నిజంగా జీవిత కాల అనుభవం. ఒకరి నుంచి మరొకరు వేరుబడిపోయిన, దాదాపు మూడు దశాబ్దాల పాటు ఏకాంత జైలు శిక్షను అనుభవించిన కామ్రేడ్స్ అప్పటికి వృద్ధులైపోయినందున ఒకరినొకరు గుర్తుపట్టేందుకు ప్రయత్నించారు. వారిలో అనేక మంది విషాదకరంగా మనుగడ కోసం విడిచిపెట్టి

(మిగతా 34వ పేజీలో)

## ఈ సంచికలో...


1. జాత్యహంకారంపై తిరుగుబాటు బావుటా: నెల్సన్ మండేలా
సీతారాం ఏచూరి ................. 2

2. అర్థ శతాబ్దపు మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం
ఇఎంఎస్ నంబూద్రిపాద్ ......... 4

3. ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడదాం .......
డా॥ కె. హేమలత ............. 11

4. ప్రత్యామ్నాయ విధానాలతోనే దళిత హక్కుల పరిరక్షణ
వి. శ్రీనివాసరావు............... 17

5. వాణిజ్య యుద్ధాలు - ప్రమాద సూచికలు
ఎస్. వెంకట్రావు ............... 21

6. జమిలి ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకం
జె జగదీష్..................... 24

7. మైనారిటీలపై గోగూండాల దాడులు
జియా ఉస్ సలామ్............ 28

8. క్యూబా ఆరోగ్య రక్షణ వ్యవస్థ
డాన్ ఫిట్జ్ ..................... 30



**సంపాదకుడు:**

**ఎస్. వెంకట్రావు**

**సంపాదక వర్గం:**

**పాటూరు రామయ్య**

**బి.వి. రాఘవులు**

**తమ్మినేని వీరభద్రం**

**ఎస్. వీరయ్య**

**తెలకపల్లి రవి**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరఫున
ప్రచురణ కర్త, ముద్రాపకుడు:**బి.వి.రాఘవులు**
సంపాదకుడు : **ఎస్. వెంకట్రావు**
**ముద్రణ :** ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, 14-12-19, కృష్ణనగర్, తాడేపల్లి(మ) గుంటూరు(జి)
**ఫోన్: ఎడిటర్ : 9490099333**
**మేనేజర్ : కె.హరికిషోర్: 9490098977**
email:venkataraosankarapu@gmail.com
visit cpi(m) site at : cpim.org


# కార్ల్ మార్క్స్

"**త**త్వవేత్తలు ఇప్పటి వరకు ప్రపంచాన్ని పరిపరి విధాలా వర్ణించారు, కాని కావలసింది దాన్ని మార్చడం".... మహా తత్వవేత్త, విప్లవ కారుడు, కార్ల్ మార్క్స్, నూట డెబ్బయ్యేళ్ల క్రితం "థీసిస్ ఆన్ ఫ్యూర్‌బా" వ్యాసం రాస్తూ ఈ మాటలు చెప్పాడు. దానర్థం ప్రజల వాస్తవ జీవిత పరిస్థితుల నుండి తాత్విక సమస్యలు ఉద్భవిస్తాయి, ఆ పరిస్థితులను మార్చడం ద్వారా మాత్రమే అంటే- ప్రపంచాన్ని పునర్మించడం ద్వారా మాత్రమే ఈ సమస్యలు పరిష్కారమవుతాయి. మార్క్స్ జన్మించి సరిగ్గా 200 సంవత్సరాల తరువాత, ఆయన మరణించి 135 సంవత్సరాల తరువాత ఇప్పటికీ ఆ మాటలు వాస్తవాలే. ఎందుకంటే కార్ల్ మార్క్స్ ద్విశతాబ్ది ఉత్సవాలు ప్రపంచమంతా జరుపుకుంటున్న ఈ తరుణంలో ఆయన చూపిన మార్గంలో తప్ప వేరు మార్గంలో ఈ సమాజంలో ఉద్భవించే సమస్యలు పరిష్కారం కావని గడచిన రెండు శతాబ్దాల చరిత్ర రుజువు చేసింది.

మానవాళి చరిత్రలో అత్యంత ప్రముఖ మేధావులు లేవనెత్తిన ప్రశ్నలకు జవాబులు చెప్పడంలోనే మార్క్స్ ప్రజ్ఞ దాగి ఉంది అని విప్లవ నేత లెనిన్ "మార్క్సిజం యొక్క మూడు వనరులు, మూడు అంశాలు" అన్న గ్రంథంలో పేర్కొన్నారు. "మార్క్సిస్టు సిద్ధాంతం సర్వ శక్తివంతమైనది ఎందుకంటే అది వాస్తవం గనుక" అని లెనిన్ స్పష్టం చేశారు. కానీ బూర్జువా సిద్ధాంత వేత్తలు, వ్యాఖ్యాతలు మార్క్స్ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టులను అప్పటినుండి ఇప్పటివరకు తప్పు పడుతూనే ఉన్నారు. మార్క్సిజం నాశనం అయిపోవాలని కోరుకునే వారికీ, అలా నాశనం కానందుకు బాధపడేవాళ్లకు కొదవే లేదు. అలాంటివారే మార్క్సిస్టు గ్రంథాలను తగలబెట్టారు, నిషేధించారు, వక్రభాష్యాలు చెప్పారు, శాపనార్థాలు పెట్టారు. కానీ రెండువందల ఏళ్లయినా ఇప్పటికీ మార్క్సిజం బతికి వుండడానికీ, ప్రాసంగికత కోల్పోకపోవడానికీ కారణం స్టాలిన్ చెప్పినట్లు "మార్క్సిజం కేవలం సోషలిస్టు సిద్ధాంతం మాత్రమే కాక ఒక సమగ్ర ప్రాపంచిక దృక్పథంగా, ఒక తాత్విక వ్యవస్థగా" వుండడమే.

మార్క్సును తీసి పారేయడం సాధ్యం కాదని తెలుసుకున్న బూర్జువా సిద్ధాంత వేత్తలు మార్క్సునూ, ఆయన సిద్ధాంతాన్ని చరిత్రగా మార్చివేయడానికి కూడా ప్రయత్నించారు. మార్క్సిజం 19వ శతాబ్దానికి చెందినదని కనుక 21వ శతాబ్దానికి పనికి రాదన్నారు. మార్క్సిజం ప్రాసంగికతను ప్రశ్నించే వాదనలు, వ్యాసాలు, గ్రంథాలు చాలా వచ్చాయి, వస్తున్నాయి. మార్క్సిజం పిడివాదం కాదు, అది ఆచరణకు తాత్విక కరదీపిక. అందుకే ఆధునిక ప్రపంచంలో కూడా అనేకమంది ఆయన సిద్ధాంత ప్రాసంగికతను అర్థం చేసుకుంటున్నారు. న్యూయార్కర్ పత్రిక ఇలా రాసింది. "వాస్తవానికి, త్వరలో రెండురకాల ప్రజలు ప్రపంచంలో మిగులుతారు. ఆస్తి కలిగిన వారు, వారికి తమ శ్రమను అమ్ముకునే వారు. అసమానతలు సహజం అనీ, ముందుగా నిర్ణయించబడ్డాయనీ చెప్పే సిద్ధాంతాలు గాల్లో కలిసిపోయాక అన్ని చోట్లా కార్మికులు ఈ వ్యవస్థను అర్థం చేసుకోవడం అనివార్యమవుతుంది. అప్పుడు వాళ్లు తిరగబడి ఈ వ్యవస్థను కూలదోస్తారు..... ఈ జోస్యం చెప్పిన రచయిత కార్ల్ మార్క్స్. ఆయన రాసిన కరపత్రం పేరు "కమ్యూనిస్టు ప్రణాళిక". ఆయన చెప్పింది ఇప్పటికీ తప్పుకాదు."

అవును న్యూయార్కర్ రాసినట్లు మార్క్స్ చెప్పింది ఇప్పటికీ తప్పుకాదు. ఎందుకంటే నయాఉదారవాద ఆర్థిక విధానాలు సృష్టించిన పరిస్థితులు ప్రపంచమంతటా ఒకవైపు కొద్దిమంది శతకోటీశ్వరులనూ, మరోవైపు విస్తారమైన బికారులనూ పోగు చేస్తున్నాయి. ఈ అసమానతలు, వాటివల్ల తాము అనుభవిస్తున్న కష్టాలు దేవుడు సృష్టించినవి కావనీ పాలక వర్గాల విధానాలే దీనికి కారణమని శ్రామిక ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రజలే చరిత్ర నిర్మాతలు అని మార్క్స్ చెప్పాడు. తమ వాస్తవ జీవిత పరిస్థితుల నుండి ఉద్భవించే సమస్యలకు పరిష్కారం మార్క్స్ చెప్పినట్లు ఆ పరిస్థితులను మార్చడం ద్వారా మాత్రమే అంటే ప్రపంచాన్ని పునర్మించడం ద్వారా మాత్రమే లభిస్తుందని వారు తెలుసుకున్నప్పుడు వారు తప్పక విప్లవ పోరాటాల్లోకి వస్తారు. ప్రపంచాన్ని మార్చుకుంటారు. శ్రామిక ప్రజలకు ఇంతటి గొప్ప సిద్ధాంత ఆయుధాన్ని ఇచ్చిన కార్ల్ మార్క్స్ చిరస్మరణీయుడు, ఆయన సిద్ధాంతం అజేయం.


**చందా వివరాలు**

విడిపత్రిక: **రూ.10,** సంవత్సర చందా:**రూ.100,** పోస్టు ద్వారా **రూ. 120**

పోస్టు ద్వారా లేదా ఏజెంటు ద్వారా తెప్పించుకోవచ్చు.
లేదా మీ స్థానిక పార్టీ కార్యాలయంలో సంప్రదించండి.
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోనూ లభిస్తాయి.

**చిరునామా**

**మేనేజర్,**
**మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక),**
**ఎం.బి. విజ్ఞానకేంద్రం,**
**డోర్ నెం. 27-30-3, ఆకులవారి వీధి,**
**గవర్నర్‌పేట, విజయవాడ-520 002**

ఈ మాసం ముఖ్యాంశం

# అర్ధ శతాబ్దపు మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం

**కీ॥శే॥ ఇఎంఎస్ నంబూద్రిపాద్**



రచయిత సిపిఐ (ఎం)
మాజీ ప్రధాన కార్యదర్శి

**(1936లో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడినప్పటి నుండి 1986 వరకు భారత దేశంలో 50 సంవత్సరాల మార్క్సిస్టు సాంస్కృతికోద్యమాన్ని సమీక్షిస్తూ నాటి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ ఒక వ్యాసం రాశారు. 1986 ఏప్రిల్-జూన్ మార్క్సిస్ట్ (ఆంగ్లం)లో ప్రచురించబడిన వ్యాసం సంక్షిప్త అనువాదాన్ని మార్క్సిస్టు పాఠకులకు అందిస్తున్నాం... సంపాదకుడు)**

**1936** నవంబరులో అభ్యుదయ రచయితల సంఘం (ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్) ఏర్పడింది. ఆ సంస్థ వ్యవస్థాపక సభ్యులు ముల్కరాజ్ ఆనంద్ అధ్యక్షతన సంస్థ స్వర్ణోత్సవ సభ జరిగింది.

మన దేశ మార్క్సిస్టు సాంస్కృతికోద్యమ చరిత్రకు సంబంధించిన విలువైన సమాచార పత్రాలతో సుధీప్రధాన్ సంపాదకత్వంలో మూడు సంపుటాలు వెలువడ్డాయి. 1930 నుండి దేశంలో అభివృద్ధిచెందుతున్న రాజకీయ, కార్మిక, రైతాంగ వుద్యమాలతో సన్నిహితంగా కలసి సాగిన మన సాంస్కృతికోద్యమాన్ని అధ్యయనం చేయాలనుకునేవారందరి అభిమానానికి సుధీ ప్రధాన్ అర్హుడు. అభ్యుదయ రచయితల సంఘంతోపాటు ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్(ఐ.పి.టి.ఎ)ల పుట్టుక, అభివృద్ధి, వాటి సమస్యలను తెల్పే అందుబాటులో ఉన్న పత్రాలను సేకరించి, కూర్పు చేయటంలో సుధీప్రధాన్ ఎంతో నిగ్రహంతో, శ్రమకోర్చి కృషి చేశారు. ప్రతి సంపుటికీ ఆయనే ముందు మాటను సమకూర్చారు.

సాంస్కృతికోద్యమంతో ప్రధాన్‌కున్న వ్యక్తిగత అనుభవాలు, చురుకైన భాగస్వామ్యం ఈ సంపుటాల్లో ప్రతిబింబిస్తుంది. 1979లో మొదటి సంపుటిని వెలువరించినపుడు ఎందరో ప్రధాన్‌ను అభినందించారు. ఆ పుస్తకం ఆవిష్కరణ సభలో అమరులు అధికారి, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీల సమక్షంలో నాకొక సంపుటాన్ని అందించారు. ఆవిష్కరణ సభ మరియు మూడు సంపుటాలను అధ్యయనం చేశాక గత అనుభవాలను మననం చేసుకున్నాను. అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులు సంఘాన్ని నిలబెట్టటంలో పలు పోరాటాలు చేశారు. ముఖ్యంగా వుద్యమ ప్రత్యర్థుల నుండి, అనంతరం పై రెండు సంస్థల్లో జరిగిన అంతర్గత సంఘర్షణలను ఎదుర్కొన్న తీరును జ్ఞప్తికి తెచ్చుకున్నాను. పై భావసంఘర్షణల్లో పాల్గొనే బాధ్యత స్వీకరించిన గౌరవం నాకు దక్కింది. నా పాత్ర ప్రత్యేకించి నా మాతృ రాష్ట్రం కేరళకు, అక్కడిసాంస్కృతికోద్యమానికే పరిమితమయింది. సుధీప్రధాన్ పైతెల్పిన మూడు సంపుటాలలో సేకరించి పొందుపరచిన పత్రాలు భారత్‌లో మార్క్సిస్టు సాంస్కృతికోద్యమ సమగ్ర పరిణామాలపై పాఠకుల్లో సమగ్ర అవగాహనను పెంపొందించాలన్న లక్ష్య సాధన కు ఒక మేరకు వుపకరిస్తాయి.

**వామపక్షం-ఆవిర్భావం:**

1936లో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటు, అందునా లక్నో నగరంలో సంఘం మహాసభలు జరగటం యాధృచ్ఛికమే. భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల కోసం లక్నోలో తాత్కాలికంగా నిర్మించిన టౌన్‌షిప్ (కాంగ్రెస్ నగర్)లో ఆ సభలు జరిగాయి. కాంగ్రెస్ విధానాలను ఒక వామపక్ష నూతన మలుపు తిప్పటంలో ఈ వార్షిక సమావేశాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఆ కాంగ్రెస్ సమావేశాల్లో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షోపన్యాసం, దేశంలో వామపక్షవుద్యమాభివృద్ధి ప్రభావానికి స్పష్టమైన సంకేతంగా నిలిచే రెండు ముఖ్య ఘటనలను మనం చూడవచ్చును.

మొదటిది. భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక సంఘటిత కేంద్ర నాయకత్వ బృందం ఆవిర్భవించింది. అది దేశవ్యాపితంగా చిందరవందరగా పనిచేస్తున్న కమ్యూనిస్టు గ్రూపున్నింటినీ ఏకం చేసింది. రెండవది కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ(సియస్.పి) ఏర్పాటుకావటం. భారత కమ్యూనిస్టు పార్టీ, కొత్తగా ఏర్పడిన సిఎస్‌పిలు ప్రచారంలో పెట్టిన వామపక్ష భావజాల ప్రభావం కాంగ్రెస్ సమావేశాల అధ్యక్షోపన్యాసం లోను, అక్కడ ఆమోదించిన తీర్మానాలపైన ప్రతిబింబించింది.

లక్నో నగరం మరొక ముఖ్యమైన సభలకు ఆతిధ్యమిచ్చింది. అదే అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ (అనంతరకాలంలో అది కిసాన్‌సభగా మారింది) ఆవిర్భావ సభ, దాని స్వర్ణోత్సవ సభలకు కూడా 1986 మేలో ఇదే పాట్నా నగరం వేదికగా మారింది.

అర్ధశతాబ్దం క్రితం పాట్నాలో జరిగిన మూడు పై సమీకరణల్లోనూ జాతీయ కోణంలో చూసినపుడు కీలకమైనది కాంగ్రెస్ సభ. ఈ సభలోనే కాంగ్రెస్ విధానంలో వామపక్ష ఆలోచనల వైపు స్పష్టమైన మొగ్గుచూపింది. మిగిలిన రెండు సంస్థల సభలు ఇక్కడ జరిగి వుండకపోతే కాంగ్రెస్ సభలపై అంతటి ప్రభావం పడి వుండేది కాదన్నది వాస్తవం.

కిసాన్‌సభ ఆవిర్భావం ఇస్తున్న సందేశమేమిటి? భారత విశాల రైతాంగం, మొదట అధికారం కోల్పోయిన భూస్వామ్య శక్తుల నాయకత్వంలోనూ, అనంతరం సామ్రాజ్యవాద వ్యతిరేక వుద్యమ సారథులైన బూర్జువా నాయకుల నేతృత్వంలోనూ బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగానే స్వతంత్రంగా తమకు తాము సంఘటితపడుతూనే, ఈ క్రమంలో వారు నూతన మిత్రుల కోసం అన్వేషించ సాగారు.

పునర్నిర్మాణమైన భారత కమ్యూనిష్టుపార్టీ, కాంగ్రెస్‌లో అంతర్భాగంగా నూతనంగా ఏర్ప

డిన సియస్‌పిలు ఐక్య కార్యాచరణను ప్రారంభించాయి. దాని ప్రభావంతో అంతర్జాతీయ సంబంధాలుగల ఒక స్వతంత్రమైన వామపక్ష శక్తిగా, కాంగ్రెస్‌లో మితవాదుల పెత్తనాన్ని సవాలు చేసే శక్తిగా అవి ఆవిర్భవించాయి.

అభ్యుదయ రచయితల సంఘం, అనంతరం ఇండియన్ పీపుల్స్ థియేటర్ ఆవిర్భావంతో ఒక నూతన వామపక్ష ధోరణి ఆరంభమైనట్లు సూచిస్తున్నది. దాని ప్రభావం కేవలం రాజకీయ, ఆర్థిక వుద్యమానికే పరిమితం కాలేదు. సాంస్కృతికోద్యమంతో కూడా తన సంబంధాలను దృఢతరం చేసుకుంది.

సుధీ ప్రధాన్ మొదటి సంపుటి తెరవటంతోనే అభ్యుదయ రచయితల సంఘంపై ముల్క్ రాజ్ ఆనంద్ రాసిన వ్యాసం దర్శనమిస్తుంది. అది పాఠకులను గతంలోకి తీసుకెళుతుంది... అందులో భారత్‌లో పాలకులపై భ్రమలు తొలగి పోతున్నాయి. వేరొకవైపున అనైక్యత నెలకొం టున్న బాధాతప్త కాలమది. 1931 పెట్టుబడి దారీ సంక్షోభం వలన విలువలు పతనమౌ తున్నాయని గ్రహించగల్గుతున్న కాలమది. నైరాశ్యపు చిత్తడి నేలల్లోని బ్లూమ్స్‌బరీ కాఫీ కేఫ్‌ల నుండి మాలో కొందరం బయట పడ్డాము. ఆ పూర్వ రంగంలో అభ్యుదయ రచయితల సంఘపు కేంద్రం పురుడుపోసు కుంది. 1936 లక్నోలో అభ్యుదయ రచయితల సంఘం ప్రారంభ మహాసభ జరిగాక రాష్ట్రాల మహా సభలు జరిగాయి. పలు భాషా ప్రాంతాల మహా సభలు జరిగి ప్రాంతీయ శాఖలు, కమిటీలు ఏర్పడ్డాయి. భారత్‌లోని ప్రముఖ రచయితలు ఈ సంఘంలో లేదా దాని చుట్టూ చేరారు. పెద్ద సంఖ్యలో సభ్యులుగా నమోదు చేసు కున్నారు. సంస్థ స్వరూపం గుణాత్మకంగా మారింది. ప్రజా సంస్కృతి పరిరక్షణకు అంకితమైన ప్రపంచ సంస్థల్లో ఒక పెద్ద సంస్థగా పి.డబ్ల్యు.ఎ. రూపొందింది. (పేజి 1,2, సంపుటి-1)

"1936 లక్నోలో అభ్యుదయ రచయితల సంఘం ప్రారంభ మహాసభ జరిగాక రాష్ట్రాల మహా సభలు జరిగాయి. పలు భాషా ప్రాంతాల మహా సభలు జరిగి ప్రాంతీయ శాఖలు, కమిటీలు ఏర్పడ్డాయి. భారత్‌లోని ప్రముఖ రచయితలు ఈ సంఘంలో లేదా దాని చుట్టూ చేరారు. పెద్ద సంఖ్యలో సభ్యులుగా నమోదు చేసు కున్నారు. సంస్థ స్వరూపం గుణాత్మకంగా మారింది."



రవీంద్రనాథ్ ఠాగూర్, మున్షీ ప్రేమ్‌చంద్, సజ్జాద్ జాహీర్

అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులు, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శిగా దీర్ఘకాలం పనిచేసిన సజ్జాద్ జాహీర్ తన జ్ఞాపకాలను ఇలా మననం చేసుకుంటున్నారు. "1935 అనంతరం రెండు సంవత్సరాలను గుర్తు చేసుకుందాం. ఆర్థిక సంక్షోభపు రాజకీయ పర్యవసానాలు ప్రపంచాన్ని చుట్టుముట్టాయి. జర్మనీలో నాజీపార్టీనేత హిట్లర్ నియంతృత్వానికి దారితీసింది. జర్మనీ నుండి పారిపోయి బాధాకరమైన పరిస్థితుల్లో వున్న నిర్వాసితులు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఇంగ్లండ్, పారిస్ నగర వీధుల్లో మనకు కన్పించేవారు. ఫాసిస్టు అణచివేతల గురించిన బాధామయ గాధలు ప్రతిచోటా విన్పిస్తుండేవి. కళా విజ్ఞాన రంగంలో తేజోవంతమైన దేశంగా విరాజిల్లుతున్న జర్మనీ కేంద్రంగా బాధాకరమైన భయానక చీకటి నీడలు యూరపు అంతటా విస్తరిస్తున్నాయి. ఆ పరిణామాలతో మన హృదయాలు, మనసుల నుండి ప్రశాంతత అంతరించి పోతున్నది. ఈ ఆధునిక అరాచకత్వ వెల్లువ నుండి ఒక నూతన శక్తి ఆవిర్భవిస్తున్నది. అదే ఫ్యాక్టరీ కార్మికుల సంఘటిత శక్తి. సహకార స్ఫూర్తితో కలసి పనిచేయటం ద్వారా పెట్టుబడిదారీ దోపిడి, అణచివేతలకు వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటాల నుండి ఆవిర్భవించిన శక్తి అది. నిరంతర వర్గపోరాటాల అనుభవం ఈ వర్గంలో ఒక విప్లవకర వర్గ చైతన్య స్ఫూర్తినింపుతుంది. ఆ చైతన్యం అందించిన శక్తితో కాల చక్రాన్ని వెనక్కి తిప్పాలన్న పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రయత్నాలను విఫలం చేస్తుంది. నూతన సమాజపు సృష్టికర్తగా నూతన శక్తి ఆవిర్భవిస్తుంది. (పేజి 33,34, సంపుటి-1)

టూకీగా... 1936న లక్నో నగరం ఒక నూతన వర్గపు రాజకీయ శక్తికి, భారత సమాజంలోని అన్ని వర్గాలు, తరగతులను తనలో ఇముడ్చుకోగల శక్తికి జన్మనిచ్చింది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్ నాయకత్వం, అంతర్జాతీయ కార్మికవర్గ సార్వత్రిక మార్గదర్శకత్వంలో, నాయకత్వంలో ఆ శక్తి పని చేస్తుంది.

ఈ నూతన శక్తి కేవలం ఒక రాజకీయ వుద్యమం మాత్రమే కాదు. అఖిల వుద్యమాల మేలుకలయిక. మానవుని వ్యక్తిగత మరియు సామాజిక జీవనపు ఏ ఒక్క పార్శ్వాన్ని అది స్పృజించకుండా వదిలేయదు. సాంస్కృతిక రంగంలో పోరాటమనేది ఆర్థిక, రాజకీయ, సామాజిక పోరాటాలతో విడదీయరాని అంతర్భాగంగా మనం గమనించాలి.

**సంస్కృతి - రాజకీయాలు అవిభాజ్యమైనవి:**

అభ్యుయ రచయితల సంఘం ఆవిర్భావ సభకు రవీంద్రనాథ్ ఠాగూర్, సరోజినీ నాయుడు, మున్షీ ప్రేమ్‌చంద్ వంటి భారత సాహిత్య రంగంలో దిగ్గజాలనదగ్గ పలువురి ఆశీస్సులున్నాయి. ఆ సభకు ప్రేమ్‌చంద్ అధ్యక్షతవహించి ప్రసంగించారు.

ఇప్పటివరకూ భాష మరియు సంబంధిత సమస్యలపై చర్చించటంతోనే మనం సంతృప్తి చెందుతున్నాము. ఆనాటికి అందుబాటులోవున్న ఉర్దూ, హిందీ విమర్శనాత్మక సాహిత్యపు నిర్మాణం మరియు భాషా చట్రాలకు మాత్రమే పరిమితమైవున్నాయి. ఇది ఒక ముఖ్యమైన, అవసరమైన పని. మన సాహిత్య స్రష్టలు, వుద్దండులు ఈ ముందస్తు అవసరాలకు స్పందించి, తమ కర్తవ్యాన్ని శ్లాఘనీయంగా పూర్తిచేశార

**"సాంప్రదాయ వర్గాల చేతుల్లో ఇంత కాలంగా జాతి ధర్మాలను కోలోతున్న మన సాహిత్యం, కళలను కాపాడుకోవటం, కళలను ప్రజల హృదయాలను తాకేలా సన్నిహితం చేయటం, జీవిత వాస్తవాలను ప్రతిబింబించే ప్రాణాధారమైన రంగాలుగా వాటిని మార్చటం ద్వారా మాత్రమే, వాస్తవ జీవితాన్ని నమోదు చేసి మనల్ని భవిష్యత్ దర్శనంవైపు నడుపగల్గుతుంది."**

నటంలో ఎలాంటి సందేహానికీ తావులేదు. ప్రయాణంలో భాష ఒక మజిలీ మాత్రమే. కానీ అది అంతం కాదు. మన ఆలోచనలకు, ఆవేశాలకు ఒక ఆకారాన్నివ్వటం మరియు వాటికి సరైన దిశానిర్దేశం చేయటమే దాని ప్రయోజనం. ఒక భాష ఏ ప్రయోజనం కోసం నిర్మించబడిందో, ఆ ఉద్దేశం నెరవేరిందో లేదో కనుగొనటంపట్ల మాత్రమే మనమిపుడు ఆసక్తి కల్గివున్నాము.

ఇదే ఈ మహాసభ ప్రధాన వుద్దేశము. (డి–52) ప్రేమ్‌చంద్ ఇలా చెప్పారు "మన సాహిత్యాభిరుచి శీఘ్రగతిని మార్పు చెందుతున్నది. జీవిత వాస్తవాలను ఒడిసి పట్టేందుకు అది ఎక్కువెక్కువగా ముందుకొస్తున్నది. దాని ఆసక్తి అంతా సమాజం గురించి లేదా ఒక సామాజిక ప్రమాణంగా వున్న మానవుని గురించి మాత్రమే. విఫల ప్రేమ గురించి గానం చేయటంపై లేదా అద్భుత వర్ణనలతో సంతృప్తి చెందే రచనలు చేయటంలో దానికి ఆసక్తి లేదు. జీవన సమస్యలకు మరియు సామాజిక విలువలకు పెద్దపీట వేసే రచనా వ్యాసంగం పట్ల మాత్రమే దానికి ఆసక్తి వుంది. మనలో విమర్శనాశక్తిని ప్రేరేపించలేని సాహిత్యం, మన ఆధ్యాత్మిక అవసరాలను సంతృప్తి పరచనలేక శక్తిహీనమై, గమనశీలతలేక, కఠినమైన జీవిత వాస్తవాలను ఎదుర్కొనే దృఢచిత్తాన్ని ఇవ్వలేదో అలాంటి సాహిత్యం వల్ల నేడు మనకెలాంటి ప్రయోజనం లేదు. దాన్ని ఒక సాహిత్యమని కూడా మనం పిలువలేము."

గతంలో మతం గురించి మననం చేసుకుంటూ ఇంకా ఇలా తన అభిప్రాయాలను కొనసాగించారు. "మానవులకు ఆధ్యాత్మిక, నైతిక అంశాలలో మార్గదర్శకత్వం వహించే కర్తవ్యాన్ని మతం తనంత తానే స్వీకరించింది. ఈ పనిలో భయం, బుజ్జగింపు, తీర్పు, దండనలను తన ప్రధాన పరికరాలుగా వినియోగించింది. నేడు సాహిత్యం ఒక నూతన కర్తవ్యాన్ని స్వీకరించింది. వారసత్వ సౌందర్య బోధనకు పనిముట్టుగా అది పనిచేస్తున్నది. ప్రకృతి పరిశీలన ద్వారా రచయిత ఈ భావనను పెంపొందించుకునే కొద్దీ అతని రచనలు సార్ధకతను సంతరించుకుంటాయి.

అతడు మానవత్వానికి సామాజిక వాహకుడు కూడా. నీతికి నిలువెత్తు నిదర్శనంగా ఉదాత్త శీలంతో రూపొందుతాడు. అట్టడుగున వున్నవారికి దోపిడీ, పీడనలకు గురౌతున్న వ్యక్తులకు లేదా బృందాలకు సహాయపడి, వారి సమస్యలకు మద్దతుగా నిలవటం అతని బాధ్యతగా వుంటుంది. అతడు తన రచనలను వెలువరించటంలో ముందస్తు న్యాయ నిర్ణేత సమాజమే.

తన రూపకంలో భావప్రకటన మరియు కథాగమనం ఎంత సంపూర్ణంగా వుంటే అతని కథ వాస్తవికతకు అంత దగ్గరగా వుంటుంది. అతని పరిశీలన, మానవ స్వభావాన్ని సృష్టిస్తుంది. తను సృష్టించిన పాత్రలు కేవలం మానసిక శాస్త్ర కోణం నుంచి మాత్రమే మానవులను పోలివుంటే చాలదు. అంతేగాక ఆ పాత్రలు కండరాలు, ఎముకలతో కూడిన వాస్తవమైన మానవులకు చెందినవిగా మనమంతా సంతృప్తిచెందగల్గాలి. కృత్రిమ మనిషిని మనం నమ్మలేం. అతని చర్యలు , ఆలోచనలు మనల్ని గాఢంగా ప్రభావితం చేయలేవు."

అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపక మహాసభ అధ్యక్షోపన్యాసంలో మున్షీ ప్రేమ్‌చంద్ భారత్ మరియు ప్రపంచ విశిష్ట సంస్కృతులను భారతదేశభక్తిని, అంతర్జాతీయ మానవతా దృష్టిని సమ్మిళితం చేస్తూ ఒక గమనార్హమైన సాహిత్య విమర్శ చేశారు.

ముల్క్‌రాజ్ ఆనంద్, సజ్జాద్ జహీర్ మరియు ఇతర కామ్రేడ్స్ మన దేశ నాగరికతకు సంబంధంలేని కొన్ని బాహ్య అంశాలను దిగుమతి చేసుకోలేదని అర్థమౌతున్నది. కానీ మాక్సిమ్ గోర్కీ, రోమైన్ రోల్లారిడ్, హెన్రీ బార్‌బోస్ వంటి ప్రఖ్యాత సాహిత్య దిగ్గజ్జాలు ప్రపంచవ్యాపితంగా వెదజల్లిన సాహిత్య బీజాలను ఆమోదించి, పోషించేందుకు మన భూమి తగు సారవంతంగా వుందని వారి వుపన్యాసాలు చాటి చెప్పాయి.

ఈ పూర్వ రంగంలో స్థాపించబడిన అభ్యుదయ రచయితల సంఘం రాజకీయ, సాంస్కృతిక అంశాలతో కూడిన ఒక ప్రణాళికను ఆమోదించటం సహజం.

భారత సమాజంలో (రాడికల్) మౌళిక మార్పులు జరుగుతున్న కాలమది. మరణోన్ముఖమై నాశనమౌతూ పతనావస్థకు చేరిన ప్రతీపశక్తుల స్ఫూర్తి ఇప్పటికీ పనిచేస్తున్నది. కానీ దాన్ని పొడిగించేందుకు కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాంప్రదాయ సంస్కృతి విచ్ఛిన్నమయ్యాక, జీవిత వాస్తవాల నుండి తప్పించే ప్రమాదకర ధోరణులకు భారతీయ సాహిత్యం లోనవుతున్నది. ఎలాంటి ఆధారాలు లేని ఆధ్యాత్మికత మరియు ఆదర్శవాదులు వాస్తవాల నుండి తప్పించుకుని లొంగిపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫలితంగా దాని శరీరము, మెదడు రక్తహీనతకుగురై అతినిష్టగల లాంఛన ప్రాయమైన, రసహీనమైన, వక్రబుద్ధితో దుశ్శీలమైన సిద్ధాంతాన్ని దత్తత తీసుకుంటున్నది.

భారతీయ జీవనంలో జరుగుతున్న మార్పులకు అనుగుణమైన రీతిలో సాహిత్యంలో శాస్త్రీయమైన హేతువాదాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, దేశంలో అభ్యుదయ స్ఫూర్తికి అండగా నిలవటం స్పందించటం మరియు సృష్టించటం భారత రచయితల బాధ్యత. కుటుంబం, మతం, లింగము, యుద్ధము మరియు సమాజం వంటి పలు అంశాలలో నెలకొంటున్న విచ్ఛిన్నకర, అహేతుక ధోరణులను నిరుత్సాహ పరచాలి. అందుకు అవసరమైన ఒక సాహిత్య విమర్శనా ప్రక్రియను వారు అభివృద్ధి చేయాలి. మతోన్మాదం, జాతి వైషమ్యాలు, మనిషిని మనిషి దోపిడీ చేసేందుకు ప్రేరేపిస్తున్న సాహిత్య ధోరణులను ఎదిరించాలి".

"సాంప్రదాయ వర్గాల చేతుల్లో ఇంత కాలంగా జాతి ధర్మాలను కోలోతున్న మన సాహిత్యం, కళలను కాపాడుకోవటం, కళలను ప్రజల హృదయాలను తాకేలా సన్నిహితం చేయటం, జీవిత వాస్తవాలను ప్రతిబింబించే ప్రాణాధారమైన రంగాలుగా వాటిని మార్చటం ద్వారా మాత్రమే, వాస్తవ జీవితాన్ని నమోదు చేసి మనల్ని భవిష్యత్ దర్శనంవైపు నడుపగల్గుతుంది.

భారత నాగరికతలోని వుత్తమ సాంప్రదాయాలకు వారసులముగా ప్రకటించుకుంటూనే, మన దేశంలో నెలకొన్న ప్రతీపచర్యల ప్రభావాలను అన్ని కోణాలలో దుయ్యబట్టాలి. అర్థవివరణతోనూ మరియు సృజనాత్మక కృషి (భారత మరియు విదేశీ రెండు వనరులలో)

ద్వారా గట్టిగా ప్రయత్నిస్తూ నూతన జీవన విధాన దిశగా మన దేశాన్ని నడపగలగాలి.

సామాజిక వెనుకబాటు మరియు వ్యక్తి ఆధారిత రాజకీయాల పునాదితో భారత్‌లో ఆధునిక సాహిత్యం తలపడుతుందని మనం నమ్ముతున్నాము. మనల్ని పతనంవైపు లాగుతున్న ఉదాసీనత, క్రియాశూన్యత, కుతర్కాలను విచ్ఛిన్నకరమైనవిగా తిరస్కరిస్తాం. మనల్ని ఆచరణకు ప్రోత్సహించే ఒక తర్కబద్ధ వెలుగులో, స్వయం సంఘటితమయ్యేందుకు, పరివర్తన చెందే విధంగా మన సంస్థలను, సదాచారాలను పరిరక్షించటం ద్వారా మనలో విమర్శనాత్మక దృష్టిని వుత్పన్నం చేయగల్గాలి. అప్పుడే అభివృద్ధికరమైన అంశాలుగా వాటిని మనం ఆమోదించగల్గుతాము.

పై తెల్పిన అంశాలలో చెప్పుకోదగ్గ స్థాయిలోలేని అంశాలకు ద్వితీయ మహాసభ కొన్ని సవరణలు చేసింది.(పేజి20-21 వాల్యుం-1) నిరోధించవలసిన సాహిత్య ప్రక్రియల్లో విశృంఖల శృంగారం అంశానికి సవరణ చేయబడింది. అంతిమంగా అభ్యుదయ రచయితల సంఘం లక్ష్యాలు, వుద్దేశ్యాలు కిందివిధంగా సవరించబడ్డాయి.

1. దేశంలోని పలు భాషా ప్రాంతాలతో సంబంధాలు నెలకొల్పుకుని రచయితల సంఘాలను పటిష్టపరిచేందుకు సాహిత్యాన్ని ప్రచురించి మహాసభలు నిర్వహించటం ద్వారా ఈ సంఘాల మధ్య సమన్వయం నెలకొల్పాలి. కేంద్ర సంఘంతో, ప్రాంతీయ సంఘాలకు సన్నిహిత సంబంధాలను ఏర్పరచాలి. అభ్యుదయ రచయితల సంఘం పునాది లక్ష్యాలతో విభేదించని అలాంటి సాహిత్య సంఘాలతో సహకరించాలి.

2. దేశంలోని ప్రధాన పట్టణాలన్నింటా అసోసియేషన్ విభాగాలను ప్రారంభించాలి.

3. సాంస్కృతిక రంగంలో విచ్ఛిన్నాలను ఎదిరించాలి. తద్వారా దేశ స్వాతంత్ర్యం మరియు సామాజిక పున:

నిర్మాణాలను ప్రోత్సహించాలి. అభ్యుదయ సాహిత్యాన్ని వుత్పత్తి చేయాలి. అనువాదాలు చేయాలి.

4. అభ్యుదయ రచయితల ప్రయోజనాలను పరిరక్షించాలి.

5. స్థిరమైన అభిప్రాయాల వ్యక్తీకరణకు, భావప్రకటనా స్వేచ్ఛకై పోరాడాలి. (పేజి 87-98, సంపుటి-1)

మున్షీ ప్రేమ్‌చంద్ అధ్యక్షోపన్యాసం మరియు సంఘం ప్రణాళికలు మహాసభ ఆమోదం పొందటంలో ఒక అంశం స్పష్టమౌతున్నది. సృజనాత్మక రచయితలు, ఇతర కళాకారులు

**“విదేశీపాలన నుండి విముక్తి పొందాలంటే శతాబ్దాలుగా భారత సమాజంలో పేరుకుపోయిన మరియు కాలం చెల్లిన వాటన్నింటికీ చెల్లు చీటీ పలకాలని కోరుతున్నారు. ఆధునీకరణకు అనుగుణంగా భారతీయుల జీవనం మరియు సంస్కృతిలో మార్పులు జరగాలని కాంక్షిస్తున్నారు. ఈ మార్పులన్నీ రచయితల, కళాకారుల సౌందర్యోపాసన, అభిరుచులు, ప్రతిభల నుండి విడదీయరాదు.”**



కళారూపాన్ని ప్రదర్శిస్తున్న ఇండియన్ పీపుల్స్ ఆర్ట్ థియేటర్ కళాకారులు

రాజకీయాలకు అతీతంగా వుండాలన్న ధోరణి మరియు ఆకాలంలో ప్రబలుతున్న "డాబుసరి"గా వుండాలన్న సిద్ధాంతం నుండి పూర్తిగా విడగొట్టుకున్నారు. ప్రతి సునిశిత రచయిత, కళాకారుడూ తమ చుట్టూ జరుగుతున్న పరిణామాలకు ఆందోళన చెందుతున్నాడు. విదేశీపాలన నుండి విముక్తి పొందాలంటే శతాబ్దాలుగా భారత సమాజంలో పేరుకుపోయిన మరియు కాలం చెల్లిన వాటన్నింటికీ చెల్లు చీటీ పలకాలని కోరుతున్నారు. ఆధునీకరణకు అనుగుణంగా భారతీయుల జీవనం మరియు సంస్కృతిలో మార్పులు జరగాలని కాంక్షిస్తున్నారు. ఈ మార్పులన్నీ రచయితల, కళాకారుల సౌందర్యోపాసన, అభిరుచులు, ప్రతిభల నుండి విడదీయరాదు. ప్రపంచ మానవాళి మెడపై కత్తిలా వేలాడుతున్న ఫాసిజం మరియు యుద్ధం ప్రమాదం గురించి సున్నిత మనస్కులైనవారెవరైనా ఆందోళనకు గురికాకుండా వుండలేరు. పి.డబ్ల్యు.ఎ. ఏర్పడిన కొన్ని వారాలు తరువాత జూన్ 1936లో లండన్‌లో అంతర్జాతీయ రచయితల అసోసియేషన్ ద్వితీయ మహాసభలు జరిగాయి. రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ చటర్జీ, మున్షీ ప్రేమ్‌చంద్, పి.సి.రే, జవహర్‌లాల్ నెహ్రూ, ప్రమీలా చౌదరి, రామానంద చటర్జీ, నందలాల్ బోస్‌లు సంతకాలు చేసిన పి.డబ్ల్యు.ఎ. ప్రణాళిక ప్రతిని ఆ మహాసభలకు అందజేశారు.

**రాజకీయ విభేదాలు:-**

పి.డబ్ల్యు.ఎ. ఏర్పాటు నాటి సానుకూల జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగలేదు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు ఒక కొసలోను, వామపక్ష భావాలుగల కాంగ్రెస్ వారిని వేరొక వైపున ఇమిడ్చి వుంచిన ఐక్యత తరువాతి మూడు సంవత్సరాలలో విచ్ఛిన్నమయింది. 1936లో కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో సుభాష్ చంద్ర బోస్ విజయం సాధించారు. కమ్యూనిస్టులు, సోషలిస్టుల మధ్య మరియు వారిరువురికీ మధ్య చీలికలకు అంకురార్పణ జరిగింది. ఈ కాలంలో నెహ్రూ ఆయన అనుచరులు ప్రదర్శించిన వూగిసలాట అంతిమంగా వారిని మహాత్మా గాంధీకి నమ్మకమైన అనుచరులుగా మార్చేసింది. క్విట్ ఇండియా పోరాటం ప్రారంభించాక కమ్యూనిస్టులు మరియు కమ్యూనిస్టేతరుల మధ్య భీకరపోరు పరాకాష్టకు చేరింది.

పి.డబ్ల్యు.ఎ నాల్గవ అఖిల భారత మహాసభల ప్రధాన కార్యదర్శి సజ్జాద్ జాహీర్ పలు పత్రాల సంపుటికి రాసిన ముందు మాటను పరిశీలిస్తే పై పరిణామాల ప్రభావాలు పి.డబ్ల్యు.ఎ.పై ప్రతిబింబించిన తీరు వెల్లడౌతుంది. ఆయన ఇలా చెప్పారు. "మన దేశ రాజకీయ క్షేత్రంలోని పరిణామాలకు అనుగుణంగానే సాహిత్యం, కళా రంగాలలో పరిణామాలు ప్రతిష్టంభన దశకు చేరినట్లు మనకు స్పష్టమౌతున్నది. 1943 మే నాల్గవ వారంలో బొంబాయిలో జరిగిన అభ్యుదయ రచయితల మహాసభలు సాహిత్య రంగంలో నెలకొన్న ప్రతిష్టంభనను బద్దలు చేశాయి. (పేజి-1, సంపుటి-3)

క్విట్ ఇండియా వుద్యమ అనుకూల, వ్యతిరేక బృందాల మధ్య రాజకీయ రంగంలో జరిగిన గొప్ప విభజన దేశంలో కొనసాగింది. పి.డబ్ల్యు.ఎ. స్థాపనలోనూ కీలకపాత్ర పోషించిన వారిలో కొందరు ఆ సంస్థకు, అది తలపెట్టిన ప్రతి కార్యక్రమానికి భయానక శత్రువులుగా మారారు. ఇందులో ఆశ్చర్యపడవల సిందేమీ లేదు. పి.డబ్ల్యు.ఎ. స్థాపన సందర్భంగా వ్యక్తమైన

"వేరొకవైపున ఈ 50 సంవత్సరాల్లోనే సాంస్కృతిక రంగంలో అసాధారణమైన రీతిలో కార్యాచరణ వూపందుకుంది. ఉద్యమం యొక్క ప్రతిదశలోనూ, అది క్షీణించి, విభజన చెందే కాలంలో కూడా సృజనాత్మక కార్యాచరణల వూపు కొనసాగింది. ఈ అంశం పై విస్తృత సమాచారాన్నిచ్చే పత్రాలను తన మూడు సంపుటాల్లోనూ పొందుపరచటం ద్వారా ఎడిటర్ సుధీ ప్రధాన్‌కే ఆ ఘనత దక్కుతుంది."

ఐక్యత కేవలం సంస్కృతికి మాత్రమే పరిమిత మైనది కాదు. అది రాజకీయ, సాంస్కృ తిక ఐక్యతల సంగమం. జాతీయ, అంతర్జా తీయ రాజకీయ పరిస్థితుల్లో మార్పులు సంభవిం చినపుడు వాస్తవ ఐక్యత విచ్ఛిన్నం కాక తప్పలేదు.

యుద్ధానంతరం, 1947లో ఆంగ్లేయుల నుండి భారతీయుల చేతికి అధికారం బదిలీ కావటం, నూతన జాతీయ పరిణామాలకు పరా కాష్టగా నిల్చింది. ఈ పరిణామాలపై సాహి త్యం మరియు కళారంగాల్లో భిన్నమైన, పరస్పర విరుద్ధమైన అంచనాలు వెలువడ్డాయి. అప్పటి నుండి గత నాలుగు దశాబ్దాలుగా జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల్లో సంభవిస్తున్న ప్రతి మలుపు, ఇక్కడి రాజకీయ కార్యకర్తలు మరియు వివేచనాపరుల మధ్య విభజనకు దారితీసింది. ఏ కళాకారుడు, రచ యిత, మేధావి ఈ ధోరణికి మినహాయింపుకాదు. పి.డబ్ల్యు.ఎ. వ్యవస్థాపక మహాసభ జరిగి అర్థ శతాబ్దం గడిచిపోయింది. మొదటి మూడు సంవత్సరాలు మినహాయిస్తే ఈ కాలమంతా నాయకులు, కార్యకర్తల మధ్య భీకర పోరాటాలు జరిగాయి. రాజకీయ వుద్యమాలతో పాటు, సాంస్కృతికోద్యమాలలో కూడా ఈ పోరాటాలు నడిచాయి.

ఈ సందర్భంగా ఒక విషయాన్ని గమ నంలో వుంచుకోవాలి. గత 50 సంవత్సరాలుగా వుత్పన్నమైన విభేదాలను పరిష్కరించాలని మార్క్సిస్టు సాహిత్యోద్యమం పట్ల లోతైన అవ గాహనగల కార్యకర్తలు మరియు సానుభూతి పరులు కోరుతున్నారు. పై అభిప్రాయాలతో సానుకూలంగా స్పందించే వారందరూ అర్థ శతాబ్దం క్రితం ఏర్పడిన పి.డబ్ల్యు.ఎ. మరియు అనంతర దశాబ్దంలో ఏర్పడిన ఐ.పి.టి.ఎ. సంస్థలను పునరుద్దరించాలని, అవి ఐక్యంగానూ, ఏక మనస్కతగల సంస్థలుగానూ పనిచేయాలని కాంక్షిస్తున్నారు. పై తెల్పిన మూడు సంపుటాల సంపాదకుడు సుధీప్రధాన్ ప్రతి సంపుటానికి ప్రత్యేకంగా వ్రాసిన తన ముందుమాటలో కూడా పై అభిప్రాయమే వ్యక్తమౌతున్నది. భారత కమ్యూనిస్టు వుద్యమ నాయకత్వంలో దొర్లిన రాజకీయ, సైద్ధాంతిక లోపాలే మార్క్సిస్టు సాహిత్యోదమం బలహీనపడేందుకు పాక్షికంగా నైనా కారణభూతమయ్యాయన్న ఆయన పలు చోట్ల చేసిన విమర్శలను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ఈ దృక్పథం సరైనదేనా? నేనలా భావించటం లేదు. వేరొకవైపున ఈ 50 సంవత్సరాల్లోనే సాంస్కృతిక రంగంలో అసాధారణమైన రీతిలో కార్యాచరణ వూపందుకుంది. ఉద్యమం యొక్క ప్రతిదశలోనూ, అది క్షీణించి, విభజన చెందే కాలంలో కూడా సృజనాత్మక కార్యచరణల వూపు కొనసాగింది. ఈ అంశం పై విస్తృత సమాచారాన్నిచ్చే పత్రాలను తన మూడు సంపుటాల్లోనూ పొందుపరచటం ద్వారా ఎడిటర్ సుధీ ప్రధాన్‌కే ఆ ఘనత దక్కుతుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజానీకం నుండి మరియు ఒంటరితనం నుండి బయపడేం దుకు కమ్యూనిస్టు వుద్యమం ప్రయత్నిస్తున్న కాలంలోనే క్విట్ ఇండియా వుద్యమంలో కూడా సాహిత్యం, నాటకం, జానపద కళలను తమ రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా శక్తివంత మైన ఆయుధాలుగా వినియోగించారు. గత కాలంతో పోల్చినపుడు రాజకీయ మనుగడ కోసం పార్టీ పోరాటం చేస్తున్న కాలంలోనే సాహిత్య కళారంగాల్లో ఎక్కువ ఫలితాలను తీయగల్గారు. సృజనాత్మక వుత్పత్తులను అందించగలిగారు.

మార్క్సిస్టు సాంస్కృతికోద్యమపు తిరుగులేని సేవలేమిటి? కళాత్మక సృష్టి మరియు అభినం దనలు వున్నత వర్గాల మేధావులకు మాత్రమే పరిమితం కాలేదు. సంఘటిత కార్మికవర్గ వుద్య మం, రైతాంగ వుద్యమాలు అభివృద్ధి చెందు తున్న ఇతర శ్రామికప్రజల వుద్యమాలకు తోడై లక్షలాది పీడితులను మేల్కొల్పాయి. ఈ మేల్కొ లుపు కేవలం రాజకీయ చైతన్యానికే పరిమితం కాదు. అది వారి సౌందర్యాత్మక అభిరుచుల పురోభివృద్ధికి, సృజనాత్మక ప్రతిభలను వెలికి తీసేందుకు తోడ్పడ్డాయి. 1955 డిసెంబరు న్యూఏజ్ పత్రిక వ్యాసంలో ఈ అంశాలను నేను ప్రస్తావించాను. (సంపుటి-3లో పొందుపరి చారు) కార్మికులు, కర్షకులు, కళాకారుల గురించి ఆ వ్యాసంలో ఇలా రాశాను. " కేరళ శ్రామికప్రజల నుండి కవులు, కథా రచయితలు, నిర్మాతలు, నటులు, గాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఆవిర్భవించారు. సాంస్కృతిక కార్యకలాపాలు కేవలం సంకుచిత పరిధిలోని వున్నత వర్గాలకే పరిమితమని నెలకొన్న అభిప్రాయానికి పై తెల్పిన ప్రక్రియలు ముగింపు పలికాయి"

ఇంకా ఇలా రాశాను. "కేరళ శ్రామిక ప్రజానీకంలోకి సాంస్కృతిక కార్యకలాపాలను విస్తృతంగా తీసుకెళ్లిన ఘనత అక్కడ గత 25 సంవత్సరాలలో వేగంగా విస్తరించిన కార్మిక సంఘాలు, రైతు సంఘాలకు మరియు ప్రజా సంఘాలకే దక్కుతుంది. ఇది కార్మిక, కర్షక ప్రజానీకపు వర్గ చైతన్యాన్ని మేల్కొల్పు తున్నందున తమ దీర్ఘకాల లక్ష్యాల సాధనకు మరియు తమ తక్షణ సమస్యల పరిష్కారానికి వారు పలు సమరశీల పోరాటాలు సాగించారు. ఆ పోరాటస్ఫూర్తితో దేశంలోని ప్రజాతంత్ర, దేశభక్తియుత శక్తులన్నింటినీ ఏకం చేయటం ద్వారా మాత్రమే, తమ కోసం ఎదురుచూస్తున్న అద్భుతమైన భవిష్యత్తును సాధించగలమన్నది వారి హృదయాంతరాలలో పదిలపరుచుకున్న ఆశ మరియు విశ్వాసం. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా సాగించిన పోరా టాల ద్వారా వారు తమలో ఎనలేని బల సంపత్తిని సమకూర్చుకున్నారు. వారిలో నిద్రా ణంగా పడివుండి, దాగివున్న ప్రతిభలను వెలికి తెచ్చేందుకు ఆ బలసంపత్తి వుపకరించింది. కార్మికులు మరియు కర్షక ప్రజానీకం ఒక స్వతంత్ర శక్తిగా ఆర్థిక, రాజకీయ పోరాట క్షేత్రాల్లోకి ప్రవేశించటం ద్వారా, సాంస్కృతిక కార్యకలాపాల రంగంలోకి కూడా వారి ప్రవేశం సాధ్యమయింది.

సంఘటిత రంగంలోని కార్మిక వర్గము మరియు రైతాంగ వుద్యమాల పురోభివృద్ధితో సాధించిన ప్రభావాన్ని కేవలం కళారంగానికే పరిమితం కాకుండా ప్రకృతి మరియు సామా జిక శాస్త్రాలకు కూడా విస్తరించగలిగారు. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు మరియు యితర ప్రజాసంఘాలు ప్రారంభ దినాల్లో రాత్రి పాఠశాలలు, పఠనాలయాలు, గ్రంథాలయాలు మరియు అధ్యయన తరగతులను నడపటంపై కేంద్రీకరించాయి. ఈ అధ్యయన తరగతుల ద్వారా రాజకీయ అర్థశాస్త్రం మరియు ఇతర

సామాజిక శాస్త్రాల ప్రాథమిక సూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. పై తెల్పిన కృషి ప్రజల్లో ఒక ఆసక్తిని రేకెత్తించేందుకు, మళయాళ సాహిత్యంలో అరుదుగా చేపట్టే క్లిష్టతరమైన అంశాల అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడింది.

ఈ విధంగా సాధారణ ప్రజానీకంలో రేకెత్తించబడిన విజ్ఞాన తృష్ణను తీర్చేందుకు అలాంటి అంశాలపైన ఆసక్తిగల రచయితలు, ప్రచురణకర్తలు, కార్మికుల ప్రచురణకర్తలు సంబంధిత సమాచారాలను తక్కువ వ్యవధిలో ప్రచురించి అమ్మకం జరిపేవారు. ఈ ప్రక్రియ కేరళ ప్రచురణ ప్రపంచంలో మౌళిక పరివర్తనలకు దారితీసింది. గతంలో ప్రచురించిన సాహిత్యం అమ్మకానికి నాలుగు లేదా ఐదు సంవత్సరాలు పడితే, ప్రస్తుతం అలాంటి సాహిత్యం ఒక సంవత్సరంలోపే అమ్ముడై పోతున్నది". (పేజి-482-483, సంపుటి-3)

ఈ సమాచారం ఒక రాష్ట్రానికే పరిమితమయినప్పటికీ పి.డబ్ల్యు.ఎ. ప్రారంభించినప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు దేశవ్యాపితంగా సాంస్కృతికోద్యమ రంగంలో జరిగిన కృషిని సంక్షిప్తంగా వివరించేందుకే పై అంశాన్ని వుటంకించాను. ఇతర రాష్ట్రాల నుండి సుధీ ప్రధాన్ సేకరించిన సమాచారం కూడా ఇలాంటి అనుభవాలనే అందిస్తున్నాయి. ఈ దేశంలోని కమ్యూనిస్టులు, సోషలిస్టులు మరియు వామపక్ష వుద్యమం సాధారణ ప్రజానీకాన్ని ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చేసినట్లే, సామాజిక రంగంలో కూడా వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నది నిర్వివాదమైన అంశం. కాలం గడిచేకొద్దీ వారు ఎక్కువెక్కువగా సాంస్కృతిక రంగం సృష్టికర్తలుగా, మరియు ఆ రంగంలోని వుత్పత్తులకు విమర్శకులుగా కూడా ఎదగ సాగారు. దీనిని మనం భారతదేశ మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం కృశించిపోవటంగా లేదా చీలికలు, పేలికలైపోవటంగా చూడవచ్చా? పైగా గణనీయమైన పురోగతిని సాధించినట్లు పరిగణించరాదా? అర్థ శతాబ్దం క్రితం ఏర్పడిన పి.డబ్ల్యు.ఎ మరియు అనంతరం కొద్ది కాలం తర్వాత ఏర్పడిన దాని సోదర సంస్థ ఐపిటిఎ నేడు అఖిల భారత స్థాయి సంస్థలుగా లేవు. అవి మనుగడలో వున్న కాలంలో కూడా హిందీ, ఉర్దూ, బెంగాలీ భాషా ప్రాంతాలలో బాగా గుర్తింపు పొందాయి. వాటికి మరికొన్ని రాష్ట్రాలలో కొన్ని చురుకైన శాఖలుండేవి. వాస్తవం చెప్పాలంటే పి.డబ్ల్యు.ఎ. మరియు ఐ.పి.టి.ఎ. లకు సాంకేతికంగా అనుబంధం కాకున్నా వాటి వ్యవస్థాగత మహాసభల మార్గదర్శకాలకు అనుగు

❝ఈ దేశంలోని కమ్యూనిస్టులు, సోషలిస్టులు మరియు వామపక్ష వుద్యమం సాధారణ ప్రజానీకాన్ని ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చేసినట్లే, సామా జిక రంగంలో కూడా వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నది నిర్వివాదమైన అంశం. కాలం గడిచేకొద్దీ వారు ఎక్కువెక్కువగా సాంస్కృతిక రంగం సృష్టికర్తలుగా, మరియు ఆ రంగంలోని వుత్పత్తులకు విమర్శకులుగా కూడా ఎదగ సాగారు.❞



కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక విభాగం సభ్యులు ఆలి, చిత్తప్రసాద్, కల్పనా జోషి

ణంగా నడిచిన సంస్థలు మరికొన్ని వున్నాయి. ఇక్కడ కేరళ అనుభవాలను ప్రస్తావించాలి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో వలే కేరళ కూడా ఆ కాలంలో శ్రామిక ప్రజల నుండి సృజనాత్మక రచనలు, రూపకాలను వుత్పత్తి చేయగల్గింది. 1937లో పి.డబ్ల్యు.ఎ. శాఖను అక్కడ ఏర్పాటు చేశాక తీవ్రమైన వివాదం చెలరేగింది.

1940లలో కూడా కమ్యూనిస్టులకు ఇతరులకు మధ్య ఏ ప్రాంతం కంటే తక్కువకాని, పెద్ద వివాదం కేరళలో జరిగింది. కానీ ప్రస్తు తం చర్చలో వున్న మూడు సంపుటాల్లోనూ పై అంశానికి సంబంధించిన తగినంత సమగ్ర సమా చారం లేదు. బహుశా అందుకు ఆనాటి కేరళ రాష్ట్రవుద్యమ నాయకత్వం మరియు కార్య కర్తలు ప్రధానంగా బాధ్యత వహించవలసి వుంది.

1950లో జరి గిన చర్చోపచర్చలను జ్ఞాపకం చేసుకుంటే, కేరళ వుద్యమంలోని ప్రధాన నేతల్లో వుత్ప న్నమైన తేడాలను గురించి మార్క్సిస్టు సాహిత్య వుద్యమం లోని వారెవ్వరికీ వేలెత్తి నిందించే హక్కులేదని నేను నమ్ముతున్నాను. ప్రజలకోసం, ప్రజల చేత రూపొందిన నూతన కళలు మరియు సాహిత్యం పట్ల పెరుగుతున్న పరుషమైన స్థితిని గమనిస్తే, మేమెంత తీవ్రాతి తీవ్రమైన వివాదాస్పద చర్చల్లో మునిగిపోయామో తెలుస్తుంది. చర్చల్లో మేము వినియోగించిన పదాలు అవసరానికి మించి ఎక్కువ పదునుగా వుండేవి. ఆ రోజుల్లో మేము వ్యక్తం చేసిన ఆలోచనలు కూడా లోపభూయిష్టంగా వుండేవి. అందుకు మాలో పలువురిని బహుశా క్షమించలేరు. ఇన్ని లోటుపాట్లు, బలహీనతలున్నప్పటికీ నాటి మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం దాని రాజకీయ, ఆర్థిక మరియు ఇతర రూపాలలో నేడున్నట్లు సజీవవాస్తవానికి ప్రతిరూపంగా వుండేది.

**మార్క్సిస్టు సాంస్కృతికోద్యమం నేడెక్కడున్నది?**

అఖిలభారత సంస్థలైన పిడబ్ల్యుఎ మరియు ఐపిటిఎ మనుగడ నేడు సాధ్యం కాదని పరిణామాలను పరిశీలిస్తున్న వారందరికీ అర్థమవుతుంది. అందుకుగాను, తమ స్వంత ప్రత్యేక అస్థిత్వము కల్గి, తమకు తాము అభ్యు దయ రచయితల, కళాకారుల కోవకు చెంది నవిగా ప్రకటించుకున్న సంస్థలు దేశవ్యాప్తంగా అనేకం వున్నాయి. ఆ సంస్థల సభ్యులు, కార్యకర్తలు ప్రతివారికి తమ సొంత ప్రత్యేక లక్షణాలున్నాయి. అలాంటి సంస్థలన్నింటినీ ఒక లిఖిత పూర్వక ప్రణాళిక క్రిందికు తెచ్చి, ఒకే నిబంధనావళికి కట్టుబడేలా చేసేందుకు ప్రయత్నించటం వూహాజనితంగా మాత్రమే మిగులుతుంది. ఆచరణలో సాధ్యంకాదు.

పై అంశాలతోపాటు పలు భాషల, సంస్కృతుల అస్థిత్వాలతో దేశం నేడు విభజించబడి వుందనేది వాస్తవం. ఎలాంటి అంగీకృత షరతులకు లోబడి వుండనవసరంలేకుండా, నియమిత కాలాల్లో సమావేశమయ్యేందుకు ఆ సంస్థలన్నింటి మధ్య సమన్వయం చేయటానికి ప్రయత్నించటమే వున్నంతలో వుత్తమమార్గం. ఈ అర్థ శతాబ్దంలో ఆవిర్భవించిన సంస్థల భిన్నత్వం ఏమిటంటే.... 1936లో లక్నోలో స్థాపించబడిన వుద్యమపు విశిష్ట సామర్థ్యానికి కానుకగా వాటిని తప్పక చూడవలసివుంది. పిడబ్ల్యుఎ మరియు ఐపిటిఎలు పెద్ద ఊడల మర్రిలా విస్తరించాలన్న ఆ సంస్థల అనుచర బృందం స్వప్నాలకు అనుగుణంగా అవి అభివృద్ధి చెందలేదు. కానీ ఈ దేశంలో నివశిస్తున్న

**"పై అంశాలతోపాటు పలు భాషల, సంస్కృతుల అస్థిత్వాలతో దేశం నేడు విభజించబడి వుందనేది వాస్తవం. ఎలాంటి అంగీకృత షరతులకు లోబడి వుండనవసరం లేకుండా, నియమిత కాలాల్లో సమా వేశమయ్యేందుకు ఆ సంస్థలన్నింటి మధ్య సమన్వయం చేయటానికి ప్రయత్నిం చటమే వున్నంతలో వుత్తమమార్గం."**

ప్రతి భాషాపరమైన సాంస్కృతిక బృందంలోకి మరియు భారతావనిలో పలు బాషా ప్రాంతం ల్లోకి దానివేళ్ళు లోతుగా చొచ్చుకునిపోయాయి. నేటి సృజనాత్మక మరియు విమర్శనాత్మక ప్రక్రియ ల్లోని విషయాన్ని అర్ధ శతాబ్దం నాటి ప్రక్రియలతో పోల్చి చూడాలి. భారత సాంస్కృ తిక రంగస్థలంపై రెండు అంశాలు ప్రసరించిన అ పూర్వమైన ప్రభావాన్ని గమనించేందుకు వాటిని 1936 మహాసభ నివేదికలు, తీర్మానాలతో పోల్చుకోవాలి.

సాంస్కృతిక వుద్యమాలు, రాజకీయ వుద్య మాల మధ్య నెలకొన్న సంబంధాన్ని గురించి మరొక అంశాన్ని ప్రస్తావిస్తాను. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలతోపాటు, కళలు మరియు సాహిత్యం కూడా మానవ జీవితంలో అంతర్భాగమన్న అంశాన్ని అభ్యుదయ రచయి తల అసోసియేషన్ వ్యవస్థాపక సభలో మున్షీ ప్రేమ్‌చంద్ తన అధ్యక్షోపన్యాసంలోను, ఆ సభలో ఆమోదించిన సంస్థ ప్రణాళికలోనూ స్పష్టం చేయబడ్డాయి. అదే సమయంలో రాజకీయాలు జీవితంలో ఒక పార్శ్వం మాత్రమే. అదే మొత్తం జీవితం కాదు. ఏ రచయిత లేదా కళాకారుడు రాజకీయాలకు అతీతుడు కాదు. ఒక సృజనాత్మక కళాకారుడు లేదా రచయితగా అతడు లేక ఆమె తన రాజకీయ నిబద్ధతను బహిర్గతం చేయకపోవచ్చు. రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి ఇతర భారతీయ సాహితీదిగ్గజాలు మరియు మాక్సిమ్ గోర్కీ, రోమైన్‌రోలాండ్ వంటి అంతర్జాతీయ సాహితీకారులు తమ చుట్టూ నెలకొన్న రాజకీయ పరిణామాలతో అనివార్యం గా ప్రభావితులయ్యారు. "వాస్తవానికి వారం దరూ సృజనాత్మక రచయితలు కళాకారులు. మనలో మనం వివాదాలలో కూరుకుపోయి నపుడు అనేకమందిమి ఆ సత్యాన్ని విస్మరిస్తుం టామన్నది వాస్తవం. 1919 జులై31న మాక్సిం గోర్కీకి వ్రాసిన లేఖలలో పై అంశం గురించి లెనిన్ తన అభిప్రాయాన్ని సూటిగా వివరించారు.

లెనిన్‌కు అపారమైన ప్రేమ, గౌరవాలున్న వ్యక్తుల్లో మాక్సింగోర్కీ ఒకరు. అయినా నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను ఆ లేఖలో లెనిన్ ఇలా వ్యక్తంచేశారు. "మీ లేఖను లోతుగా చదివేకొద్దీ అందులో మీరు చేసిన నిర్ధారణలు మరియు మీమనోభిప్రాయాలు చాలా అనారోగ్యకరమైనవిగా నాకు అర్ధమ య్యాయి". పెట్రోగ్రాడ్‌లో గోర్కి నివాసం వుండ టాన్ని అందుకు కారణంగా పేర్కొంటూ లెనిన్ తన లేఖను ఇలా కొనసాగించారు. "ప్రత్యేకించి రాజకీయ అంశాలపట్ల పూర్తి అవగాహన మరి యు ప్రత్యేకించి అపారమైన రాజకీయ అనుభ వం వున్న మీరు సోవియట్‌లోని కార్మికుల నివాస ప్రాంతాల్లో రూపుదిద్దుకుంటున్న నూతన జీవన వాస్తవాలను తెలుసుకోవాలను కుంటే, పలు ప్రావిన్స్‌ల్లో గానీ, గ్రామీణ ప్రాంతాల్లోగానీ సర్వే ద్వారా పరిశీలించవచ్చు. ఈ అంశంలో ఎంతో సంక్లిష్టమైన సమాచా రంపై రాజకీయ నిర్ధారణలు చేయనవసరం లేదు. వాటిని కేవలం పరిశీలిస్తేనే సరిపోతుంది. ఆ పని చేయటానికి మారుగా ఒక వృత్తిపరమైన సంపాదకుడు లేదా అనువాదకుని స్థానాన్ని మీరు తీసుకున్నారు. అలాంటి స్థితిలో వున్న మీరు నూతనంగా నిర్మితమౌతున్న నూతన జీవనాన్ని గమనించటం అసాధ్యం. ఈ స్థితిలో హానికర మైన మేధావివర్గపు అనారోగ్యకర ఆలోచనల ప్రభావంతో మీ ఆరోగ్యకరమైన శక్తినంతా వృధా చేసుకుంటున్నారు...."

ప్రజాసంబంధాలు కోల్పోయిన గోర్కీపై లెనిన్ పదునైన విమర్శ చేశారు. మానవుడు సృష్టించిన ఈ భౌతిక ఆధ్యాత్మిక ప్రపంచంలో ప్రజల నిజమైన సృష్టికర్త మానవుడే. (ఈ అంశాన్ని గోర్కి తన రచనల్లో ప్రముఖంగా వివరించారు) లెనిన్ ఇంకా ఇలా చెబుతు న్నారు. "నా అభిప్రాయాన్ని మీపై రుద్దాలని నేను భావించటంలేదు. కానీ మీపై ప్రభావం చూపుతున్న మీ పరిసరాలు, మీ ఆవాసము, మీ వృత్తి వంటి బాహ్యపరిస్థితుల నుండి సమూలంగా మార్చుకొమ్మని చెప్పేందుకు నేను వెనుకాడటంలేదు. లేకుంటే జీవితం మిమ్మల్ని నిరాశకు గురిచేస్తుంది - మీ శ్రేయోభిలాషి " (కళలు, సాహిత్యంపై లెనిన్ ప్రోగ్రెసివ్ పబ్లిషర్స్ -పేజి244-....)

లెనిన్, గోర్కీకిచ్చిన సలహాలను మార్గ దర్శకంగా మేము వినియోగించుకుంటున్నట్లు కొందరు అభిప్రాయ పడుతున్నారు. నాలాంటి అనేకమంది రాజకీయ కార్యకర్తలు మా అభి ప్రాయాలను ప్రఖ్యాత రచయితలు, కళాకారు లపై రుద్దుతున్నట్లు మాపై ఆరోపణలున్నాయి. వాటిని చెప్పకుండా వుండగలమా? అదే సమయంలో రాజకీయ కార్యకర్తలుగా మేము పోరాడుతున్న సాధారణ ప్రజల గురించి మా పరిశీలనలు, మా ప్రత్యర్థుల కంటే వాస్తవమైనవి గా వున్నందునే వారు మాకు వ్యతిరేకంగా ఆరో పణలు చేస్తున్నారా? కళలు, సాహిత్య రంగాల ను వేరు చేయలేము. లేదా వాటి వుత్పత్తిని మరియు వాటికి లభిస్తున్న అభినందనలను కలగా పులగం చేయబూనటం సరికాదు. రాజకీయ కార్యకర్తలమైన మేముగాని, కళలు సాహిత్య రంగాల్లోని మా ప్రత్యర్థులుగాని అలాంటి ప్రక్రియలకు దూరంగా వున్నామన్నది వాస్తవం.

**(అనువాదం వై. సిద్దయ్య)**

'మార్క్సిస్టు'కు మీ సందేహాలు రాయండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రికలో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రతినెలా పాఠకుల సందేహాలకు సమాధానాలిస్తున్న సంగతి మీకు తెలుసు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మీ సందేహాలను నివృత్తి చేసుకు నేందుకు ప్రశ్నలను రాసి పంపండి! ప్రతినెలా 20వ తేదీలోపు మీ ప్రశ్నలు మాకు చేరితే తదుపరి సంచికలో రాఘవులు సమాధానాలు లభిస్తాయి. మీ ప్రశ్నలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్,** 'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రిక, ప్రజాశక్తిప్రెస్, గవర్నరుపేట, విజయవాడ.

**ఈ మాసం ప్రత్యేకం**

# ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడదాం

**డా॥ కె. హేమలత**



రచయిత సిఐటియు జాతీయ అధ్యక్షులు

దాదాపు 30 సంవత్సరాలుగా కేంద్రంలోని ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద పాలన వల్ల ఈ దేశంలోని పెద్ద మెజారిటీ కార్మికులు, ఇతర అణగారిన ప్రజల జీవన పరిస్థితులు దిగజారిపోయాయి. ముఖ్యంగా ఆహారం, మందులు, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి వాటి ధరలు నిరంతరాయంగా పెరిగిపోతూనే ఉన్నాయి. అత్యధికుల వేతనాలు, జీతాలు ఎదుగూబెదుగూ లేకుండా ఉండి పోయాయి. మంచి శాశ్వత ఉపాధి అనేది నానాటికీ అరుదైపోతోంది. అకస్మాత్తుగా కుటుంబంలో ఎవరికైనా తీవ్ర అనారోగ్యం వచ్చినా, రిట్రెంచ్‌మెంట్, మూసివేత, ప్రమాదం లేదా మరణం వంటివి సంభవించినా, వరదలు లేదా కరువులు వంటివి వచ్చినా లేదా నోట్ల రద్దు వంటి ప్రభుత్వ చర్యలు వంటివి సంభవించినా వారి జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి.

ప్రజలు తమ జీవితాలను మెరుగుపరచుకునేందుకు పోరాటం చేస్తున్నారు. దాదాపు అన్ని సెక్షన్ల కార్మికులు వేరువేరుగానూ, ఉమ్మడిగానూ దేశవ్యాప్తంగానూ, దేశ రాజధానిలోనూ ప్రదర్శనల ద్వారానూ, నిరసన దీక్షల ద్వారానూ, లక్షలాది మంది కోర్టు అరెస్టు కావడం ద్వారానూ తమ డిమాండ్లను లేవనెత్తుతున్నారు. తమ 12 డిమాండ్ల కోసం కోట్లాది మంది కార్మికులు ఐక్యంగా దేశవ్యాప్తంగా సమ్మె చేశారు. వారి డిమాండ్లు న్యాయమైనవని ఒక మాజీ ప్రధాన మంత్రి కూడా చెప్పాల్సి వచ్చింది.

గత 20 ఏళ్ళుగా పేద రైతులు తమ అసంతృప్తిని ఆత్మహత్యల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రైతులు కూడా బైఠాయింపు ప్రదర్శనలు, మహా ప్రదర్శనలు, కోర్టు అరెస్టులు, సమ్మెలు, బంద్‌ల ద్వారా తమ నిరసనను వ్యక్తం చేయడం ప్రారంభించారు. కొన్ని పార్టీలను ఎన్నికల్లో ఓడించడం, ఇతర పార్టీలను అధికారంలోకి తేవడం ద్వారా ప్రజలు తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిపోతున్నాయి. ప్రభుత్వాలకు నాయకత్వం వహించే పార్టీలు కూడా మారిపోతున్నాయి. కానీ మెజారిటీ పీడిత ప్రజల పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఏదైనా మార్పు ఉందనుకుంటే అది మరింతగా దిగజారి పోవడమే. కేంద్రంలో బిజెపి లేదా కాంగ్రెస్ లేదా వివిధ పార్టీల సంకీర్ణంలో దేని నేతృత్వంలో ప్రభుత్వం ఉన్నా మన విశాల ప్రజానీకం బాధలు పెంచే విధంగా ఉండే అదే విధానాలను అమలు చేస్తున్నాయి.

ఈ క్రమంలోనే నాలుగేళ్ళ క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ధరలను నిరోధించడంలో విఫలం కావడం, ఉపాధి కల్పించలేకపోవడం వంటివాటి వల్ల యుపిఎ-2 నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు ఆగ్రహంలో ఉన్నారు. ఇంకా సామాన్య ప్రజలను పణంగా పెట్టి కార్పొరేట్లకు, అత్యంత సంపన్నులకు ప్రయోజనం కల్గించే విధానాలను అమలు చేయడం, ఉన్నత పదవుల్లో ఉన్నవారు అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోవడం పట్ల కూడా వారు ఆగ్రహంతో ఉన్నారు. దాంతో వారు కాంగ్రెస్‌ను ఓడించారు. వారు బిజెపి, నాటి బిజెపి ప్రధాన మంత్రి అభ్యర్థి మోడీ చేసిన వాగ్దానాలను విశ్వసించారు. వారు వాగ్దానం చేసిన విధంగా బిజెపి, మోడీ 'అచ్ఛే దిన్'ను తీసుకొస్తారని వారు విశ్వసించారు.

కానీ ప్రధాన మంత్రి మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ గత నాలుగేళ్ళ పాలన శ్రామిక ప్రజలకు మరింత వినాశకరంగా మారింది. వారి పరిస్థితి పెనం మీది నుంచి నేరుగా పొయ్యిలో పడినట్లుగా మారింది. ఈ ప్రభుత్వం లక్షలాది ప్రజలను దోపిడీ చేయడం, సంపదలను దండుకోవడమనే నయా ఉదారవాద ప్రక్రియను వెనక్కు మళ్ళించడానికి బదులు దాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్ళింది. కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అది ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. పైగా యజమానులకు ప్రయోజనం చేకూర్చేందుకు కార్మిక వ్యతిరేక కార్మిక చట్ట సవరణలను వేగవంతం చేసింది. ధరలు నిరంతరాయంగా పెరుగుతూనే ఉన్నాయి. నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. 'అభివృద్ధి' పేరిట రైతుల భూములను కార్పొరేట్లకు, రియల్ ఎస్టేట్ తిమింగలాలకు అప్పగించేందుకు అది ప్రయత్నిస్తోంది. కీలకమైన, వ్యూహాత్మకమైన రక్షణ, రైల్వేలు, ఇన్సూరెన్స్, టెలికంతో సహా మన ప్రభుత్వ రంగ సంస్థలను, అలాగే ఆరోగ్య రక్షణ, విద్య, ప్రజా రవాణా, విద్యుత్ తదితర అత్యవసర ప్రభుత్వ సేవలను ప్రయివేటీకరించడాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది.

'అచ్ఛే దిన్' చాలా దూరంగా వెళ్ళిపోయాయని ప్రజలు ఇప్పుడు గుర్తించారు. వాస్తవానికి బిజెపి వాగ్దానం చేసిన 'అచ్ఛే దిన్' ప్రజలకు కాదని తెలిపోయింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ కాలంలో కల్గించిన ప్రయోజనాలతో సంతృప్తి చెందని అదే దేశ, విదేశీ పెద్ద కార్పొరేట్లకు మాత్రమే అవి వచ్చాయి. ప్రపంచ సంక్షోభం ప్రభావాన్ని అధిగమించేందుకు, వారి లాభాలకు కాపు కాసేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం తగినంతగా చేయలేదని వారు భావించారు. వారు మరింత ఎక్కువగా ఆశించారు. దీన్ని సాకారం చేసేందుకు వారు బిజెపి, మోడీని నమ్ముకున్నారు. తమ బలాన్నంతా వారికి అందించారు. వారు డబ్బిచ్చారు. 'ఇప్పుడు అవతారపురుషుడు వస్తున్నాడు' అనే సందేశాన్ని తమ మీడియా ద్వారా ప్రచారం చేశారు. ధరల పెరుగుదలా? మోడీ నియంత్రించగలడు. ఉపాధా? మోడీ అందించగలడు. అవినీతా? మోడీ రూపుమాపగలడు. అధికారంలోకి వచ్చిన అనంతరం మోడీ ప్రభుత్వం వారిచ్చిన మద్దతుకు ప్రతిఫలం అందించడం

> "మనమంతా మన ఉపాధి గురించి అంటే మన సొంత ఉపాధి, మన పిల్లల ఉపాధి గురించి ఆందోళన చెందుతున్నాం. ఒకవేళ మన సొంత ఉద్యోగాలను నిలుపుకోవడం గురించి ఆందోళన చెందకపోతే మన పిల్లల ఉద్యోగాల గురించి ఆందోళన చెందుతున్నాం. వారికి తగిన ఉద్యోగం లభిస్తుందా, భద్రత గల ఉద్యోగం లభిస్తుందా?"

ప్రారంభించింది. 'జనతా కే ఓట్;కార్పొరేట్ కే సాథ్' అనేది వారి నిజమైన నీతివాక్యంగా మారింది. దీన్ని 'జనతా కే లాత్-కార్పొరేట్ కే సాథ్'? అని చెప్పడం మరింత సమంజసంగా ఉంటుంది.

వీటన్నింటితో పాటు తన సైద్ధాంతిక గురువు, మార్గదర్శకురాలు అయిన ఆరెస్సెస్ 'హిందుత్వ' అజెండాను బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. సమాజాన్ని మతాలవారీగా చీల్చాలని భావిస్తోంది. ఆరెస్సెస్, దాని ఇతర అనుబంధ సంస్థలు తమ సిద్ధాంతాన్ని, ఆలోచనా సరళిని అందరిపై రుద్దాలని చూస్తున్నాయి. దాన్ని ప్రతిఘటించినవారికి, తమ నిరసన గళాన్ని విప్పినవారికి 'జాతి వ్యతిరేకులు' అనే ముద్ర వేస్తున్నారు. వారు ముస్లింలు అయి ఉంటే వారిని 'పాకిస్తాన్‌కు వెళ్ళిపొండి' అంటున్నారు. ఏమి తినాలి, ఎలా దుస్తులు వేసుకోవాలి, ఎవరిని వివాహమాడాలి వంటి వాటిని నిర్దేశించడం ద్వారా ప్రజల జీవితాల్లోని అన్ని కోణాలను నియంత్రించాలని భావిస్తున్నారు. దేశంలోని ప్రముఖ సాంస్కృతిక, చారిత్రక, శాస్త్ర, పరిశోధనా సంస్థలు, విశ్వ విద్యాలయాల అధిపతుల పదవుల్లో ఆరెస్సెస్ అనుయాయులను నియమిస్తున్నారు. నయా ఉదారవాద విధానాలను ఓడించేందుకు అవసరమైన ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థలు కోరుకుంటున్నాయి. మనం నిర్మించుకున్న శాంతియుత, సామరస్యపూర్వక జీవితానికి వారు ప్రమాదం కల్గిస్తున్నారు. పార్లమెంటును పట్టించుకోకపోవడం ద్వారానూ, ప్రజల ప్రజాతంత్ర హక్కులను అతిక్రమించడం ద్వారానూ, కార్మిక సంఘాలు సహా వారి సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారానూ బిజెపి ప్రభుత్వం తన నియంతృత్వ ధోరణులను ప్రదర్శించడాన్ని పెంచుతోంది.

ఇటువంటి వాతావరణంలో ఇతర మత ఛాందసవాదులు, మతతత్వ శక్తులు తమ ప్రభావాన్ని పెంచుకుంటున్నాయి. ఈ శక్తులన్నీ సమస్యలు కాని అంశాలను ముందుకు తేవడం ద్వారా రోజువారీ జీవనోపాధికి తీవ్ర సమస్యలుగా ఉన్న అంశాల నుంచి మన దృష్టిని మళ్ళించాలని చూస్తున్నాయి. ఇప్పటి వరకూ ఎలాంటి శతృత్వం లేకుండా శాంతియుత సహజీవనం చేసిన ఇరుగుపొరుగువారు, సహకార్మికులు నేడు 'లవ్ జిహాద్', 'ఆవుల రక్షణ', 'ఘర్ వాపసీ', కులాంతర, మతాంతర వివాహాల వంటి వాటి పేరిట పరస్పరం కలహించుకోవడం, చంపుకోవడం జరుగుతోంది. ఇవన్నీ మన జీవితాలను మెరుగుపరచుకునేందుకు చేసే మన ఆందోళనలను, దోపిడీకి, అణచివేతకు వ్యతిరేకంగానూ, మన హక్కులు, పని, జీవన పరిస్థితులపై దాడి చేస్తున్న నయా ఉదార వాద విధానాలకు వ్యతిరేకంగా చేసే మన పోరాటాన్ని బలహీనపరిచేందుకు ఉద్దేశపూర్వంగా చేస్తున్న ప్రయత్నాలే.

## నేడు మనకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు ఏవి?

**ఉద్యోగాలు:**

మనమంతా మన ఉపాధి గురించి అంటే మన సొంత ఉపాధి, మన పిల్లల ఉపాధి గురించి ఆందోళన చెందుతున్నాం. ఒకవేళ మన సొంత ఉద్యోగాలను నిలుపుకోవడం గురించి ఆందోళన చెందకపోతే మన పిల్లల ఉద్యోగాల గురించి ఆందోళన చెందుతున్నాం. వారికి తగిన ఉద్యోగం లభిస్తుందా, భద్రత గల ఉద్యోగం లభిస్తుందా?

భారతదేశం 'జనసంఖ్యకు సంబంధించిన డివిడెండ్'ను కలిగి ఉందని చెబుతారు. జనాభాలో సగానికి పైగా 25 ఏళ్ళ లోపువారే కాగా 65 శాతం మందికి పైగా 35 ఏళ్ళ లోపువారున్నారు. ఈ యువతకు తగిన ఉద్యోగాలను అందించడం ద్వారా విభిన్న రంగాల్లో వారి సేవలను ఉపయోగించుకోగలిగితే దేశం చాలా గొప్పగా పురోగమించగలదు. కానీ మనం ఈ ప్రయోజనాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకుంటున్నామా?

సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ)ని అనుసరించి భారతదేశ శ్రామిక శక్తి భాగస్వామ్యం ఎన్నడూ లేనంత తక్కువగా అంటే కేవలం 40 శాతం మాత్రమే ఉంది. రెండేళ్ళ క్రితం ఇది 43 శాతంగా వుంది. ఇంతకు ముందు ఉద్యోగాలు కలిగి ఉన్నవారిలో 1.3 కోట్ల మంది తమ ఉద్యోగాలను కోల్పోయారు అని దీనర్థం. శ్రామిక శక్తిలో దాదాపు 40 శాతం మంది సంవత్సరం పొడుగునా పనిని పొందలేకపోతున్నారని లేబర్ బ్యూరో ఐదవ వార్షిక ఉద్యోగ, నిరుద్యోగ సర్వేను బట్టి తెలుస్తోంది. 2015-16లో 36 శాతానికి పైగా కార్మికులు అతి తక్కువ వేతనాలతో క్యాజువల్ లేదా కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారు. అలాంటి కార్మికుల సంఖ్య దాదాపు 13 కోట్లకు చేరుకుంది. మహిళా ఉద్యోగిత దిగజారడం కొనసాగుతూనే ఉంది. ప్రపంచంలోనే అతి తక్కువగా అది 22 శాతాని కంటే తక్కువగానే ఉంది.

దేశంలో కొత్తగా శ్రామిక శక్తిలో చేరుతున్నవారిలో దాదాపు 1.15 కోట్ల మంది ప్రతి సంవత్సరం వాస్తవికంగా పని కావాలని కోరుకుంటున్నారు. లేబర్ బ్యూరో శ్రామికుల సంఖ్య ఎక్కువగా ఉండే ఎనిమిది రంగాల్లో జరిపిన త్రైమాసిక సర్వే 2017 అక్టోబర్‌తో ముగిసిన 18 నెలల్లో కేవలం 5.56 లక్షల కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయని తెలిపింది. అదే సమయంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ జరిపిన అధ్యయనం ప్రస్తుత బిజెపి ప్రభుత్వ రెండేళ్ళ పాలనలో 10 లక్షల ఉద్యోగాలకు ఉద్వాసన జరిగినట్లు పేర్కొంది! టెలికం, ఐటి, దుస్తుల తయారీ, వజ్రాలు, నగలు వంటి పలు రంగాల్లో వేలాది కార్మికుల రిట్రెంచ్‌మెంట్ జరిగింది.

నిరుద్యోగ పరిస్థితి తీవ్రత మీడియాలో వచ్చిన దిగువ నివేదికతో స్పష్టమవుతోంది. రైల్వేల్లో ప్రకటించిన ఒక లక్ష ఖాళీల కోసం దాదాపు రెండు కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో 368 ప్యూన్ ఉద్యోగాల కోసం దాదాపు 23 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. హర్యానాలోని కోర్టుల్లో తొమ్మిది ఉద్యోగాల కోసం 18 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాజస్థాన్ రాష్ట్ర సచివాలయంలో 18 పోస్టుల కోసం 12 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ అన్ని సందర్భాల్లోనూ దరఖాస్తుదారుల్లో పలువురు గ్రాడ్యుయేట్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు, రీసెర్చ్

స్కాలర్లు, ఇంజనీర్లు, ఎంబిఎలు ఉన్నారు.

మరోవైపు ఒక్క భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లోనే లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. దాదాపు పది లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వేలలో సిగ్నలింగ్, డ్రైవర్లు వంటి భద్రతకు సంబంధించిన వాటితో సహా దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. తపాలా విభాగంలో దాదాపు 70 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కానీ ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వ ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. ఆ ఖాళీలను భర్తీ చేయకపోగా ఐదేళ్ళ నుంచి ఖాళీగా ఉన్న పోస్టులను రద్దు చేయాలని ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం తీసుకుంది.

"అదే విధంగా ప్రధాన మంత్రి రోజ్‌గార్ ప్రోత్సాహన్ యోజన (పిఎంఆర్‌పివై) కింద యజమాని చెల్లించాల్సిన ఇపిఎఫ్ మొత్తాన్ని తానే చెల్లిస్తానని ప్రభుత్వం ప్రకటించడంతో ఇప్పటికే వస్త్రాలు, వస్త్రాల తయారీ రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులను ఇపిఎఫ్ పథకం కింద రిజిష్టర్ చేశారు. వాస్తవమేమంటే గత నాలుగేళ్ళ మోడీ సర్కారు పాలనలో ఉద్యోగాల కల్పన సంఖ్య పెరిగిందేమీ లేదు."

ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఏడాదికేడాదికి పని భారం పెరిగిపోతోంది. ఈ ఉద్యోగాలు చేసేందుకు అవసరమైన అర్హతలున్నవారు అందుబాటులో ఉన్నారు. కానీ ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగులను నియమించడానికి బదులు ఆ పనిని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల ద్వారానూ, కాంట్రాక్టు కార్మికుల ద్వారాను చేయిస్తోంది. పర్మినెంట్ ఉద్యోగాలు చేస్తున్నవారితో సమానమైన పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారికిస్తున్నంత వేతనాలను, ఇతర ప్రయోజనాలను అందించాలని సుప్రీంకోర్టు 2016లో చట్టబద్ధమైన ఆదేశం ఇచ్చినప్పటికీ దీన్ని ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదు ఎందుకు?

ఇపిఎఫ్, ఇఎస్ఐ గణాంకాలను తిమ్మిని బమ్మిని చేసి 'పే రోల్ రిపోర్టింగ్' (వేతనాల చెల్లింపు పట్టిక) ఆధారంగా 70 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోంది. వీరిలో అత్యధికులు ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారు. ఈ కార్మికులను ఇపిఎఫ్‌లో రిజిష్టర్ చేయలేదు. ఆ తర్వాత ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్ష పథకాన్ని యజమానులు ఉపయోగించుకొని ఇపిఎఫ్‌లో చేర్చారు. దీని ఆధారంగా కొత్తగా ఉద్యోగాలు కల్పించినట్టుగా ప్రభుత్వం చూపింది. అదే విధంగా ప్రధాన మంత్రి రోజ్‌గార్ ప్రోత్సాహన్ యోజన (పిఎంఆర్‌పివై) కింద యజమాని చెల్లించాల్సిన ఇపిఎఫ్ మొత్తాన్ని తానే చెల్లిస్తానని ప్రభుత్వం ప్రకటించడంతో ఇప్పటికే వస్త్రాలు, వస్త్రాల తయారీ రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులను ఇపిఎఫ్ పథకం కింద రిజిష్టర్ చేశారు. వాస్తవమేమంటే గత నాలుగేళ్ళ మోడీ సర్కారు పాలనలో ఉద్యోగాల కల్పన సంఖ్య పెరిగిందేమీ లేదు. నిజానికి నికర ఉద్యోగ కల్పన రేటు ప్రతికూలంగా ఉంది. 70 లక్షల ఉద్యోగాలు కల్పించామనే వాదన మోసం మినహా మరొకటి కాదు.




సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఢిల్లీలో కాంట్రాక్టు కార్మికుల ధర్నా

బిజెపి ప్రభుత్వం ప్రయివేటు యజమానులు చెల్లించాల్సిన ఇపిఎఫ్ వాటాను ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు పెట్టాలని భావిస్తోంది. కానీ ఇప్పటికే తన సొంత విభాగాల్లోనూ, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం వంటి తన పథకాల అమలులో పని చేస్తున్న దాదాపు ఒక కోటి మంది కార్మికులకు ఇపిఎఫ్, ఇఎస్ఐ ప్రయోజనాలను అందించేందుకు సిద్ధంగా లేదు. ప్రభుత్వం వారిని కార్మికులుగా గుర్తించి ఉంటే, వారికి కనీస వేతనాలు చెల్లించి ఉంటే, వారికి ఇపిఎఫ్, ఇఎస్ఐ ప్రయోజనాలు కల్పించి ఉంటే అప్పుడు తాను మంచి ఉపాధిని గురించి చెప్పుకోవచ్చు. తన కింద ఉన్న అనేక విభాగాల్లో 'ఔట్‌సోర్సింగ్', 'కాంట్రాక్టు' ఉద్యోగులుగా పని చేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులను తన ఉద్యోగులుగా గుర్తించి ఉంటే, వారికి పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించి ఉంటే, అప్పుడు దానిని 'ఉద్యోగ కల్పన'గా లెక్కించుకోవచ్చు. నిజమైన అర్థంలో ఉద్యోగాలు కల్పించనప్పటికీ పైన పేర్కొన్న చర్యలు చేపట్టి ఉంటే మన దేశంలోని కోట్లాది మంది ప్రజలకు తగిన, గౌరవప్రదమైన ఉద్యోగ కల్పన చేయగలిగి ఉండేది. అది కోట్లాది మంది కార్మికుల పరిస్థితులను మెరుగుపరచగలిగి ఉండేది.

ప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చేయలేదు?

ఎందుకంటే పర్మినెంట్ ఉద్యోగాలను విపరీతంగా తగ్గించివేయడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడం అనేవి నయా ఉదారవాద విధానాల ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటిగా వుంది. నయా ఉదారవాద పెట్టుబడిదారీ క్రమం కింద ఉన్న ప్రభుత్వాలు వేతనాలపైనా, ప్రజల సంక్షేమంపైనా ఖర్చు పెట్టే మొత్తాలను తగ్గించుకోవాలి. ఎందుకంటే ప్రజా ధనాన్ని ఉపయోగించుకొని తన కార్పొరేట్ బడా వ్యాపార యజమానులకు సేవ చేయాలి. పెద్ద మొత్తంలో వారికి రాయితీలు కల్పించాల్సి ఉంటుంది. ఈ విధానాన్ని అనుసరించి తమ ఉత్పాదక, సేవా కార్యకలాపాల ద్వారా దేశానికి సంపదను సృష్టించే లక్షలాది మంది పీడిత ప్రజలు బలిపశువులు చేయబడతారు. కొద్ది మంది కార్పొరేట్/బడా వ్యాపార సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు వారు వంచనకు గురిచేయబడతారు. ఈ కార్పొరేట్లు, వ్యాపార సంస్థల నుంచి పెద్ద మొత్తం నిధులు అందుకునే పార్టీలు దానికి కృతజ్ఞతగా ఈ విధానాలను అనుసరించడం ద్వారా విశాల ప్రజానీకాన్ని పణంగా పెట్టి ప్రయోజనం చేకూర్చాల్సి ఉంటుంది. అందువల్ల ఖాళీలను భర్తీ చేయడం లేదు. లక్షలాది ఉద్యోగ ఖాళీలను రద్దు చేస్తున్నారు. జీతాలు, సామాజిక

**" ఆర్థిక వ్యవస్థ లోపల నిధుల కొరత ఏమీ లేదు. మొత్తం దేశ ప్రజలందరి అవసరాలను తీర్చేందుకు అవసరమైనన్ని వనరులను దేశంలోని పరిశ్రమ, వ్యవసాయం, సేవల రంగాల్లో పని చేస్తున్న పీడిత ప్రజలు ఉత్పత్తి చేస్తున్నారు. దేశ, విదేశీ కార్పొరేట్/బడా వ్యాపార లాబీ దేశ ఖజానాను దోచుకునేందుకు ముసుగుగా ఉపయోగించుకునేలా నయా ఉదారవాద పాలన కింద వీలు కల్పించేందుకు ఈ మోసపూరిత వాదనను ముందుకు తెచ్చారు. "**

భద్రత, ఇతర ప్రయోజనాలపై ఖర్చు ను తగ్గించుకునేందుకు పనిని ఔట్ సోర్సింగ్‌కు లేదా కాంట్రాక్టుకు ఇవ్వడం జరుగుతోంది. ఇదే పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలన్నింటిలోనూ, ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ నెలకొని ఉంది.

'స్కీం వర్కర్లు', ఔట్‌సోర్స్, కాంట్రాక్టు కార్మికుల్లో అత్యధికులు మహిళలు, దళితులు, ఒబిసిల వంటి పేద, సామాజికంగా అణగారిన వర్గాలకు చెందినవారే. స్కీం వర్కర్లు కోట్లాది మంది పేదలకు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, బాలలకు విద్య, వైద్యం, పోషకాహారం వంటి ప్రాథమిక సేవలను అందిస్తున్నారు. వారు లక్షలాది మంది మహిళలు, పిల్లలను పోషకాహార లోపం, నిరక్షరాస్యత నుంచి బయటపడవేయడంలోనూ, మాతా, శిశు మరణాలకు సంబంధించి దేశ మానవ వనరుల సూచీలను మెరుగుపరచడంలోనూ ఎనలేని సేవలు అందిస్తున్నారు. కానీ మన "మాల" వంటి వారు అనేక దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ వారిని 'కార్మికులు'గా గుర్తించడం లేదు. వారిని 'సామాజిక కార్యకర్తలు', 'వలంటీర్లు', 'కార్యకర్తలు', తదితర పేర్లతో పిలుస్తున్నారు. ఈ కార్మికులకు 'గౌరవ వేతనం' పేరిట చాలీచాలని జీతాలను చెల్లించడం ప్రపంచంలోనే 'వేగంగా వృద్ధి చెందుతున్న మూడవ ఆర్థిక వ్యవస్థ'గా గొప్పలు చెప్పుకొంటున్న భారత ప్రభుత్వానికి సిగ్గుచేటు.

ఇక్కడ మరో విషయం కూడా గుర్తించాలి. పేద మహిళలు, పిల్లలకు హక్కులుగా కాకుండా పోషకాహారం, విద్య, ఆరోగ్యానికి సంబంధించిన ఈ ప్రాథమిక, అత్యవసర సేవలను ప్రభుత్వం 'స్కీంల' ద్వారా అందిస్తోంది. ఈ స్కీంలను తప్పనిసరిగా ఏదో ఒక సమయంలో ఉపసంహరించుకుంటారు. వాస్తవానికి ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడానికి సంక్షేమ వ్యయాన్ని, సబ్సిడీలను తగ్గించడం మరో ముఖ్యమైన మార్గం. కనుక ఈ పథకాలను ప్రయివేటీకరించడాన్ని మనం చూస్తున్నాం. వాటిని ఎన్‌జిఒలకు అప్పగించడం, నగదు బదిలీ, టార్గెటింగ్ వంటి వాటి ద్వారా వాటిని నీరుగార్చడం జరుగుతోంది. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసింది. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ సిఫారసులు దీనికి ఉద్దేశించినవే. ఈ పథకాల్లో చాలా వాటిని అమలు చేయడానికయ్యే ఖర్చు మొత్తాన్నీ భారత ప్రభుత్వం భరించేది. దాన్ని ఇప్పుడు విపరీతంగా తగ్గించేశారు.

ఎంతో దృఢ సంకల్పంతో చేసిన పోరాటాల ద్వారా అనేక రాష్ట్రాలలో ఈ స్కీం వర్కర్లు తమ ప్రతిఫలాన్ని, కొన్ని ప్రయోజనాలను కొంత మేర పెంచుకోవడంలో సఫలమయ్యారు. కానీ అనేక సంవత్సరాలుగా పనిచేసిన అనంతరం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ అనుకూలమైన సిఫారసు చేసినప్పటికీ కార్మికులుగా గుర్తించాలనే వారి ప్రాథమిక డిమాండ్‌ను, కనీస వేతనాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలను ప్రభుత్వం అమలు చేయలేదు. వారి తలలపై ప్రయివేటీకరణ కత్తి, పథకాల రద్దు, ఉపసంహరణ సదా వేలాడుతూనే ఉంది.

యువతకు 'పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల'లో శిక్షణనిచ్చేందుకు చాలా ఆర్భాటంగా ప్రభుత్వం ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎంకెవివై)ను ప్రభుత్వం ప్రారంభించింది. తద్వారా యువతకు ఉపాధి, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలున్న కార్మికులను అందించే పేరిట ఈ పథకాన్ని ప్రారంభించారు. 2015లో దీన్ని ప్రారంభించనప్పటి నుంచీ ఈ కార్యక్రమం కింద 41.3 లక్షల మందికి శిక్షణ నిచ్చినట్లు తెలుస్తోంది. కానీ కేవలం 6.15 లక్షల మందికి అంటే కేవలం 15 శాతంమంది మాత్రమే ఉద్యోగాలు పొందినట్లు రికార్డులు తెలుపుతున్నాయి. ఇవి కూడా తగిన, బాగా వేతనం లభించే ఉద్యోగాలు కాదు. ఈ పథకం పని తీరును పరిశీలించిన శారదా ప్రసాద్ కమిటీ ఇలా పేర్కొంది : 'పరిశ్రమకు అవసరమైన కచ్చితమైన నైపుణ్యం లభించడం, తగిన వేతనాలతో యువతకు ఉపాధి లభించడం వంటి రెండు ప్రయోజనాలు నెరవేరకుండానే ప్రయివేటు రంగ ప్రయోజనం కోసం రూ. 2,500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టారు.'

ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టీకరణను రద్దు చేయాలని, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని ఎప్పుడు డిమాండ్ చేసినా ఆర్థిక వనరుల కొరత ఉందని భారత ప్రభుత్వం ముందుకు తెచ్చే వాదనలో నిజం లేదని తేలిపోయింది. ఆర్థిక వ్యవస్థ లోపల నిధుల కొరత ఏమీ లేదు. మొత్తం దేశ ప్రజలందరి అవసరాలను తీర్చేందుకు అవసరమైనన్ని వనరులను దేశంలోని పరిశ్రమ, వ్యవసాయం, సేవల రంగాల్లో పని చేస్తున్న పీడిత ప్రజలు ఉత్పత్తి చేస్తున్నారు. దేశ, విదేశీ కార్పొరేట్/బడా వ్యాపార లాబీ దేశ ఖజానాను దోచుకునేందుకు ముసుగుగా ఉపయోగించుకునేలా నయా ఉదారవాద పాలన కింద వీలు కల్పించేందుకు ఈ మోసపూరిత వాదనను ముందుకు తెచ్చారు. 2008 నుంచి, ఇంకా చెప్పాలంటే అంతకు ముందు నుంచే ప్రభుత్వం ప్రతి సంవత్సరం పన్ను, ఇతర రాయితీల రూపంలో సగటున 5 లక్షల కోట్ల రూపాయలకు పైగానే అందిస్తున్నట్లు బడ్జెట్ పత్రాలను బట్టి అర్థమవుతోంది. ఇదేగాక బడా కార్పొరేట్లు కట్టకుండా బకాయి పెట్టిన పన్ను మొత్తం ఏటా ఏడు లక్షల కోట్ల వరకూ ఉంటుందని గత సంవత్సరపు బడ్జెట్ నివేదికలను బట్టి తెలుస్తోంది. 2014-15 నుంచి 2017 సెప్టెంబర్ మధ్య కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా దాదాపు 2.42 లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ పార్లమెంటుకు సమర్పించిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. బ్యాంకుల్లో బడా కార్పొరేట్లకు 77 శాతం రాని బాకీలు లేదా పారు బకాయిలున్నాయి. ఇవి తొమ్మిది లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. ఈ డబ్బంతా ఎవరిది? అవసర సమయంలో ఉపయోగపడతాయనే ఉద్దేశంతో తమ అతి తక్కువ ఆదాయాల నుంచి దేశ సామాన్య ప్రజలు పొదుపు చేసుకోగలిగినవే ఈ 9 లక్షల కోట్ల రూపాయలు. బ్యాంకుల నిర్వహణ మూలధనంలో అత్యధిక భాగం వీరి పొదుపు మొత్తాలే.

నీరవ్ మోడీ, విజయ్ మాల్యా వంటివారు ప్రభుత్వ రంగ బ్యాంకులను దోచుకొని, పారిపోవడానికి అవకాశం కల్పిస్తారు. 'ప్రభుత్వ ఖజానాపై చేతులు వేయడానికి ఎవ్వరినీ అనుమతించం' అని స్వయంగా తనను తాను

'చౌకీదార్'(కాపలాదారు)గా ప్రకటించుకున్న మోడీ నిద్రపోతున్నాడా? దేశం నుంచి పారిపోయిన అనంతరం కూడా నీరవ్ మోడీ ప్రపంచ ఆర్థిక వేదిక వద్ద ప్రధాన మంత్రి పక్కన ఫోటోలో చేరగలిగాడు. అది ఎలా సాధ్యం? ప్రభుత్వ ఖజానా నుంచి ఇలాంటి కార్పొరేట్ దొంగలపై రాయితీల వర్షం ఎందుకు కురిపిస్తోంది?

ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోతే కార్పొరేట్ల పట్ల ఇంతటి ఉదారత ఎందుకు చూపుతోంది? రాయితీల వర్షం ఎందుకు కురిపిస్తోంది? ఇదే డబ్బును దేశ ప్రజల ప్రయోజనం కోసం ఎందుకు ఉపయోగించలేకపోతోంది? ప్రత్యక్ష పన్నుల్లో రాయితీలు లేదా పన్నులు చెల్లించకుండా ఎగ్గొట్టిన రూ.12 లక్షల కోట్లు, బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన, కార్పొరేట్లు ఎగ్గొట్టిన 9 లక్షల కోట్ల రూపాయలు మొత్తం కలిపి 21 లక్షల కోట్ల రూపాయలు మన ప్రజలందరికీ ఆహార భద్రత, ఆరోగ్య రక్షణ సదుపాయాలు, ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ఎక్కువ ఎక్కువగా సరిపోతాయి.

కాబట్టి, ఇక్కడ ఆర్థిక వనరుల కొరత ప్రశ్నే లేదు. ఇక్కడ విషయమేమంటే 'ప్రోత్సాహకాల' పేరిట పెద్ద కార్పొరేట్లకు విలాసవంతమైన రాయితీలు కల్పించేందుకు ప్రజల డబ్బును ఉపయోగిస్తోంది. ఈ రకంగా ఖజానాను ప్రభుత్వం ఖాళీ చేస్తోంది. అదే సమయంలో అదే డబ్బును అవసరమైన వారికి, పేదలకు సహాయం అందించేందుకు ఉపయోగించడానికి పూర్తిగా వ్యతిరేకిస్తోంది. పేదలకు అందించే సహాయాన్ని 'సబ్సిడీలు' అని పేరుపెట్టింది. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనం కోసం, ఎవరి పక్షాన పని చేస్తోంది?

ఇది న్యాయమైన పద్ధతేనా? దాదాపు 50 బడా కార్పొరేట్లకు బ్యాంకులు 9 లక్షల కోట్ల రూపాయలు పారు బకాయిల కింద రద్దు చేసేలా ప్రభుత్వం చేసింది. బ్యాంకుల్లోని ప్రజల డబ్బును దోచుకుంటున్న ఇదే బడా కార్పొరేట్లకు లక్షల, కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా నుంచి దోచుకునేందుకు ప్రభుత్వం తోడ్పడుతోంది. ఇంకా ఇదే పెద్ద కార్పొరేట్లకు ప్రయివేటీకరణ, వర్తకాన్ని సులభతరం చేయడం, స్పెక్యులేటివ్ వర్తకం వంటి విధానపరమైన చర్యల ద్వారా ప్రభుత్వం పెద్ద మొత్తంలో జాతీయ సంపదను దోచిపెడుతోంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అందించాల్సి ఉన్న, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రభుత్వ బాధ్యతగా ఉన్న ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, ప్రజా రవాణా, గృహ వసతి వంటి సదుపాయాలను మెజారిటీ

> **"ప్రధానమంత్రి మోడీకి పకోడీలు అమ్ముకొని రోజుకు రెండు వందల రూపాయలు సంపాదించడం కూడా 'ఉపాధే' అవుతుంది కాబోలు. ఇదే అభిప్రాయాన్ని ఆయన పార్టీ అధ్యక్షుడు కూడా బలపరిచారు. త్రిపురలోని బిజెపి ముఖ్యమంత్రి విద్యావంతులైన యువజనులకు ఉపాధి కోసం పాన్ దుకాణాలు ప్రారంభించాలని లేదా ఆవులు కాచుకోవాలని సూచించారు. ఇదేనా ఉపాధి కల్పనకు బిజెపి చేసే ఆలోచన?"**




అసంఘటితరంగ కార్మికులు రోజురోజుకూ మరింతగా పోరాటాల్లోకి వస్తున్నారు

ప్రజలకు అందించకుండా ఈ చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. నయా ఉదారవాద పాలన కింద విధాన జోక్యంలోని ప్రతి అంశం శ్రామిక ప్రజలను పణంగా పెట్టి దేశ, విదేశీ బడా కార్పొరేట్లను మరింత సంపన్నవంతం చేసేందుకు ఉద్దేశించింది గానే ఉంటుంది. మన దేశంలో తీవ్ర స్థాయిలో ఆర్థిక అసమానతలు పెరిగిన తీరులో దీన్ని స్పష్టంగా చూడవచ్చు. 2017లో మన దేశంలో శ్రామిక ప్రజలు సృష్టించిన సంపదలో 73 శాతం ఒక శాతం కార్పొరేట్లకు కట్టబెట్టారు. గత 11 సంవత్సరాలుగా ఆసియా లో రెండవ, భారతదేశంలో మొదటి స్థానంలో ధనికునిగా కొనసాగుతున్న ముఖేష్ అంబానీ సంపదే 2017లో 72.84 శాతానికి అంటే 2,06,622 కోట్ల రూపాయలకు పెరిగింది!

ఉద్యోగాల కోసం చూడవద్దని, స్వయం ఉపాధిని కల్పించుకొని వ్యవస్థాపకులుగా మారితే వారు కేవలం ఉద్యోగాలు కోరుకునేవారిగా గాక ఉద్యోగాలు కల్పించేవారిగా మారాలని ప్రధాన మంత్రి తరచుగా యువతకు సలహా ఇస్తుంటారు. మన దేశంలో నేడు స్వయం ఉపాధి అనేది అత్యంత దురవస్థలో ఉన్న ఉపాధిగా ఉంది. మన దేశంలోని కార్మికుల్లో 46.6 శాతం మంది స్వయం ఉపాధిపై ఆధారపడి ఉన్నట్లు లేబర్ బ్యూరో నివేదిక తెలిపింది. వారు ఎంత సంపాదించగలుగుతున్నారు? వారిలో 67.5 శాతం మంది నెలకు కేవలం రూ. 7,500 మాత్రమే సంపాదిస్తున్నట్లు అదే నివేదిక పేర్కొంది. కేవలం 0.1 శాతం మంది మాత్రమే నెలకు లక్ష రూపాయలకు పైగా సంపాదిస్తున్నారు. ప్రధానమంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) యువతను వ్యవస్థాపకులుగా మార్చుతుందని టముకేశారు. ఈ పథకం ద్వారా ఎంత మంది యువజనులు వ్యవస్థాపకులుగా మారారు? 2015లో ఈ పథకాన్ని ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 4.68 లక్షల కోట్ల రూపాయల విలువగల 9.9 కోట్ల రుణాలు మంజూరు చేశారు. అంటే దీనర్థం తలసరిన ఒక్కొక్కరికి రూ. 47,249 రుణం ఇచ్చినట్లు అవుతుంది. పేవ్‌మెంట్ల మీద పకోడీలు అమ్ముకోవడం మినహా ఈ మొత్తాలతో జీవితం సాగించగలిగే వ్యాపారాన్ని ప్రారంభించి సుస్థిరం చేసుకోగలుగుతారా? ప్రధానమంత్రి మోడీకి పకోడీలు అమ్ముకొని రోజుకు రెండు వందల రూపాయలు సంపాదించడం కూడా 'ఉపాధే' అవుతుంది కాబోలు. ఇదే అభిప్రాయాన్ని ఆయన పార్టీ అధ్యక్షుడు కూడా బలపరిచారు. త్రిపురలోని బిజెపి ముఖ్యమంత్రి విద్యావంతులైన యువజనులకు ఉపాధి కోసం పాన్ దుకాణాలు ప్రారంభించాలని లేదా ఆవులు కాచుకోవాలని సూచించారు. ఇదేనా ఉపాధి కల్పనకు బిజెపి చేసే ఆలోచన?

### 'సులభతరంగా వ్యాపారం చేసుకోవడం'

2014 ఎన్నికల కోసం విడుదల చేసిన తన ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చడాన్ని మాత్రం బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం తీవ్రంగా చేపట్టింది. అదే 'సులభతరంగా వ్యాపారం చేసుకోవడం'. యజమానులు కార్మికులను మరింతగా దోపిడీ చేయగలిగేలా, తమ లాభాలను పెంచుకోగలిగేలా చేసేందుకు కార్మికులు కష్టపడి సంపాదిం

**"ప్రస్తుతమున్న కార్మిక చట్టాలు పరిపూర్ణంగా లేవని కార్మిక సంఘాలు విశ్వసిస్తున్నాయి. వాటిలో అనేక లొసుగులున్నాయి. అమలు యంత్రాంగం వాటిని మరో విధంగా చూడటంతో యజమానులు వాటిని ఎలాంటి బెరుకు లేకుండా ఉల్లంఘించగలుగుతున్నారు. కార్మిక చట్టాలను 'సంస్కరించాలని' కార్మికులు, కార్మిక సంఘాలు కూడా కోరుకుంటున్నాయి."**

చుకున్న హక్కులను లాక్కోవడం, కార్మికులకు బానిసల మాదిరి పరిస్థితులు కల్పించేందుకు దీన్ని ప్రభుత్వం చేపట్టింది.

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన మంత్రి పెట్టుబడులను ఆకర్షించేందుకు, 'సులభ తరంగా వ్యాపారం చేసుకోవడాన్ని' మెరుగుపర చేందుకు 'కార్మిక చట్ట సంస్కరణలు' అనేవాటిని ముందుకు తీసుకెళ్ళే క్రమాన్ని తన ప్రభుత్వం సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తుందని విదేశీ పెట్టుబడిదారులకు వాగ్దానం చేసేందుకు ఎడతెరిపిలేకుండా విదేశీ పర్యటనలు చేయడం ప్రారంభించారు. తమ లాభాలు పెంచుకునేం దుకు భారతదేశంలో శ్రామికులు చౌకగా లభిస్తారనే ఆకర్షణీయమైన వాగ్దానంతో విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రధాని ప్రయత్నించారు. మన యువతకు ఉపాధిని సృష్టించేందుకు చేసిన ప్రయత్నాలుగా వీటిని చూపిస్తున్నారు. తమ నిజమైన ఆకాంక్షకు ముసుగుగా ఉపయోగించుకొనేందుకు ముందుకు తెచ్చిన నినాదం 'మేక్ ఇన్ ఇండియా'.

'మేక్ ఇన్ ఇండియా'కు పెట్టుబడిదారులను ప్రోత్సహించే నెపంతో దాదాపు అన్ని రంగాల్లోకీ ఎఫ్‌డిఐలను అనుమతించారు. ఎఫ్‌డిఐలను వ్యూహాత్మక రంగాలైన రక్షణ, ఇన్సూరెన్స్ వంటి వాటిలోకి కూడా అనుమతించారు. ఉపాధి సృష్టిని పెంపొందించే కొత్త పెట్టుబడులకు బదులు, నిజంగా మేక్ ఇన్ ఇండియాను సాకారం చేయడానికి బదులు ఇది విదేశీ కంపెనీలు భారతీయ కంపెనీలపై నియంత్రణ సాధించడం లేదా వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్ ఒప్పం దం మాదిరిగా వాటిని హస్తగతం చేసుకోవడా నికి దారి తీసింది.

**కార్మిక చట్ట 'సంస్కరణలు'**

నయా ఉదారవాదంలోని మరో అంశాన్ని బిజెపి దూకుడుగా ముందుకు తీసుకెళ్ళడం ప్రారంభించింది. అదే 'కార్మిక చట్టసంస్కరణలు' అనబడేది. అంటే యజమానుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా కార్మిక చట్టాలనుసవరించడం. ఈ సంస్కరణల ముఖ్య ఉద్దేశం కార్మికుల్లోపెద్ద సెక్షన్‌కు ఎలాంటి చట్టబద్ధమైన రక్షణలు లేకుండా చేయడమే.

ప్రభుత్వ సొంత లెక్కలను అనుసరించే దేశంలో శ్రామిక శక్తిలో 93 శాతం మంది అసంఘటిత రంగంలో ఉన్నారు. అంటే వారికి ఎలాంటి కార్మిక చట్టాలూ వర్తించవు. అంటే శ్రామిక శక్తిలో కేవలం 7 శాతం మందికి మాత్రమే కార్మిక చట్టాలు వర్తిస్తాయి. సంఘటిత రంగంలో ఉన్న ఈ కొద్దిపాటి కార్మికుల్లో కూడా 90 శాతం మందికి చట్టపరమైన రక్షణలను తొలగించేందుకు ఉద్దేశించినవే ఈ కార్మిక చట్ట సంస్కరణలు.

తరచుగా కార్మిక విభాగపు రహస్య అనుమతితో యజమానులు కార్మిక చట్టాలను కఠోరంగా ఉల్లంఘిస్తుండటం వల్ల సంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో కూడా అత్యధిక భాగం మంది చట్టపరమైన రక్షణలను పొంద లేకపోవడాన్ని మన స్వీయ అనుభవం నుంచి తెలుసుకోవడం మనకు తెలిసిందే. కనీస వేత నాలు చెల్లించడం లేదు. అనేక పని ప్రదేశాల్లో అటెండెన్స్ రిజిష్టర్లు కూడా ఉండటం లేదు. వారికి ప్రసూతి ప్రయోజనాలు ఇవ్వడం లేదు. వారు గర్భం ధరించినప్పుడు తరచుగా వారి సర్వీస్‌ను రద్దు చేస్తున్నారు. కిషన్ వంటి కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ కార్మికులు చేస్తున్న పనినే చేస్తున్నప్ప టికీ వారికి వారితో సమానంగా వేతనాలు చెల్లించడం లేదు. వారికి పర్మినెంట్ కార్మికుల కిచ్చే ప్రయోజనాలను అందించడానికి తిరస్కరి స్తున్నారు. ఓవర్‌టైం వేతనం చెల్లించకుండానే కార్మికులు 10-12 గంటలు పనిచేసేలా చేస్తున్నారు. ప్రస్తుతమున్న కార్మిక చట్టాలను అమలు చేయాలనేది నేడు ప్రధాన డిమాండ్‌గా ఉంది. దాని కోసం వారు పోరాటాలు, సమ్మెలు చేయాల్సి వస్తోంది. కానీ, కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలుచేసేలా హామీ ఇచ్చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. పైగా కార్మిక చట్టాల 'ఆటవిక పాలన' ఉన్నదని, అది 'సులభతరంగా వ్యాపారం చేయ డానికి' అవరోధం కల్గిస్తోందని, పెట్టుబడులకు అడ్డంకులు కల్పిస్తోందని ప్రధాని అంటున్నారు. అందువల్ల ప్రస్తుతమున్న 44 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా విలీనం చేయాలని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతమున్న నాలుగు కార్మిక చట్టాలను–కనీస వేతన చట్టం, వేతనాల చెల్లింపు చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, సమాన ప్రతిఫలం చట్టం – పార్లమెంటులో ప్రవేశ పెట్టిన వేతనాల బిల్లులోని లేబర్ కోడ్‌లో విలీనం చేసింది. ప్రస్తుతమున్న కార్మిక చట్టాలు పరిపూర్ణంగా లేవని కార్మిక సంఘాలు విశ్వసిస్తు న్నాయి. వాటిలో అనేక లొసుగులున్నాయి. అమలు యంత్రాంగం వాటిని మరో విధంగా చూడటంతో యజ మానులు వాటిని ఎలాంటి బెరుకు లేకుండా ఉల్లంఘిం చగలుగుతున్నారు. కార్మిక చట్టాలను 'సంస్కరించాలని' కార్మికులు, కార్మిక సంఘాలు కూడా కోరుకుంటున్నాయి. అయితే అవి కార్మికుల ప్రయోజనం కోసం, లొసుగులను తొలగించేందుకు, కార్మికులందరికీ చట్టపరమైన రక్షణ కల్పించేలా ఆ 'సంస్కరణలు' ఉండాలని భావిస్తున్నాయి.

కనీస వేతనాలపై ఎలాంటి చట్టం చేసినా అందులో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కనీస వేతనాలను నిర్ణయించేందుకు సిఫారసు చేసిన ఫార్ములాతో పాటు రాప్టాకోస్ అండ్ బ్రెట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని కూడా చేర్చాలని మేము కోరుకుంటున్నాం. ఆ కేసుపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని ఆ తరువాత జరిగిన అనేక ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌లు పునరుద్ఘాటించాయి

సమ్మె చట్ట విరుద్ధమని ప్రభుత్వం భావిస్తే కార్మికులు ఒక్కరోజు సమ్మెచేస్తే ఎనిమిది రోజుల వేతనాన్ని మినహాయించాలనే రాక్షస ఏర్పాటును రద్దు చేయాలని మేము కోరుకుంటున్నాం. పారిశ్రామిక సంబంధాలపై కోడ్ ఉన్న బిల్లు అమలులోకి వస్తే ఏ ఒక్క సమ్మె చట్టబద్ధమైంది కాబోదు. చట్టాల అమలు యంత్రాంగాన్ని మరింతగా బలోపేతం చేయాలని మేము భావిస్తున్నాం.

ఒకే రకమైన లేదా సమాన విలువగల పనిని చేస్తున్న భిన్నమైన పేర్లున్న కార్మికుల మధ్య వేతనాలు, పని పరిస్థితులు, ప్రయోజనాల మధ్య అసమానతలను అంతం చేసేలా ఆ చట్టంలో కచ్చితంగా ఏర్పాటు ఉండాలని మేము కోరుకుంటున్నాం. ఇతర కేంద్ర కార్మిక సంఘాలతో పాటు సిఐటియు ప్రత్యేకంగా ఈ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచింది. ❋

# ప్రత్యామ్నాయ విధానాలతోనే దళిత హక్కుల పరిరక్షణ

**వి. శ్రీనివాసరావు**



రచయిత సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

*సామాజిక న్యాయం - సమగ్ర అభివృద్ధి - ప్రజాసంక్షేమం కోసం వామపక్షాలు సూచిస్తున్న నూతన రాజకీయ ప్రత్యామ్నాయంపై చర్చ సందర్భంగా జులై 14న సిపిఎం, సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్ర దళిత సదస్సులో శ్రీనివాసరావుగారు చేసిన ప్రసంగాన్ని మార్చిస్తు పాఠకులకు అందిస్తున్నాం.*
*- సంపాదకుడు*

ఎడతెరిపి లేకుండా జోరుగా వర్షాలు కురుస్తున్నా ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం విశేషం. సిపిఐ నేత జల్లి విల్సన్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జనసేన నాయకులు శివశంకర్, శ్రీనివాస్, భద్రాచలం ఎమ్మెల్యే సున్న రాజయ్య, సీనియర్ నాయకులు హర్ష కుమార్, వామపక్ష పార్టీల, దళిత సంఘాల నాయకులు, పలువురు మేధావులు, అభ్యుదయవాదులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో తెనాలికి చెందిన చిన్నా రులు ప్రదర్శించిన వేమన నాటకం ఆహ్వాని తులను ఆలోచింపజేసింది. సదస్సును ఉద్దేశించి శ్రీనివాసరావు చేసిన ప్రసంగ సంగ్రహపాఠం..

దళితుల సమస్యలపైన సిపిఎం, సిపిఐ ఉమ్మడిగా రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం ఇదే మొట్టమొదటి సారి. చారిత్రాత్మకమైన ఈ సదస్సులో దళిత సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారాలను సూచిస్తూ నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికి కలిసిరావాల్సిందిగా పిలుపు నిస్తూ రూపకల్పన చేసిన 'రాజమండ్రి డిక్లరేషన్'ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో ఉన్న టిడిపి ప్రభుత్వం, కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం వినాశకరమైన విధా నాలు అవలంబిస్తూ రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వ నాశనం చేయడంలో పోటీ పడుతున్న వైనాన్ని మనం చూస్తున్నాం. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తాను ప్రధాన మంత్రిని కాగలిగానని, ఆయన లేకుంటే తాను ప్రధానమంత్రిని అయ్యిండేవాడిని కానేకాదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేపదే ఉటంకి స్తుంటారు. అందుకోసమే అంబేద్కర్‌కు 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని నిర్మిస్తామని ప్రకటిం చారు. కానీ మోడీ నిర్మిస్తున్నది 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కాదు..125 అడుగుల గోతి తీసి, ఆ గోతిలో అంబేద్కర్ ఆశయాలను, దళితుల ఆకాంక్షలను పాతిపెడుతున్నారు. ఇలాంటి మోడీకి అంబేద్కర్ పేరును చెప్పే అర్హత కూడా లేదు. చేసేది సంపన్నుల సేవ..మాట్లాడేది దళితుల గురించి..మేకవన్నె పులిలాగ ప్రజలను మోసం చేయడం, వంచన చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. 2019లో ఎందుకని మోడీని ఓడించాలను కుంటున్నాం. ఆయన బిజెపి నాయకుడనే కాదు..లేకపోతే ఆయన ప్రధాని అయ్యాడని కూడా కాదు. ఈ నాలుగేళ్లలో గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో దేశంలో దళితుల మీద దాడులు జరగడానికి మోడీ ప్రభుత్వమే కారణం. అందువల్లనే ఆయనను ఓడించాలని పిలుపునిస్తున్నాం.

దళితులను ఉద్ధరిస్తామంటూ ఆయన ఈ రోజు చేస్తున్నదేమిటి? మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత 30 ఏళ్లుగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని పూర్తిగా రద్దు చేశారు. దళితుల సంక్షేమానికి ప్రణాళిక లేదు. ఉ పప్రణాళిక లేదు. కేవలం దయాదాక్షిణ్యాల మీద ఉంటే ఖర్చు పెట్టడం లేదంటే లేదు అన్న చందం గా మొత్తం దళితుల హక్కులను కాలరాసి నటువంటి ఘనత మోడీకి దక్కింది.

కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్ళు అధికారంలో ప్రయివేటీకరణను తీసుకొచ్చి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తూ వస్తే.. ఇప్పుడు మిగిలిన ప్రభుత్వ రంగాన్ని మోడీ ప్రభుత్వం సర్వనాశనం చేసి పూడ్చి పెట్టేస్తోంది. ప్రభుత్వ రంగాన్ని కోల్పోతే మొట్ట మొదట నష్టపోయేది ఎవ్వరైనా ఉన్నారంటే అది దళితులు, గిరిజ నులు, ఇతర అణిచివేతలకు గురైన తరగతులు. ప్రభుత్వ రంగం పోయి రిజర్వేషన్లు పోవడంతోటే మన హక్కులన్నీ సర్వనాశనం అయ్యిపోతాయి. సామాజిక న్యాయాన్ని సర్వనాశనం చేసే ప్రయి వేటీకరణను ఈ రోజు ప్రభుత్వం ప్రోత్సహి స్తోంది. ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేసి మొత్తం ప్రయివేటీకరణ చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మోసం చేస్తోంది.

గత నాలుగేళ్లలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఏడో వేతన సంఘం చెప్పినదాని ప్రకారం కేంద్రంలో మొత్తం 7.5 లక్షల ఖాళీలుంటే అందులో 2.5 లక్షల ఉద్యోగాలు బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. అవన్నీ ఎస్సీ, ఎస్టీలకు న్యాయబద్ధంగా రావాల్సిన ఉద్యోగాలు. వాటిన్నిటినీ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ తదితర పేర్లతో మొత్తం ప్రయివేటు గుత్తేదార్లకు కట్టబెడు తూ దళితులను, గిరిజనులను నిలువునా కేంద్రం వంచనకు గురిచేస్తోంది. ఇంత చేసి బాబా సాహెబ్ అంబేద్కర్ నామస్మరణ చేస్తున్నారు. ఇదేనా సామాజిక న్యాయం అంటే?

అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉ ద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి చివరకు రిజర్వేషన్లను కూడా ఎత్తివేస్తున్న దుర్మార్గానికి పాల్పడుతోంది మోడీ ప్రభుత్వం.

దేశంలో బిజెపి అధికారంలోకి రావటం తోనే రిజర్వేషన్లను సమీక్ష చేయాలని ఆర్ఎస్ఎస్

**"ఏ రోజు అయితే అంటరానితనం పోతుం దో, ఏ రోజు అయితే కుల వివక్ష పోతుందో అప్పటిదాకా ఈ దేశంలో రిజర్వేషన్లు ఉండి తీరాలి. దాని కోసం పోరాడితీరాలి. అగ్ర కులాల వాళ్లు కూడా గమనించాల్సిందేమిటంటే 'మీకు ఉద్యోగాలు రాంది రిజర్వేషన్ల వల్ల కాదు..ప్రయివేటీకరణ వల్ల ఉద్యోగాలు రావడం లేదు. ప్రభుత్వ రంగం నాశనం కావడం వల్ల మీకు ఉద్యోగాలు రావడం లేదు."**

నేత మోహన్ భగత్ చెప్పాడు. దీనిపై పెద్ద ఎత్తున వివాదం రేగడంతో అంబేద్కరే రిజర్వేషన్లను సమీక్షించాలని చెప్పారన్నారు. నిజమే అంబేద్కర్ సమీక్ష ఎందుకు చేయమన్నారంటే ఈ పాలకులు మీద నమ్మకం లేకపోవడం వల్లనే. రిజర్వేషన్లను అమల్జేస్తున్నారో లేదో పదేళ్ల తర్వాత సమీక్ష చేయాలని అంబేద్కర్ అన్నారు. 1950లో రాజ్యాంగం అమల్లోకి వస్తే 1962లో రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. అంటే మొదటి పది సంవత్సరాలు రిజర్వేషన్లు అమలు చేయలేదు. ఈ రిజర్వేషన్లు అమల్జేస్తారో లేదోనని ఆ నాడు అంబేద్కర్ భయపడ్డారు. అందుకే రిజర్వేషన్లపై సమీక్షించాలన్నారే గాని రిజర్వేషన్లు ఎత్తి వేసేందుకు కాదు.

ఏ రోజు అయితే అంటరానితనం పోతుందో, ఏ రోజు అయితే కుల వివక్ష పోతుందో అప్పటిదాకా ఈ దేశంలో రిజర్వేషన్లు ఉండి తీరాలి. దాని కోసం పోరాడితీరాలి. అగ్ర కులాల వాళ్లు కూడా గమనించాల్సిందేమిటంటే 'మీకు ఉద్యోగాలు రాంది రిజర్వేషన్ల వల్ల కాదు..ప్రయివేటీకరణ వల్ల ఉద్యోగాలు రావడం లేదు. ప్రభుత్వ రంగం నాశనం కావడం వల్ల మీకు ఉద్యోగాలు రావడం లేదు'. ఈ రోజు నిరుద్యోగ భూతం వెంటాడుతోంది. మీకు నిజంగా ఉద్యోగాలు రావాలనుకుంటే కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటానికి దళితులతో చేయి కలిపి ముందుకు రండి. ఈ రెండూ సమాజంలో పోతే అందరికీ ఉద్యోగాలొస్తాయి. ఈ రోజు కుల సమస్య అనేది దళితులకు మాత్రమే సంబంధించి కాదు. ఈ సమాజానికి పట్టినటువంటి రాచపుండు. దీనికి వ్యతిరేకంగా ముందు అన్ని తరగతులవాళ్లూ కలిసి పోరాడి కులరాకాసిని తరిమివేయాలి. కుల వ్యవస్థను నిర్మూలించకుండా ఈ దేశ అభివృద్ధి ఒక్క అడుగు కూడా ముందుకు పడదు.

మోడీ అధికారంలోకి వచ్చాక దళితుల మీద దాడులు పెరిగాయి. ఒక్క గుజరాత్‌లోనే, మోడీ సొంత గడ్డపైనే 162 శాతం దాడులు పెరిగాయి. ఆవును చంపారని, మీసం పెంచుకున్నారని, పెళ్లి ఊరేగింపులో పాల్గొన్నారని, అగ్రకులాల వారి పక్కన కూర్చున్నారని ఒకటి కాదు వంద కారణాలు చెబుతూ ప్రతి రోజూ అక్కడ దాడులు జరుగుతున్నాయి. గుజరాత్‌లో దీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ దానిని ఎందుకు అరికట్టలేకపోయారు. మీరు అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో దాడులు జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో దాడులు జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో అంటుకున్నాడని ఓ చిన్న పిల్లాడిని చావబాదారు.

స్వచ్ఛ భారత్ అంటున్నారు. దళితులపై నిత్యం దాడులు కొనసాగించడమేనా స్వచ్ఛ భారత్ అంటే. ఇదేమి స్వచ్ఛ భారత్? మీ హృదయాన్ని ముందు స్వచ్ఛంగా ఉంచుకోండి. అప్పుడు దేశం స్వచ్ఛంగా ఉంటుంది. అంటరానితనం ఉన్నంత కాలం ఈ దేశం స్వచ్ఛ భారత్ కాలేదు. స్వచ్ఛ భారత్ పేరుతో కోటాను కోట్ల రూపాయలు తగలేయడం కాదు. అంటరానితనానికి, కుల వివక్షకు వ్యతిరేకంగా సంస్థను ఏర్పాటు చేయండి. నిధులు కేటాయించి ప్రచారం చేయండి. దళితుల మీద దాడి చేసిన వారిపైన చర్యలు తీసుకోండి. ఇన్నాళ్లుగా దళితులకు రక్షణగా నిలిచిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కూడా మోడీ ప్రభుత్వ హయంలోనే జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని నీరుగారుస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందంటే ప్రభుత్వ వాదనవల్లే ఆ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి కూడా ఎవ్వరో కాదు. గుజరాత్ మత ఘర్షణలు, నకిలీ ఎన్‌కౌంటర్ల కేసులో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కేసు వాదించిన ఆయనే. ఈ తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి గోయల్‌కు రిటైరయ్యాక నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా పదవి ఇచ్చి సత్కరించారు. ఈ రకంగా సుప్రీంకోర్టులో కూడా మనుస్మృతిని తీసుకొచ్చిన ఘనత బిజెపికి దక్కింది. ఈ ఏడాది ఏప్రిల్ 2న దేశవ్యాప్త బంద్ జరిగింది. ఈ బంద్‌లో వేలాది మంది దళితులు పాల్గొంటే 11 మందిని కాల్చి చంపారు. ఆనాడు బజరంగ్‌దళ్ గూండాలు జరిపిన కాల్పుల్లో నలుగురు దళితులు చనిపోయారు. అది మనుధర్మ రాజ్యంలో, మోడీ ప్రభుత్వ ఏలుబడిలో జరుగుతున్న న్యాయం. అందుకనే మోడీకి ప్రధానిగా కొనసాగే హక్కు లేదు. మోడీని గద్దె దించడమే ప్రస్తుతం దళితులు, గిరిజనులు, ఆదివాసీల మొదటి కర్తవ్యంగా ఉండాలి. అప్పుడే సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటం ముందుకు సాగుతుంది.

అలాగే మన రాష్ట్రంలో చంద్రబాబు నెల్లూరులో దళితతేజం అని ఒక సభ జరిపారు. అందరికీ దళితులు కావాలి. కానీ ప్రభుత్వంలో ఉండి వాళ్లేం చేస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని చెప్పి పెద్ద లాబీయింగ్ చేసి దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నామనీ ప్రకటింప చేసుకొని పెద్ద ఎత్తున అడ్వర్టయిజ్‌మెంట్లు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటి? కార్మికుల హక్కులను కాలరాయడం, దళితుల, రైతుల భూములు లాక్కోవడం, పని దోపిడికి పాల్పడటమే. మరి దళితులకు స్థానమెక్కడ? దేశంలో అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉంటే దళితులపై దాడులు జరగడంలో నాలుగో స్థానంలో ఉంది. దీనికి చంద్రబాబునాయుడు సిగ్గుపడాలి. సమాధానం

## 'మార్క్సిస్టు' పై మీ అభిప్రాయాలు తెలపండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రిక పైనా, పత్రికలోని నిర్దిష్ట వ్యాసాలపైనా మీ అభిప్రాయాలనూ, సూచనలనూ ఆహ్వానిస్తున్నాం. ఆయా వ్యాసాలపై మీరు చర్చించాల్సిన అంశాలున్నా, అదనపు సమాచారమున్నా క్లుప్తంగా రాసి పంపండి.

మీ లేఖలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్, 'మార్క్సిస్టు'** సైద్ధాంతిక మాసపత్రిక

ప్రజాశక్తి ప్రెస్, గవర్నరుపేట, విజయవాడ-2

చెప్పాలి. ఆయన అధ్యక్షతనే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఉంది. ప్రతి సంవత్సరం సమావేశం జరిపి దళితుల సమస్యలపై చర్చిం చాల్సిన కమిటీ అది. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఏ ఒక్క నాడైన ఈ కమిటీని సమావేశపర్చి దళితులపై జరుగుతున్న దాడులపై సమీక్షించారా అని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాం. ఆ కమిటీని మూలన పడేశారు. ఒక్క సమావేశమూ జరగలేదు. ఏమిటీ దళితులపై మీకు ఉన్న ప్రేమ. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పెద గొట్టిపాడు, గరికపర్రుపై ఎందుకు విచారణ చేయలేదు? విచారించాలని వెల్లిన వారిని అరెస్టు చేశారు. జైళ్లలో వేస్తున్నారు. దాడులు చేసినవారిపై ఎందుకు చర్యలు తీసుకో వడం లేదు? ఎందుకు అరెస్టులు చేయడం లేదు? ఈ రాష్ట్రంలో చాలా చోట్ల జరుగుతున్న దాడులపై ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. ఇప్పటికీ సభ్య సమాజం తలదించుకునేలా దళి తుల మీద సామాజిక బహిష్కరణలు జరుగు తున్నాయి అయినా పట్టించుకోవడం లేదు. సామాజిక బహిష్కరణలే కాదు. ఇప్పుడు నగర బహిష్కరణలు కూడా జరుగుతున్నాయి. హైదరా బాద్‌లో తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పినం దుకు అది తప్పు కావచ్చు ఒప్పు కావచ్చు కత్తి మహేశ్‌ను నగరం నుంచి బహిష్కరించారు. దళితుడు కాబట్టే కదా? ఆయనను బహిష్కరిం చడంపై ఆందోళనలు రాబట్టే కదా ఆ తర్వాత పరిపూర్ణానందస్వామిని బహిష్కరించారు. ఎందుకంటే నవంబరులో ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారట. మరి నవంబరులో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పరిపూర్ణానంద స్వామిని ఆరోజే బహిష్కరించివుంటే ఈ రోజు కత్తి మహేశ్ నగర బహిష్కరణను అర్థం చేసుకొని వుండేవాళ్లు. కత్తి మహేశ్‌ను అరెస్టు చేశారు కదా ఎందుకని అడుగుతున్నారు కదా జనం..ఈయననూ కూడా అరెస్టు చేస్తున్నాం బహిష్కరించాం కదా అని ప్రభుత్వాలు చెబుతున్నాయంటే వీటి ద్వంద్వనీతి అర్థం అవుతోంది. ఇలాంటి అనాగరికమైనటు వంటి శిక్షలు ఈ రోజు కూడా వేస్తారా? అది కూడా ముందు దళితులపై వాటిని ప్రయోగి స్తున్నారు. పేదల మీద, కార్మికుల మీద, దళితుల మీద, ఆదివాసీల మీద, గిరిజనుల మీద మాత్ర మే ఇటువంటి నల్ల చట్టాలు, నిరంకుశ చట్టాలు ప్రయోగించి ఉద్యమాలను, ప్రతిఘటనను, భిన్నాభిప్రాయాలను అణచడానికి ప్రయత్నిస్తు న్నారు. ఇలాంటివి సహించబోమని చంద్రబాబు నాయుడుకు చెప్పదలిచాం. మొత్తం దళితులంతా ఏకోన్ముఖులై ప్రతిఘటించాల్సిన అవసరముంది. అందువల్లనే చంద్రబాబునాయుడు దళిత

"ఇలాంటి అనాగరికమైనటు వంటి శిక్షలు ఈ రోజు కూడా వేస్తారా? అది కూడా ముందు దళితులపై వాటిని ప్రయోగిస్తున్నారు. పేదల మీద, కార్మికుల మీద, దళితుల మీద, ఆదివాసీల మీద, గిరిజనుల మీద మాత్ర మే ఇటువంటి నల్ల చట్టాలు, నిరంకుశ చట్టాలు ప్రయోగించి ఉద్యమాలను, ప్రతిఘటనను, భిన్నాభిప్రాయాలను అణచడానికి ప్రయత్నిస్తున్నారు."



భూముల కోసం దళితుల పోరాటం

వ్యతిరేకి. ఒక్క క్షణం కూడా గద్దెమీద కూర్చునే అధికారం చంద్రబాబునాయుడుకు లేదు. ఇలాంటివాళ్లని గద్దె దింపడమే ఇవాళ దళితుల, గిరిజనుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలి.

మరో ప్రధానమైన ప్రతిపక్షముంది ఈ రాష్ట్రంలో. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. నవరత్నాలు అని చెబుతోంది. ఈ నవరత్నాల్లో దళితుల గురించి ప్రస్తావనేది? దళితుల గురించి అందు లో ఒక రత్నమైనా ఉందా? పావు రత్నమైనా వుందా? ఈ రోజు దళితులు, మైనార్టీలే ఆయన ఓటు బ్యాంకు అనుకుంటున్నారు. మరి ఎందుకని నవరత్నాల్లో దళితులకు ఒక రత్నం ఇవ్వలేదు? అప్పుడు దళితులు గుర్తుకు రారా? అంతేకాదు గరగపర్రులో దాడి జరిగితే గ్రామ బహిష్కరణ జరిగితే అక్కడికి పోయి ఆయన విచారణ చేసి ఏం చెప్పాడు. న్యాయంగా అయితే బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. కానీ ఆయన చెప్పిందేమిటి? ఏదో రకంగా సర్దుబాటు చేసుకోండి? ఘర్షణలకు పోవద్దు అని చెప్పారు. ఎవరు ఘర్షణ పడుతున్నది? ఎవరు వెలి వేసింది? ఎవరు సంఘ బహిష్కరణ చేసిం ది? న్యాయం అన్యాయం మధ్య రాజీ వుంటుం దా? అంటే సర్దుబాటు చేసుకోమంటున్నారు. సర్దుబాటు అవుతారా? కాబట్టి ఈ రకంగా దళితుల మీద దాడులు చేస్తున్నవారిని, దాడులకు గురి అవుతున్నవారిని సమానంగా చూసి రాజీ చేసుకోవాలని చెప్పడం, సర్దుబాటు చేసుకోవాలని చెప్పడం దళిత వ్యతిరేక చర్య. అందువల్ల ఇది ప్రత్యామ్నాయం కాదు. వారి దగ్గర ప్రత్యామ్నా యం లేదు. ఇదీ ఆ తానులోని ముక్కే. రాజన్న రాజ్యం తెస్తానని జగన్ చెప్తున్నారు. రాజన్న రాజ్యమంటే కాంగ్రెస్ పాలనే. అదెలా వుంటుందో మనకు తెలుసు. అందుకే జగన్ దగ్గర కాంగ్రెస్, బిజెపిలకు భిన్నమైన విధానాలు లేవు. ప్రయివేటీకరణ కానీ, నిరుద్యోగం కానీ, దళితుల విషయంలో కానీ ఏ సమస్య అయినా తీసుకోండి వాళ్ల దగ్గర ప్రత్యామ్నాయం లేదు. అందువల్లనే ఈ రాష్ట్రంలో ఒక నూతన రాజకీయ ప్రత్యామ్నాయం కావాలని సిపిఎం, సిపిఐ ఇతర పక్షాలను, సంఘాలను కలుపుకొని పోరాడుతున్నాయి. ఇది మా ఇద్దరి కార్యక్రమం మాత్రమే కాదు. ఈ సదస్సులో ఒక ముసాయిదా డిక్లరేషన్ మీ ముందు ఉంచాం. ఇవి అభిప్రా యాలు మాత్రమే. ఇక్కడున్న మేధావులు, సంఘా ల నాయకులు, పార్టీల నాయకులు, అనుభవజ్ఞు లున్నారు. మీ అభిప్రాయాలు, సూచనలు, సల హాలు ఇవ్వండి. వాటన్నిటిని పరిగణలోకి తీసు కొని ఈ డిక్లరేషన్‌ను మరింత పరిపుష్టం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని మేము భావిస్తున్నాం.

> **"సామాజిక న్యాయం అంటే ఏమిటి? దళితులు, ఆదివాసీలు కనీసం మిగతా కులాల్లో వెనుకబడినవాళ్లు, పేదలతో సరితూగేటువంటి సమానత్వంతో అభివృద్ధి కావాలి. ఏ విషయంలో చూసుకున్నా అది అక్షరాస్యత కావచ్చు, ఆయుః ప్రమాణంలో కావచ్చు, విద్య, వైద్యం, అభివృద్ధి విషయంలోనైనా సరే మిగిలిన కులా ల్లోని పేదవాళ్ల కన్నా దిగువునున్నారు దళితులు. ఆ దళితుల్లో దళిత మహిళలు అభివృద్ధిలో ఇంకా దిగువన ఉన్నారు."**

ఒక్కటే ప్రాతిపదిక.ఆ నాలుగు పార్టీల వారి వద్ద ఈ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి సరైన ప్రణాళిక లేదు. అరవై, డెబ్భై ఏళ్లుగా కాంగ్రెస్, బిజెపి, టిడిపి వీటన్నిటిని చూశాం. కానీ దళితుల సమస్యలను ఈ పార్టీలేవీ పరిష్కరించ లేకపోయాయి. వీటికి ప్రత్యామ్నాయంగా ఒక విశాల కార్యక్రమం ఆధారంగా ఒక వేదికపైకి రావాలి. అదే నూతనరాజకీయ ప్రత్యామ్నాయం.

సామాజిక న్యాయం కోసం, సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనేవి కొత్తగా వచ్చే రాజకీయ ప్రత్యామ్నాయం యొక్క లక్ష్యాలుగా ఉండాలని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 25న విజయవాడలో సదస్సు నిర్వహించాము.

సామాజిక న్యాయం అంటే ఏమిటి? దళితులు, ఆదివాసీలు కనీసం మిగతా కులాల్లో వెనుకబడినవాళ్లు, పేదలతో సరితూగేటువంటి సమానత్వంతో అభివృద్ధి కావాలి. అది అక్షరాస్యత కావచ్చు, ఆయుః ప్రమాణంలో కావచ్చు, విద్య, వైద్యం, అభివృద్ధి విషయంలోనైనా సరే మిగిలిన కులా ల్లోని పేదవాళ్ల కన్నా దిగువునున్నారు దళితులు. ఆ దళితుల్లో మహిళలు అభివృద్ధిలో ఇంకా దిగువన ఉన్నారు. మిగతావాళ్లతో పాటు దళితు లు వివక్ష లేకుండా సమానంగా ఉన్నారంటే కొంత వరకూ సామాజిక న్యాయం వచ్చినట్టే. ఈ రోజు అది కూడా లేదు.

విద్య, అక్షరాస్యత ఒక్కటే కాదు ఉన్నత విద్యలో మనం ఎక్కడున్నాం? ఈవాళ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నూటికి 60 మంది దళితులు. ఏమాత్రం అవకాశమున్నా అందరూ ప్రయివేటు స్కూళ్లకు వెళ్లిపోతున్నారు. ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు వెళ్లిపోతున్నారు. ప్రభుత్వ స్కూళ్లను మాత్రం మూసేస్తున్నారు. ప్రయివేటు స్కూళ్లు ఇష్టానుసారం ఫీజులు పెంచేసుకుంటున్నాయి. అయినా వాళ్లకు రాయితీల మీద రాయితీలను ఇస్తోంది ప్రభుత్వం. మరి దళితుల్లో ఉన్న సామర్థ్యం, నైపుణ్యం ఏ విధంగా వెలుగులోకి వస్తాయి? వారికి నాణ్యమైన విద్య అందించేందుకు మీ వద్ద ఉన్న కార్యా



హక్కులకోసం పోరాడుతున్న దళితులు

చరణ ఏంటి? ప్రయివేటు స్కూళ్లలో చదువుతున్న మిగతా విద్యార్థులతో సమానంగా నాణ్యమైన టువంటి, నైపుణ్యాన్ని, ప్రతిభను వెలికితీసేటు వంటి విద్యావిధానం దళితులకు కూడా కావాలి.

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీలకు, పేద విద్యార్థులకు ఇవ్వా లి. ఇస్తున్నారా? వాళ్లంతా ప్రభుత్వం నుంచి బోలెడు రాయితీలు పొందుతున్నారు. ఉన్నత విద్య విషయంలోనూ అంతే. మోడీ ప్రభుత్వం వచ్చాక వేల కోట్ల రూపాయల ఉపకారవేతనాలు బకాయి పడివున్నాయి. ఈ రోజు ఫీజులు కట్టక పోతే హాల్ టిక్కెట్లు ఇవ్వమని చెప్పే పరిస్థితులు నెలకొన్నాయి. విద్య అందక, ఉద్యోగాల రాక ఉపాధి కోసం వెంపర్లాడుతున్న దళితులు చాలా మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్‌తో ఉద్యోగం వచ్చేదని ధైర్యమన్నా ఉండేది. ఇవాళ ఉపాధి పరిస్థితి ఏమిటి, ఉద్యోగాల పరిస్థితి ఏమిటి? కాస్తోకూస్తో ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా నీరుగారుస్తున్నారు. ఈ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. అంటే నూర్పిళ్లకు, కోతలు కోయడానికి, కలుపు తీయడానికి ఉపాధి హామీ అమల్జేస్తే అది భూస్వామికి లాభం చేకూరుతుంది కానీ కూలీలకు ఏమొస్తుంది. అసలు ఉపాధి హామీ పథకం ఎందుకు తెచ్చారు? వ్యవసాయ పనులు లేని సమయంలోనూ ఉపాధి కల్పించేందుకోసం తీసుకొచ్చిన పథకం. అంటే పనులు లేని కాలంలో పనులు ఇవ్వడానికి. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్లు వ్యవసాయంతో అనుసంధానం చేసిన తర్వాత వ్యవసాయ పనులే ఉపాధి హామీ పనులు అయిపోతాయి. ఏ ఉద్దేశంతో అయితే పథకం తీసుకొచ్చారో ఆ ఉద్దేశం కాలగర్భంలో కలిసిపోయినట్టే. భూస్వాములకు, పెత్తందార్లకు లాభం చేకూర్చేలా కుట్రలు పన్ని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను సాగనివ్వబోమని వామపక్షాలు చెబుతున్నాయి. ఉపాధి హామీని కాపాడుకుంటామని, ఇది మన హక్కు అని ఈవాళ వామపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి అంటే చదువుకున్న వారికి ఉపాధి, గ్రామాల్లో ఉన్నవాళ్లకు ఉపాధి పొందేందుకు పేదలు, దళితులు పోరాడాలని కోరుతున్నాం.

అదే రకంగా ఈ రోజు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ఒక యంత్రాంగం ఉండాలి. అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేసి చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడేట్లు చూడాలి. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకి లొంగరాదు. కానీ ఈ రోజు చాలా మంది పోలీసు అధికారులు రాజీలు కుదిర్చే పనులు చేస్తున్నారు. దేనికి ఈ రాజీలు? వారి దృష్టిలో రాజీలంటే నిందితులపై కేసులు లేకుండా ఉపసంహరించుకొని లొంగిపోవాలి. 'ప్రశాంతమైన' పాత బానిస సంబంధాలను కొనసాగించాలి. ఇలాంటి రాజీలు చెల్లవు. దాడులు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చేటువంటి ఇలాంటి చర్యలను ఒప్పుకోరాదు. దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి తీరాలి.

దళితుల అభివృద్ధి కోసం ఈ రాష్ట్రంలో ఎస్సీ ఉపప్రణాళికను పోరాడి సాధించుకున్నాం. దానిని సరిగా అమలు జరపడం లేదు. ఇచ్చిన నిధులను సరిగా ఖర్చు చేయడం లేదు. గ్రామాల్లో రోడ్లు కానీ, మంచి నీళ్లు కానీ, కాలువలు వంటి కనీస సౌకర్యాలూ లేవు. చిత్తూరు జిల్లాలో మునగలపాళ్యం అనే గ్రామానికి వెళ్లి పరిశీలించాం. అక్కడే రాత్రి బస చేసి ఉదయానికే కాలకృత్యాలు తీర్చుకోవాలంటే 'పొలాల్లోకి చెంబులు, సీసాలు పట్టుకొని వెళ్లాల్సిందేనన్నారు. అదేంటి ఇంటి ముందే మరుగుదొడ్లు ఉన్నాయి కదా అనంటే అవి పనిచేయవు అన్నారు. ఎందుకు ఇలా కట్టుకున్నారంటే మేము కట్టలేదండి..మేము కట్టుకుంటామని చెప్పినా వినకుండా కాంట్రాక్టర్లకు ఇచ్చి కట్టించారు అవి ఉపయోగపడకుండా

(మిగతా 35వ పేజీలో)

అంతర్జాతీయం

# వాణిజ్య యుద్ధాలు - ప్రమాద సూచికలు

**ఎస్. వెంకట్రావు**



రచయిత మార్క్సిస్టు ఎడిటర్

"సుదీర్ఘ కాలం నయా–ఉదారవాద సంక్షోభం ఒత్తిడి ప్రభావం కొనసాగుతుండడం వల్ల, 21వ మహాసభలో మనం గుర్తించినటు వంటి సామ్రాజ్యవాద శిబిరంలో ఐక్యత పెరగడం, వారి మధ్య వైరుధ్యాలు మొద్దుబారడం ఈ కాలంలో బలహీన పడి, సామ్రాజ్యవాద కేంద్రాల మధ్య కొత్త ఘర్షణలు, వైరుధ్యాలు తలెత్తుతున్నాయి" అని హైదరాబాదులో ఈ ఏడాది ఏప్రిల్ 18 నుండి 22 వరకు జరిగిన సిపిఐ(ఎం) 22వ మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానం పేర్కొన్నది.

పార్టీ మహాసభ పరిశీలనను బలపరిచే పరిణామాలు ప్రపంచవ్యాపితంగా ఈ కాలంలో, ముఖ్యంగా జూన్, జులై మాసాల్లో చాలా త్వరత్వరగా జరిగాయి. అందులో అమెరికాకూ, యూరోపియన్ యూనియన్, కెనడాల మధ్య, అమెరికా చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రం కావడం, కెనడాలో జరిగిన జి7 సమావేశం విఫలం కావడం ప్రధానమైన పరిణామాలు. ఈ వాణిజ్య యుద్ధాల మధ్య సైనిక నాదాలు కూడా వినిపించడం ప్రపంచానికి ప్రమాద సూచికలు.

వాస్తవానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతూనే ఉన్నారు. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికాతో దాదాపు అన్ని దేశాలూ అన్యాయమైన పద్ధతుల్లో వాణిజ్యం నెరపుతున్నాయని, దాని వల్ల అమెరికాకు అన్ని దేశాల నుండి దిగుమతులు పెరిగిపోయి ఎగుమతులు తగ్గుతున్నాయని ట్రంప్ వాదిస్తూ వస్తున్నారు. అందువల్ల ఒకనాడు ఏ అమెరికా అయితే డంకెల్ ముసాయిదా అధారంగా అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)ను నెలకొల్పిందో ఆ సంస్థ నిబంధనలనే మార్చాలని, లేకుంటే అమెరికా బహుళపక్ష అంతర్జాతీయ వాణిజ్యం నుండి తప్పుకుంటుందని హెచ్చరిస్తున్నారు.

అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలను మొదటిగా ప్రారంభించిందీ, ముందుకు నడుపుతున్నదీ అమెరికానే. తొలుత చైనా మీద ఎక్కుపెట్టిన వాణిజ్య సుంకాల అస్త్రాన్ని తరువాత ఆయన తన సామ్రాజ్యవాద మిత్రులైన ఇయు, కెనడా, జపాన్‌ల మీద, చివరికి ప్రపంచ దేశాలన్నిటిపైనా ఎక్కుపెట్టారు. చైనా, ఇతర దేశాల నుండి ఉక్కు దిగు మతులు అమెరికా దేశ రక్షణకు ప్రమాదకరంగా ఉన్నాయా అన్న అంశాన్ని దర్యాప్తు చేయాలని 2017 ఆగస్టులో ట్రంప్ ఆదేశించినప్పుడే ఆయన వాణిజ్య యుద్ధాలకు తెరతీస్తున్నారని అందరికీ అర్థమైంది.

2018 జనవరిలో ఆయన చైనా, ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే సౌర ఫలకాలు, వాషింగ్ మెషిన్‌ల మీద దిగుమతి సుంకాలు పెంచడం ద్వారా మొదటి తూటాను పేల్చి వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించారు.

మార్చి 1న "ఆయన వాణిజ్య యుద్ధాలు మంచివే" అని ట్వీట్ చేస్తూ ఉక్కు దిగుమతులపై 25 శాతం, అల్యూమినియం దిగుమతులపై 10 శాతం సుంకాలు విధించారు. ఈ సుంకాలను చైనాపై ప్రధానంగా ఎక్కుపెట్టినప్పటికీ వాటి ప్రభావం భారత్, ఇయు ఇతర దేశాలపై కూడా పడింది. దాంతో ఇయు అధ్యక్షుడు జీన్–క్లాడే జుంకర్ మార్చి 3న ఒక ప్రకటన చేస్తూ ఉక్కుపై అమెరికా సుంకాలు విధించడం ఆమోదయోగ్యం కాదన్నారు. దీనికి ప్రతీకారంగా ఇయు కెంటుకీ చికెన్, లెవీ జీన్స్, హార్లే డేవిడ్‌సన్ మోటారు వాహనాలపై సుంకాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు.

కాని ట్రంప్ ఆ హెచ్చరికలు లెక్క చేయలేదు. ఇయు గనుక ప్రతీకార చర్యలకు పాల్పడితే ఆ దేశాలకు చెందిన కార్లపై దిగుమతి సుంకాలు విధిస్తానని మరునాడే ప్రకటించారు. ఈ విధంగా ఒకరి వస్తువులపై మరొకరు సుంకాలు విధించుకుంటూ పోతే ప్రపంచ వ్యాపితంగా మాంద్యం సంభవిస్తుందని డబ్ల్యుటిఓ అధ్యక్షుడు హెచ్చరించారు. ట్రంప్ చర్య అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్రమైన దాడి అని చైనా పేర్కొంది. చైనా తమ దేశం నుండి టెక్నాలజీని తస్కరి స్తోందని ట్రంప్ మార్చి నెల చివరిలో ఆరోపించారు. చైనా దానిపై తీవ్రంగా స్పందించింది. అమెరికా వాణిజ్య యుద్ధం ప్రారంభిస్తే మేము "చివరివరకు పోరాడతాం.. అన్ని రకాల చర్యలు తీసుకుంటాం" అని పేర్కొంది. "ఇటువంటి దుస్సాహసానికి పాల్పడవద్దని మేము అమెరికాను కోరుతున్నాం...అదే జరిగితే చివరికి దానివల్ల నష్టపోయేది అమెరికానే'' అని అమెరికాలో చైనా రాయబార కార్యాలయం పేర్కొంది.

ఏప్రిల్ 2న చైనా ప్రతీకార చర్యలు ప్రకటించింది. అమెరికా నుండి దిగుమతి అయ్యే పళ్లు, కాయలు, మద్యం, ఉక్కు గొట్టాలతో సహా 120 అమెరికా వస్తువులపై 15 శాతం సుంకాలు విధించింది. అమెరికా పంది మాంసం, రిసైకిల్డ్ అల్యూమినియంపై 25 సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది.

మరునాడు చైనాకు చెందిన 1,300 వస్తువులపై 25 శాతం చొప్పున మొత్తం 3,50,000 కోట్ల రూపాయల సుంకాలను అమెరికా వాణిజ్య శాఖ విధించింది. దెబ్బకుదెబ్బ అంటూ అంతే విలువ మేరకు అమెరికా వస్తువులపై చైనా సుంకాలు విధించింది.

ఏప్రిల్ 16న చైనా టెక్నాలజీ కంపెనీ అమెరికాకు చెందిన కంపెనీ విభాగాలను కొనుగోలు చేయకుండా ట్రంప్ ప్రభుత్వం 7 ఏళ్లు నిషేధం విధించింది. దీనికి ప్రతీకారంగా అమెరికా నుండి దిగుమతయ్యే జొన్నలపై చైనా 179 శాతం సుంకం విధించింది.

ఈలోగా ఇయు, కెనడా, మెక్సికోల నుండి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియంపై సుంకాల విధించే తేదీని ట్రంప్ ప్రభుత్వం జూన్ 1 వరకు పొడిగిస్తూ ప్రకటించింది. ఈ సుంకాలపై అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్‌లతో అమెరికా విడిగా ఒప్పందం చేసుకుంది. అమెరికా సుంకాల వల్ల తమ వస్తువుల ఎగుమతులు దెబ్బతింటాయని రష్యా, జపాన్ డబ్ల్యుటిఓకు ఫిర్యాదు

"శిఖరాగ్ర సభ చివరి రోజు ట్రంప్‌ను ఇతర దేశాల నేతలు చుట్టుముట్టడమే కాకుండా జర్మన్ చాన్సలర్ ఎంజెలా మెర్కెల్ ట్రంప్ టేబుల్ పై వాలి ఆయనతో తీవ్రంగా వాదిస్తున్నట్లున్న ఫోటో ప్రపంచ మీడియాలో ప్రముఖంగా ప్రచురించబడింది. ఈ దృశ్యమే సామ్రాజ్యవాద ప్రపంచంలో ట్రంప్ ఎంతగా ఒంటరి పాటయ్యాడో తెలియజేస్తోంది."

చేశాయి. భారతదేశం కూడా ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపుకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్లు డబ్ల్యుటిఓ మే 23న తెలిపింది.

అమెరికా గనక తమ సరుకులపై సంకాలు విధిస్తే తాను కూడా ప్రతీకారంగా అమెరికా వస్తువులపై సుంకాలు విధిస్తానని కెనడా ప్రకటించింది. అమెరికా చర్యకు ప్రతీకారంగా మెక్సికో జూన్ 5న అమెరికా నుండి దిగుమతయ్యే ఉక్కు, పందిమాంసం, చికెన్ ఇతర సరుకులపై భారీగా సంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది.

జులై 15న అమెరికా వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం చైనా నుండి దిగుమతయ్యే వస్తువులపై మరో రూ. 2,30,000 కోట్ల సుంకాలు విధించింది. దీనికి ప్రతీకారంగా అమెరికాకు చెందిన 659 రకాల వస్తువులపై రూ. 3,50,000 కోట్ల సుంకాలు విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. మరో 14 లక్షల కోట్ల రూపాయల విలువైన చైనా వస్తువులపై 10 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదించారు.

భారతదేశం కూడా ట్రంప్ వాణిజ్య యుద్ధం వల్ల తనకు జరిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు అమెరికా నుండి దిగుమతయ్యే ఆల్మాండ్‌ల పైనా, ఇతర వస్తువులపైనా దిగుమతి సుంకాలు పెంచింది. మరో 29 అమెరికా వస్తువులపై అదనపు దిగుమతి సుంకాలు ప్రకటించింది.

జూన్ 22వ తేదీన ట్రంప్ తన అస్త్రాన్ని ప్రత్యేకంగా ఐరోపా యూనియన్ మీదికి ఎక్కుపెట్టారు. ఇయు దేశాల్లో అసెంబుల్ అయ్యే కార్లపై 20 శాతం, ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తానని ఆయన ప్రకటించారు. దీనిపై ఇయు తీవ్రంగా స్పందించి, ప్రతీకార చర్యలకు సిద్ధపడింది.

**కుప్పకూలిన జి7 శిఖరాగ్ర సభ**

ట్రంప్ ప్రారంభించిన వాణిజ్యయుద్ధం వల్ల మొత్తం ప్రపంచ వాణిజ్య వ్యవస్థ కుప్పకూలుతుందన్న భయాలు ఏర్పడ్డాయి. అనేక దేశాల స్టాక్ మార్కెట్లు కంపనలకు గురయ్యాయి. అనేక కంపెనీలు నష్టాల పద్దులు ప్రకటించాయి. ఉద్యోగితకు ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కెనడాకు చెందిన క్విబెక్ రాష్ట్రంలోని చార్లెవోక్స్‌లో జరిగిన జి7 దేశాల వాణిజ్య మంత్రుల సమావేశం, అనంతరం జరిగిన శిఖరాగ్ర సభ అంతర్గత తగాదాలతో కుప్పకూలిపోయింది. సామ్రాజ్యవాద దేశాలతో 1975లో ఏర్పడిన జి7 తీవ్రమైన కలహాలతో ఉమ్మడి ప్రకటన కూడా చేయకుండా ముగియడం ఇదే ప్రథమం. శిఖరాగ్ర సభ చివరి రోజు ట్రంప్‌ను ఇతర దేశాల నేతలు చుట్టుముట్టడమే కాకుండా జర్మన్ చాన్సలర్ ఎంజెలా మెర్కెల్ ట్రంప్ టేబుల్ పై వాలి ఆయనతో తీవ్రంగా వాదిస్తున్నట్లున్న ఫోటో ప్రపంచ మీడియాలో ప్రముఖంగా ప్రచురించబడింది. ఈ దృశ్యమే సామ్రాజ్యవాద ప్రపంచంలో ట్రంప్ ఎంతగా ఒంటరి పాటయ్యాడో తెలియజేస్తోంది.

ఈ సభకు ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మాట్లాడుతూ అవసరమైతే అమెరికా లేకుండా "6 దేశాల తుది ప్రకటన" విడుదల చేద్దాం అని ప్రకటించారు. ట్రంప్ వాణిజ్య రక్షణ విధానాలను, ఇయు, కెనడా, మెక్సికో వస్తువులపై విధించిన సుంకాలను మిగిలిన దేశాల నేతలు తీవ్రంగా ఖండించారు. అయితే సభ చివరిలో ఒక రాజీ ప్రకటన విడుదల చేసింది. అందులో ఒకవైపు వాణిజ్య రక్షణ విధానాలను ఖండిస్తూనే మరోవైపు అమెరికాను సంతృప్తి పరచడం కోసం డబ్ల్యుటిఓ నిబంధనలను కూడా విమర్శించింది. ఈ సంయుక్త ప్రకటనపై ట్రంప్ కూడా సంతకాలు చేయాల్సి ఉంది. కానీ శిఖరాగ్ర సభ తరువాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడూ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహోదగ్రుడైన ట్రంప్ ప్రకటనపై సంతకాలు చేయకుండానే సింగపూర్ బయలు దేరి వెళ్లిపోయారు. (అక్కడ ఉత్తర కొరియా నేత కిమ్ ఇల్ ఉన్‌తో ఆయన సమావేశమయ్యారు.) పత్రికా గోష్టిలో ట్రూడూ అమెరికా వాణిజ్య రక్షణ విధానాలను ఖండించడం, అమెరికా వస్తువులపై కెనడా రూ. 1.12 లక్షల కోట్ల దిగుమతి సుంకాలు విధించి తీరుతుందని ప్రకటించడం ట్రంప్‌కు కోపం తెప్పించింది. "ఇతర దేశాలు అమెరికా వస్తువులపై సుంకాలు విధించానికి అనుమతించే ప్రసక్తే లేదు" అని ట్రంప్ అహంకారంగా పేర్కొన్నారు.

**యుద్ధ నాదాలు రాజీ యత్నాలు**

ఒక వైపు అమెరికాకూ ఇతర దేశాలకూ మధ్య చర్యలు, ప్రతీకార చర్యలతో వాణిజ్య యుద్ధం సాగుతుండగానే మరోవైపు రాజీ యత్నాలు కూడా సాగుతున్నాయి. ముఖ్యంగా ట్రంప్ వాణిజ్య యుద్ధం వల్ల ఇతర దేశాలతో పాటు అమెరికా కంపెనీలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోతుందని ఆ దేశంలోని మీడియా, రాజకీయ నాయకులు, వాణిజ్య సంస్థలు ఆందోళన ప్రారంభించాయి. చైనా నుండి దిగుమతులు ఆగిపోతే అమెరికాలో వస్తువుల ధరలు పెరగడమే కాదు వాణిజ్యం కూడా దెబ్బతింటుంది. అమెరికా పోర్టుల్లో అధికభాగం కార్యకలాపాలు తగ్గిపోతాయి. పరిశ్రమలకు మూతపడతాయి. ఫలితంగా అమెరికాలో లక్షలాది ఉద్యోగాలకు ఎసరు వస్తుందని అనేక మంది నిపుణులు చెబుతున్నారు. ఒక్క అమెరికా మీదనే కాదు చైనా, ఇయు, భారత్‌తో సహా అనేక దేశాలపై దీని ప్రభావం ఉంటుంది. అమెరికా ప్రారంభించిన వాణిజ్య యుద్ధం ప్రపంచాన్ని మాంద్యంలోకి నెట్టే ప్రమాదం ఉందని డబ్ల్యుటివో అధినేత హెచ్చరించారు. చైనాపై ట్రంప్ వాణిజ్యయుద్ధంలో అమెరికా, ఐరోపాకు చెందిన అనేక చిన్న, మధ్య తరహా కంపెనీలు బాగా నష్టపోతాయని భయాలు వ్యక్తం అవుతున్నాయి. "అమెరికాకు, ఇతర దేశాలకూ మధ్య వాణిజ్య యుద్ధం వల్ల వ్యాపార విశ్వాసం సన్నగిల్లుతుంది, ప్రపంచ ఆర్థికోత్పత్తి తగ్గిపోతుంది" అని ఆస్ట్రేలియా పారిశ్రామిక విభాగానికి చెందిన "ఇన్నొవేషన్ అండ్ సైన్స్" అనే సంస్థ పేర్కొంది. ఈ రిపోర్టును ఆ దేశ వాణిజ్య మంత్రి స్టీవెన్ సియోబో సమర్థిస్తూ "పెరుగుతున్న వాణిజ్య ఘర్షణలు ప్రపంచాభివృద్ధికి నష్టం చేస్తాయి, ఎందుకంటే ప్రపంచాభివృద్ధికీ, ప్రపంచా వాణిజ్యానికీ మధ్య సంబంధం ఉంది" అన్నారు.

అమెరికా అధ్యక్షుని వాణిజ్య యుద్ధం వల్ల అమెరికా నుండి చైనాకు సోయాబీన్, జొన్న దిగుమతులు పడిపోవడంతో రైతాంగం దెబ్బతింటోంది. ఉక్కుపై సుంకాల వల్ల అమెరికాలోని అనేక ఉక్కు ఫ్యాక్టరీల్లో ఉత్పత్తులు దెబ్బతిని కార్మికులకు ఉపాధి పోతోంది. అమెరికాలో మధ్య తరహా, చిన్న వాణిజ్య వేత్తలు చాలా

వరకు ఈ వాణిజ్య ఘర్షణలను వ్యతిరేకిస్తున్నారు. అమెరికాలో 900 సంస్థలు సభ్యత్వం కలిగిన పరికరాల ఉత్పత్తి దారుల సంఘం ఇప్పటికే ట్రంప్ వాణిజ్య యుద్ధానికి వ్యతిరేకంగా అడ్వర్టయిజ్‌మెంట్ క్యాంపెయిన్ ప్రారంభించింది. దేశంలో ముడి సరుకుల ధరలు పెరగడం వల్ల అమెరికా కంపెనీలు ఇతర దేశాల కంపెనీలతో పోటీ పడడం కష్టమని వారు భయాలు వ్యక్తం చేస్తున్నారు. కార్లపై, ముఖ్యంగా కార్ల విడి భాగాలపై సుంకాల వల్ల ప్రపంచ సరఫరా వ్యవస్థ దెబ్బతింటుందని కార్ల కంపెనీలు భయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో ఫోర్డ్, జనరల్ మోటార్స్, ఫియట్ కంపెనీలు తమ లాభాల అంచనాలు తగ్గించుకుంటూ రిపోర్టులు ప్రకటించాయి.

అలాగే స్వేచ్ఛా వాణిజ్యాన్ని కోరుకునే రైతుల బృందం ఒకటి చైనా తమ వస్తువులపై విధించే ప్రతీకార సుంకాల వల్ల తమకు ఏటా రూ. 3,500 కోట్ల నష్ట వాటిల్లు తుందని, కాలిఫోర్నియా, ఐయోవా, మిస్సోరీ, ఉత్తర కరోలినా రాష్ట్రాల్లో రైతాంగం బాగా దెబ్బ తింటుందని ప్రకటించింది.

దేశ విదేశాల నుండి వస్తున్న విమర్శల వల్లనైతేనేమి, లేక వ్యూహాత్మక నిర్ణయాల వల్లనైతేనేమి ట్రంప్ ప్రభుత్వం ఇయు, కెనడా వంటి దేశాలతో కొంత వరకు రాజీ బేరాలు కుదుర్చుకోడానికి ముందుకొచ్చింది. ఇయు కార్లపై భారీగా సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటిం చిన వెంటనే తాము ప్రతీకారంగా రూ.21 లక్షల కోట్ల మేరకు అమెరికా వస్తువులపై సుంకాలు విధిస్తామని ఇయు ప్రకటించింది. దాంతో ట్రంప్ ప్రభుత్వం ఇయుతో మంత నాలకు దిగింది. జులై 25వ తేదీన ట్రంప్‌కూ యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు జీన్-క్లాడ్ జుంకెర్‌కూ మధ్య వాషింగ్టన్‌లో ఒక ఒప్పందం కుదిరింది. ఇందులో ప్రధానంగా తన దేశం లోని సోయాబీన్ రైతులను కాపాడుకునేందుకు ట్రంప్ ప్రయత్నించాడు. చైనాకు సోయాబీన్ ఎగుమతులు తగ్గిపోయిన మేరకు ఇయు తమ దేశం నుండి వాటిని కొనేందుకు ఒప్పందం కుదిరింది. దానికి మారుగా ఇయు కార్లపై 20 నుండి 25 శాతం సుంకాలు విధిస్తామన్న ట్రంప్ నిర్ణయాన్ని సస్పెండ్ చేశారు. ఉక్కు, అల్యూమినియం సుంకాలపై తదుపరి చర్చలు జరపాలని నిర్ణయించారు. అయితే చైనాపై విధించిన సుంకాలను మాత్రం తగ్గించే ప్రసక్తే లేదని అమెరికా వాణిజ్య మంత్రి కరాఖండిగా చెప్పారు. మొత్తం మీద చూసినప్పుడు ట్రంప్ ప్రభుత్వం ఇయు, ఇతర సామ్రాజ్యవాద మిత్ర దేశాలతో కొంత మేరకు రాజీపడి తన యుద్ధాన్ని చైనాపై ప్రధానంగా ఎక్కుపెట్టడానికి ప్రయత్ని స్తున్నదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ తాత్కాలిక రాజీలు కూడా వాణిజ్య యుద్ధాన్ని పూర్తిగా అంతం చేశాయని చెప్పలేం. ఎందుకంటే ట్రంప్ ప్రకటించిన సుం కాలను పూర్తిగా రద్దు చేయలేదు. కొంతకాలం వాయిదా వేశారంతే.

"దేశ విదేశాల నుండి వస్తున్న విమర్శల వల్లనైతేనేమి, లేక వ్యూహాత్మక నిర్ణయాల వల్లనైతేనేమి ట్రంప్ ప్రభుత్వం ఇయు, కెనడా వంటి దేశాలతో కొంత వరకు రాజీ బేరాలు కుదుర్చుకోడానికి ముందుకొచ్చింది. ఇయు కార్లపై భారీగా సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటిం చిన వెంటనే తాము ప్రతీకారంగా రూ.21 లక్షల కోట్ల మేరకు అమెరికా వస్తువులపై సుంకాలు విధిస్తామని ఇయు ప్రకటించింది."



జి-7 సమావేశాల సందర్భంగా ట్రంప్‌ను నిలదీస్తున్న జి7 దేశాల అధినేతలు

### నయా-ఉదారవాద ప్రపంచ వ్యవస్థ బద్దలవుతుందా?

అమెరికా ప్రారంభించి, ప్రపంచ వ్యాపితమవుతున్న ఈ వాణిజ్య యుద్ధాల్లో ఒక ముఖ్యమైన అంశం వాణిజ్య ప్రకటనలకు సైనిక నాదాలు తోడు కావడం. ట్రంప్ తన వాణిజ్య సుంకాల విధింపుకు "జాతీయ భద్రత" ప్రధాన కారణంగా చూపించాడు. 1962 వాణిజ్య విస్తర చట్టంలోని 232వ అధికరణ ప్రకారం "జాతీయ భద్రత'' కారణంతో వాణిజ్య సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడం గమనించదగ్గ విషయం. అంటే అమెరికా భద్రతకోసం సైనిక యుద్ధాలతో పాటు వాణిజ్య యుద్ధాలకు కూడా దిగడానికి ట్రంప్ ప్రభుత్వం సిద్ధ మవుతోంది.

ట్రంప్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడిన ఐరోపా దేశాధి నేతలు కూడా వాణిజ్య ప్రకటనలకు సైనిక భాషను జోడించారు. కెనడాలో జి7 శిఖరాగ్ర సభ కుప్ప కూలిపోయాక జర్మన్ విదేశాంగ మంత్రి హీకో మాస్ మాట్లాడుతూ "యూరోపియన్ శక్తులన్నీ తమ ప్రయోజనాలను మరింత సమర్ధవంతంగా రక్షించుకోడానికి ఐక్యంగా ప్రతీకార చర్యలకు దిగాలి" అన్నాడు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మాట్లాడుతూ ట్రంప్ నిర్ణయం "న్యాయ విరుద్ధమైనదే కాదు అనేక విధానాల తప్పు. ఆర్థిక జాతీయవాదం యుద్ధా నికి దారితీస్తుంది. 1930వ దశకంలో జరి గింది ఇదే" అన్నాడు.

వాస్తవానికి 1930లో సంభవించిన మహా ఆర్థిక సంక్షోభం వాణిజ్య యుద్ధాలకూ, తదుపరి రెండవ ప్రపంచ యుద్ధానికీ దారితీసింది. ఇప్పుడు కూడా అటువంటి పరిస్థితులు దాపురిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు, మీడియా వ్యాఖ్యానిస్తున్నాయి. కెనడాలో జి7 శిఖరాగ్రసభ సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు "సంయుక్త ఐరోపా రక్షణ సైన్యాన్ని నిర్మించాలి" అని ప్రతిపాదించగా దానికి జర్మన్ ఛాన్సలర్ మద్దతు పలికారు. సంయుక్త ఐరోపా రక్షణ సైన్యంలో బ్రిటన్‌ను చేర్చుకోవాలి కాని అది నాటో (అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి)తో సంబంధం లేకుండా ఉండాలి అని మాక్రాన్ ప్రతిపాదించారు.

జర్మనీ అధినేత మెర్కెల్ ఫ్రెంచ్ అధ్యక్షుని ప్రతిపాదనకు మద్దతిస్తూ "ఐరోపా వాసులుగా మనం మన భవిష్యత్తును మన చేతుల్లోకి

(మిగతా 33వ పేజీలో)

విశ్లేషణ

# జమిలి ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకం

**జె జగదీష్**



రచయిత
ప్రజాశక్తి న్యూఢిల్లీ ప్రతినిధి

దేశంలో పార్లమెంట్, అన్ని రాష్ట్ర శాసన సభలకు ఏకకాలంలో (జమిలి)ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదనలపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఈ చర్చ ఈ నాటిది కాదు. గతంలో కూడా జమిలి ఎన్నికలపై చర్చ జరిగింది. జమిలి ఎన్నికలు కూడా భారత దేశానికి కొత్తేమీ కాదు. దేశంలో ఏకకాల ఎన్నికలు జరిగిన చరిత్ర ఉంది. అయితే మారిన పరిస్థితుల్లో దేశంలో ప్రస్తుతం లోక్‌సభకు, రాష్ట్ర శాసన సభలకు వేర్వేరుగా జరిగే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నది. బిజెపి చేసిన జమిలి ఎన్నికల ప్రతిపాదనకు లభించిన మద్దతు కంటే, వ్యతిరేకతే ఎక్కువగా ఉంది. కేంద్రంలో మోడీ గద్దెనెక్కిన తరువాత “ఒకే దేశం-ఒకే ఓటు, ఒకే దేశం-ఒకే పన్ను, ఒకే దేశం-ఒకే ఎన్నిక” వంటి నినాదాలు తీసుకొచ్చారు. ఒకే దేశం-ఒకే పన్నులో భాగంగానే భారత ఆర్థిక వ్యవస్థలోకి ఒక కొత్త పన్నుల వ్యవస్థ(జీఎస్టీ)ను తీసుకొచ్చారు. అదేదో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన దినంగా జీఎస్టీ ప్రారంభ కార్యక్రమంతో అర్ధరాత్రి పార్లమెంట్‌లో హడావుడి చేశారు. 2018 జూలై 1 నాటికి జీఎస్టీ అమలులోకి వచ్చి ఏడాది గడిచింది. కానీ అనుకున్న లక్ష్యాలను జీఎస్టీ చేరుకోకపోగా పన్నుల వ్యవస్థలో గందరగోళంతో దేశంలోని ప్రజలు ఇబ్బందులు పాలయ్యారు. ఒక రకంగా చెప్పాలంటే జీఎస్టీ ఆర్థిక తిరోగమనాన్ని తెలిపింది. జీఎస్టీ వైఫల్యం చెందిందని స్వయానా బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు సుబ్రమణ్యస్వామి తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి పకడ్బందీ ప్రణాళిక లేకపోవడమే జీఎస్టీ వైఫల్యానికి కారణం. ఏదో కొత్త అంశాన్ని తీసుకొచ్చి ఆర్భాటంగా ప్రచారం చేసుకునేందుకే ముందు చూపు లేకుండా, మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా ఇలాంటి చర్యలను మోడీ సర్కార్ ఏకపక్షంగా ముందుకు తెస్తున్నది. అందులో భాగంగానే నోట్ల రద్దు, క్లీన్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ ఇండియా వంటి కార్యక్రమాలను భవిష్యత్ ఆలోచన లేకుండా దేశంలో అమలు చేయడం, వాటి నిర్వహణ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే తప్ప వాటి లక్ష్యాలను మాత్రం సాధించలేదు. ఆయా కార్యక్రమాలు ప్రకటించినప్పుడు ప్రజల మనోభావాలను కూడా ఉపయోగించుకోవటం కోసం ప్రజలపై దేశభక్తి, జాతీయత అస్త్రం విసిరారు. వాటి ఫలితాలు మాత్రం శూన్యం. వాటిని వ్యతిరేకించిన ప్రతిపక్షాలను దేశ ద్రోహ పార్టీలని ముద్రవేశారు. కొన్ని సందర్భాల్లో రాజ్యాంగాన్ని కూడా పక్కకు నెట్టేసి తమ నిర్ణయాలను ఏకపక్షంగా అమలు చేశారు. చివరికి ఏమైంది? ప్రభుత్వం చెప్పే కల్లబల్లి కబుర్లు రుజువుకాలేదు. ప్రస్తుతం మోడీ సర్కార్ ప్రతిపాదిస్తోన్న జమిలి ఎన్నికల అంశం కూడా సరిగ్గా అలాంటిదే. ముందుచూపు లేకుండా, రాజ్యాంగాన్ని విస్మరించి, ఎన్నికల చరిత్రను తెలుసుకోకుండా జమిలి ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం యోచన చేస్తోంది. తామనుకున్న నిర్ణయాన్ని అమలు చేసుకునేందుకు తూతూ మంత్రపు అభిప్రాయ సేకరణ చేస్తోంది. రాజ్యాంగాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా ఇలాంటి దుర్మార్గానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది.

**భారత దేశంలో జమిలి ఎన్నికలు**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి సార్వత్రిక (లోక్‌సభ) ఎన్నికలు,, రాష్ట్రాల శాసనసభలకు 1951-52లో ఏకకాలంలోనే జరిగాయి. 1951-52 మధ్య పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన సాగింది. 1952లో పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మరోవైపు ట్రావెన్‌కోర్ కొచ్చిన్ ఉన్న ప్రాంతం 1956 నవంబర్ 1న కేరళ రాష్ట్రంగా ఆవిర్భవించింది. అప్పటికే కేరళలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ చీలిపోవడంతో ఆ ప్రభుత్వం 1956లో పడిపోయింది. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికలతో పాటు కేరళ అసెంబ్లీకి ఎన్నికలు జరగ్గా ఆ ఎన్నికల్లో దేశంలోనే తొలిసారి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 1959లో కేంద్రంలోని అప్పటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వం 356 అధికరణను ప్రయోగించి కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని మొగ్గలోనే తుంచేసింది. ఆ మరుచటి ఏడాదే అక్కడ మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. 1962లో మూడో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అంతకు ముందేడాది 1961లో ఒరిస్సాలో ప్రభుత్వం కుప్పకూలి అక్కడ అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. అయితే ప్రస్తుతం ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలతో పాటే జరుగుతున్నాయి. 1951 మొదటి లోక్‌సభ నుంచి 1957(రెండో లోక్‌సభ), 1962(మూడో లోక్‌సభ), 1967 నాలుగో లోక్‌సభ ఎన్నికల వరకు ఏకకాల ఎన్నికలు జరిగాయి. ఈ కాలంలో కేంద్రంలోనూ, అత్యధిక రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 1951, 1957, 1962 మొదటి మూడు లోక్‌సభలు ఐదేళ్ల పాటు పూర్తికాలం పాలన సాగించాయి. 1967 తరువాత తరచూ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పడిపోవడం, ఎన్నికలు రావడం ఒక ధోరణిగా మారింది. 1968లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1969లో మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు అర్థాంతరంగా రద్దుకావడంతో అవి లోక్‌సభ ఎన్నికలతో సంబంధం లేకుండా జరిగాయి. 1969లో కాంగ్రెస్‌లో వచ్చిన చీలిక వల్ల దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనం అయ్యాయి. 1970లో నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ లోక్‌సభను రద్దు చేయడంతో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. 1971లో లోక్‌సభకు ఎన్నికలు జరగడంతో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగా వేరైపోయాయి. 1975లో ఇందిరా గాంధీ 352వ అధికరణను ప్రయోగించి అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ)ని

విధించి లోక్‌సభ గడువును ఏడాది పొడిగించింది. 1977లో అప్పటి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఓడించి జనతా పార్టీ నేతృత్వంలో మొరార్జీ దేశాయి ప్రధాన మంత్రిగా తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. ఆ ప్రభుత్వం కూడా మధ్యలోనే పడిపోయింది. మొరార్జీ దేశాయి, విపి సింగ్, హెచ్‌డి దేవగౌడ ప్రభుత్వాలు పూర్తికాలం పాలించకుండానే మధ్యలోనే కూలిపోయాయి.

**"లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ముందుకు జరపాలి. మరికొన్ని రాష్ట్రాల ఎన్నికలను వెనక్కి జరపాలి. అలా చేయడం వల్ల భారత రాజ్యాంగం సూచిస్తున్న ఐదేళ్ల అసెంబ్లీల కాల పరిమితి కొన్ని రాష్ట్రాల్లో పెరుగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో తగ్గుతుంది. అది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది."**

దేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలుండగా ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలతోనే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, ఒరిస్సా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. మిగతా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వివిధ సంవత్సరాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2014 సాధారణ ఎన్నికలు జరిగిన తరువాత సెప్టెంబర్–అక్టోబర్‌లో మహారాష్ట్ర, హర్యానా, అక్టోబర్–డిసెంబర్‌లో జమ్ముకాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరిగాయి. 2015లో బీహార్, ఢిల్లీ, 2016 తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం ఎన్నికలు జరిగాయి. 2017లో పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. 2018 ఫిబ్రవరిలో త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలకూ, మేలో కర్ణాటక, మిజోరం రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. 2018 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2019లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ రకంగా లోక్‌సభ ఎన్నికలకు, రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ముందుకు జరపాలి. మరికొన్ని రాష్ట్రాల ఎన్నికలను వెనక్కి జరపాలి. అలా చేయడం వల్ల భారత రాజ్యాంగం సూచిస్తున్న ఐదేళ్ల అసెంబ్లీల కాల పరిమితి కొన్ని రాష్ట్రాల్లో పెరుగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో తగ్గుతుంది. అది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది. లోక్‌సభ, శాసనసభల పదవీకాలన్ని పొడిగించేందుకు చేసే ఏ ప్రయత్నమైనా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైంది. జమిలి ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది.

**ఏకకాల ఎన్నికలు–సమస్యలు**

ఏకకాల ఎన్నికల విధానం కొనసాగాలంటే లోక్‌సభగానీ, రాష్ట్ర అసెంబ్లీలుగానీ నిర్దిష్ట కాల పరిమితిలోగా రద్దు కాకుండా చూసుకోవాలి. అందుకు అనువుగా రాజ్యాంగంలో సవరణలు తీసుకురావాలి. కాల పరిమితిలోగా సభ రద్దు కాకూడదంటే అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించకూడదు. అది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. అనుమతిస్తే ప్రభుత్వం కూలిపోవచ్చు. అప్పటి నుంచి మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు రాష్ట్రపతి పాలన విధించాలి. లోక్‌సభ అనివార్య కారణాలతో రద్దు అయినా, పదవీకాలం పొడిగింపు అసాధ్యమైనా దేశ పాలనా బాధ్యతలు రాష్ట్రపతి చేతుల్లోకి వెళ్తాయి. తద్వారా దేశంలో అధ్యక్ష పాలనను దొడ్డిదారిన ప్రవేశపెట్టినట్లు అవుతుంది. ఎన్నికలు జరిగిన రెండేళ్లలోపే ప్రభుత్వం పడిపోతే, అందుకు నిర్దిష్టమైన ప్రత్యామ్నాయ చర్యలు లేవు. ఏకకాల ఎన్నికలు అమలైతే జాతీయ సమస్యలు, విధానాలే ఎక్కువగా ప్రచారంలోకి వస్తాయి. రాష్ట్ర లేదా ప్రాంతీయ సమస్యలకు అంత ప్రాధాన్యత ఉండదు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం.

ఏకకాల ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల నిర్వహణ ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధి దూసుకుపోతుందని కేంద్ర ప్రభుత్వ వాదన. ఈ రెండు వాదనల్లో పస లేదు. ఎందుకంటే దేశంలో ఎన్నికల నిర్వహణకు ఐదేళ్లకు రూ. 8 వేల కోట్లు నిర్వహణ వ్యయం అవుతుంది. దేశంలో బడా కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఆరు లక్షల కోట్లు కాగా, దేశంలో బ్యాంకులకు ఎనిమిది లక్షల కోట్లు మొండి బకాయిలున్నాయి. ఇది ఖర్చు కాదా? ఇది నిజమైన ఖర్చు. వీటితో ఐదవందల ఏళ్ల వరకు ఎన్నికలు జరపొచ్చు. అభివృద్ధి దెబ్బతింటుందని చెప్పడం అబద్ధం. ఎందుకంటే రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు అక్కడకెందుకెళ్లాలి. ఆ రాష్ట్రంలో ఆయా పార్టీల నేతలు సరిపోరా? అభివృద్ధికి, ఎన్నికలకు సంబంధమెక్కడ ఉంది. ఎన్నికల కోడ్ వర్తిస్తుంది కనుక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతాయనే వాదన సరైనది కాదు. ఎందుకంటే అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవు, ఎన్నికల తాయిలాలు ఆగిపోతాయి. ఓటర్లను మభ్య పెట్టేందుకు జరిగే కార్యక్రమానికి భంగం వాటిల్లుతుంది. కనుక జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపేవారు చెప్పే మాటల్లో వాస్తవం లేదు.

**ఏకపార్టీ పాలన కోసం బిజెపి, ఆరెస్సెస్ కుట్ర**

బిజెపి, ఆరెస్సెస్‌లు జమిలి ఎన్నికలు తీసుకొచ్చి దేశంలో ఏకపార్టీ పాలనకు కుట్ర పన్నుతున్నాయి. ఆరెస్సెస్ రాజకీయ ప్రాజెక్టే ఏక పార్టీ పాలన. అది కూడా బిజెపి చెప్పుచేతుల్లోనే దేశం ఉండాలి. అందుకనే బిజెపి విధానం కూడా ఆరెస్సెస్ రాజకీయ ప్రాజెక్టుకు అనుగుణంగానే ఉంది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తన విధానాన్ని అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నది. 1. లోక్‌సభకు, రాష్ట్ర అసెంబ్లీలకు నిర్దిష్ట పదవీ కాలం ఉండాలి. మధ్యలో ప్రభుత్వాలు రద్దు కాకూడదనేది బిజెపి విధానం. భారత రాజ్యాంగ నిబంధనలు ఇటు లోక్‌సభకు కానీ, అటు రాష్ట్రాల శాసన సభలకు కానీ నిర్దిష్ట కాల వ్యవధిని నిర్ణయించలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1) ప్రకారం ఈ సభల పదవీ కాలం ఐదేళ్లు లేదా రద్దు అయ్యే వరకు ఉంటుంది. కానీ నిర్దిష్ట పదవీ కాలమంటూ ఏమీ లేదు. 2. అధ్యక్ష తరహా పాలన ఉండాలి. 3. రాజ్యాంగాన్ని పునఃరచించాలి. 4. లౌకిక వాదమనే పదాన్ని రాజ్యాంగం నుంచి తొలగించాలి. 5. జమిలి ఎన్నికలు. దేశంలో పార్లమెంట్ నుంచి గ్రామ పంచాయతీ వరకు ఒకే ఎన్నికలు ఉండాలని ఆరెస్సెస్ విధానం. దాంతో దేశాన్ని ఏకచక్రాధిపత్యంలోకి(ఆరెస్సెస్ గుప్పిట్లోకి) తీసుకొచ్చేందుకు, బహుళ పక్షాల స్థానంలో ఏకపార్టీ వ్యవస్థ ఏర్పాటుకు, దేశంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఏకపార్టీ పాలనకు ఈ అంశాలు అవకాశం కల్పిస్తాయి. భారత రాజ్యాంగానికి వన్నె తెచ్చే బహుళత్వంతో కూడిన భారత రాజకీయ వ్యవస్థను విచ్ఛిన్నం చేసే బిజెపి, ఆరెస్సెస్‌ల రాజకీయ ప్రాజెక్టులోని భాగమే "జమిలి ఎన్నికలు" ప్రతిపాదన.

> “అందుకనే ఆనాడే సర్కారియా కమిషన్ కూడా కేంద్ర, రాష్ట్రాల హక్కులు గురించి స్పష్టంగా చెప్పింది. ఏకకాల ఎన్నికల ప్రక్రియ రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ లక్ష్యాలను కూడా నీరుగార్చుతుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ప్రజా ప్రతినిధులు, చట్ట సభల కాల వ్యవధికి సంబం ధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(2), 172(1)ను సవరించాల్సి ఉంది.”



జమిలి ఎన్నికలపై పార్లమెంట్‌లో చర్చ

**జమిలి ఎన్నికల ప్రతిపాదన**

దేశంలో జమిలి ఎన్నికల ప్రతిపాదన 1983లో ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సూచన కూడా చేసింది. జమిలి ఎన్నికల నిర్వహణపై బిజెపి సీనియర్ నేత ఎల్ కె అద్వానీ ఉప ప్రధానిగా ఉన్నప్పుడు ఆరెస్సెస్ సూచన మేరకు ఈ అంశాన్ని లేవనెత్తారు. ఆ తరువాత 2012లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి లేఖ కూడా రాశారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా జమిలి ఎన్నికల అంశాన్ని పేర్కొంది. ఆ తరువాత 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ దీనిపై చట్టసభల్లో అధికారిక చర్చను లేవదీసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు సందర్భాల్లో వివిధ వేదికలపై జమిలి ఎన్నికల అంశాన్ని మాట్లాడారు. అంతేకాదు ప్రధాని మరో అంశాన్ని కూడా ప్రస్తావించారు. దేశంలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, స్థానిక సంస్థల (పంచాయతీ రాజ్, మున్సిపాల్)ఎన్నికలు కూడా ఒకేసారి జరగాలని పేర్కొన్నారు. 2015లో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై 79వ నివేదిక పార్లమెంట్‌కు సమర్పించింది. జమిలి ఎన్నికలపై నీతి ఆయోగ్ 36 పేజీలతో కూడిన రిపోర్టు విడుదల చేసింది. సాధారణ ప్రజల అభిప్రాయాలను కూడా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెబ్ పోర్టల్(ఎంవైజిఓవి) ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్, ఎన్నికల సంఘం జమిలిపై సానుకూల వైఖరిని వెల్లడించాయి. అందుకోసమే ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల్ని నీతి ఆయోగ్, ఎన్నికల సంఘం ప్రతినిధులుగా నియమించింది. గత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గణతంత్ర వేడుకల ప్రసంగంలో జమిలి ఎన్నికల అంశాన్ని లేవనెత్తారు. అయితే ఈ ప్రతిపాదన కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్‌దే. ఆ తరువాత రాష్ట్రపతి అయిన బిజెపి నేత రామ్‌నాథ్ కోవింద్ తొలిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభించేందుకు జరిగిన పార్లమెంట్ ఉభయ సభల ఉమ్మడి సమావేశంలో జమిలి ఎన్నికలపై దేశంలో చర్చ జరగాలని మరోసారి ఈ అంశాన్ని చర్చకు లేవనెత్తారు. ప్రపంచంలో కొన్ని దేశాలు ఆయా దేశాల పరిస్థితుల నేపథ్యంలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నాయి. మెజార్టీ ప్రజాస్వామ్య దేశాలు మాత్రం జమిలికి దూరంగా ఉన్నాయి. చాలా పెద్ద పెద్ద ప్రజాస్వామ్య దేశాలు జమిలిని తిరస్కరించాయి. దక్షిణాఫ్రికా, స్వీడన్, బెల్జియం దేశాల్లో జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి. స్వీడన్, బెల్జియం, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో మన దేశాన్ని పోల్చడం సరికాదు. ఇవి కోటి జనాభా కలిగి ఉన్న దేశాలు. తమిళనాడు జనాభా ఎనిమిది కోట్లు, ఉత్తరప్రదేశ్ జనాభా13 కోట్లు. అంతేకాదు మన దేశంలో చాలా రాష్ట్రాల జనాభాయంత కూడా లేని దేశాలతో పోల్చుకొని జమిలి ఎన్నికలు తీసుకురావడం దారుణం.

**రాజ్యాంగ విరుద్ధం**

జమిలి ఎన్నికల నిర్వహణ భారత దేశంలో సాధ్యం కాదు. ఈ అంశం న్యాయ సంస్కరణలతో పాటు భారత రాజ్యాంగంలో ప్రధాన సవరణలతో ముడిపడి ఉంది. జమిలితో ప్రజాస్వామ్య, సమాఖ్య ప్రాతను ప్రాథమికంగా మార్చుకోవాల్సి వస్తుంది. భారత దేశం “రాష్ట్రాల యూనియన్”. అందుకనే రాజ్యాంగంలో కూడా కేంద్ర ప్రభుత్వమని కాకుండా యూనియన్ గవర్నమెంట్(రాష్ట్రాల యూనియన్) అని నాటి రాజ్యాంగ నిర్మాతలు పేర్కొన్నారు. రాష్ట్రాలు ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రభుత్వాలను కలిగి ఉంటాయి. జమిలి పద్దతితో ఈ హక్కుకు ప్రతికూలత ఏర్పడుతుంది. అందుకనే ఆనాడే సర్కారియా కమిషన్ కూడా కేంద్ర, రాష్ట్రాల హక్కులు గురించి స్పష్టంగా చెప్పింది. ఏకకాల ఎన్నికల ప్రక్రియ రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ లక్ష్యాలను కూడా నీరుగార్చుతుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ప్రజా ప్రతినిధులు, చట్ట సభల కాల వ్యవధికి సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(2), 172(1)ను సవరించాల్సి ఉంది. మెజారిటీ రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకు సంబంధించిన చట్ట సవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(3) ప్రకారం కేంద్ర మంత్రి మండలి ప్రజా ప్రతినిధుల(లోక్‌సభ)సభకు బాధ్యత వహిస్తుంది. ఆర్టికల్ 165(1) ప్రకారం రాష్ట్రాల మంత్రి మండలి శాసన సభకు బాధ్యత వహించాలి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రభుత్వం శాసన సభ, లోక్‌సభ విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు(అవిశ్వాస తీర్మానం ద్వారా లేదా ఆర్థిక బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు అందులో ప్రభుత్వం ఓటమి చెందితే దాని ద్వారా) ప్రభుత్వం అధికారం నుండి తప్పుకోవాల్సి ఉంటుంది. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం లేనప్పుడు సభను రద్దు చేసి మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇది భారత రాజ్యాంగం చెబుతుంది. జమిలి ఎన్నికలలో ఆ అవకాశం లేదు. అందుకనే జమిలి ఎన్నికల భావన రాజ్యాంగ విరుద్ధమైంది. అంతేకాదు

ప్రధాన మంత్రి చెప్పినట్లు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపాల్)ఎన్నికలు ఒకేసారి జరిగితే స్థానిక ఎన్నికలను నిర్వహించే, 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఏర్పడిన రాష్ట్రాల ఎన్నికల కమిషన్(ఎస్‌ఈసి)లు రద్దు అయ్యే ప్రమాదం ఉంది. జమిలి ఎన్నికలపై కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇటీవల న్యాయ కమిషన్‌కు ఇచ్చిన రిపోర్టులో మూడు కీలక ప్రశ్నలేసింది. 1. జమిలితో ఎన్నికల వ్యయం నిజంగానే తగ్గుతుందా? 2. భారత ప్రజాస్వామ్యానికి ఇది విఘాతం కలిగించదా? 3. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నియమావళి అమలులోకి వస్తే, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడదా? అని అభ్యంతరాలు లేవనెత్తింది.

**పార్టీలు.. అభిప్రాయాలు**

జమిలి ఎన్నికలపై దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీల అభిప్రాయాలను పరిశీలించినట్లయితే ఆయా పార్టీల అవగాహనలు స్పష్టం అవుతాయి. మరికొన్ని పార్టీల అవగాహన లేమి కూడా కొట్టచ్చినట్లు కనబడుతుంది. ఆయా పార్టీలకు జాతీయ దృక్పథం లేదని స్పష్టం అవుతుంది. భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతదేశాన్ని మరిచి, విస్మరించి తమ అభిప్రాయాలను వెల్లడించాయి. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమైన జమిలి ఎన్నికలకు తమ రాజకీయ ప్రయోజనాలు సాధనకు మద్దతు పలికాయి. ఒకటి రెండు పార్టీలు వ్యతిరేకించినా, సానుకూలత తెలిపినా కొన్ని షరతులు పెట్టాయి. తమ రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు కాకుండా పూర్తిస్థాయి పదవీకాలం అయిన తరువాత పెట్టుకోమన్నాయి. ఇది రాజనీతిజ్ఞత అనిపించుకోదు. తమ రాజకీయాల కోసం దేశ హితాన్నే తాకట్టు పెట్టే విధంగా ఆయా పార్టీలు వ్యవహరించాయి. ఏకకాల ఎన్నికల ప్రతిపాదన రాజ్యాంగ మౌలిక సూత్రమైన సమాఖ్య భావనను వ్యతిరేకిస్తుందనే విషయాన్ని విస్మరించాయి. జమిలి ఎన్నికలకు కేంద్ర న్యాయ కమిషన్ సానుకూలత తెలుపుతూ ముసాయిదా తయారు చేసేందుకు రాజకీయ పార్టీలు, రాజ్యాంగ నిపుణులు, మేథావులు, ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయించింది. తొలుత కేంద్ర న్యాయ కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ బిఎస్ చౌహాన్ నేతృత్వంలో జమిలి ఎన్నికలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకునేందుకు దేశంలో ఏడు జాతీయ, 59 ప్రాంతీయ పార్టీలను ఆహ్వానించింది. జూలై 7,8,10 తేదిల్లో కేవలం 14 పార్టీలు మాత్రమే న్యాయ కమిషన్‌ను కలిసి, తమ అభిప్రాయాన్ని వెల్లడిం చాయి. సిపిఎం తన అభిప్రాయాన్ని ఆపార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కేంద్ర న్యాయ కమిషన్‌కు రాసిన లేఖలో స్పష్టం చేసింది. మొత్తం 15 పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. ఐదు పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలపగా, పది పార్టీలు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాయి. న్యాయ కమిషన్‌ను కలిసిన పార్టీల్లో టిఆర్ఎస్, శిరోమణి అకాలీ దళ్, అన్నాడిఎంకె, ఎస్పీ, వైసిపి జమిలికి మద్దతు తెలిపాయి. తృణముల్ కాంగ్రెస్, డిఎంకె, జెడిఎస్, ఆప్, టిడిపి, సిపిఐ, ఐయుఎంఎల్, బోడో పీపుల్స్ ఫ్రంట్, గోవా ఫార్వర్డ్ పార్టీ(ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ)లు జమిలి ఎన్నికలను వ్యతిరేకించాయి. 2015లోనే కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీలు పార్లమెంట్ స్టాండింగ్ కమిటి ముందు జమిలి ఎన్నికలను వ్యతిరేకించాయి. బిజెపి, కాంగ్రెస్, జెడియు, ఆర్జెడి, బిజెడి, బిఎస్పీ, శివసేన వంటి ముఖ్యమైన పార్టీలు అధికారికంగా తమ అభిప్రాయాలను వెల్లడించలేదు. దేశంలో జమిలి ఎన్నికలు పెట్టి అధికారం కేంద్రీకృతం చేయడమే బిజెపి విధానం. అందుకనుగుణంగానే గత ఎన్నికల మేనిఫెస్టోలో జమిలి ఎన్నికల అంశాన్ని పేర్కొంది. కనుక జమిలి ఎన్నికలపై ఆ పార్టీ అభిప్రాయం స్పష్టం. అయితే కాంగ్రెస్, ఆర్జేడీ, బిఎస్పీ వంటి పార్టీలు ఇప్పటికే వివిధ ప్రకటనలతో జమిలి ఎన్నికలను వ్యతిరేకించాయి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల్లో కూడా కొన్ని వ్యతిరేకించగా, మరికొన్ని మద్దతు తెలిపాయి. ఎస్పీ, టిడిపి, అన్నాడిఎంకె వంటి పార్టీలు అవకాశవాదంతో తమ అభిప్రాయాలను వెల్లడించాయి.

> ❝ఒకటి రెండు పార్టీలు వ్యతిరేకించినా, సానుకూలత తెలిపినా కొన్ని షరతులు పెట్టాయి. తమ రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు కాకుండా పూర్తిస్థాయి పదవీకాలం అయిన తరువాత పెట్టుకో మన్నాయి. ఇది రాజనీతిజ్ఞత అనిపించుకోదు. తమ రాజకీయాల కోసం దేశ హితాన్నే తాకట్టు పెట్టే విధంగా ఆయా పార్టీలు వ్యవహరించాయి.❞

ఉత్తరప్రదేశ్‌లో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి అధికార ఎస్పీ ఓటమి పాలైంది. జమిలి ఎన్నికలు 2019లో వస్తే మళ్లీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు వస్తాయని, ఈసారి బిఎస్పీతో జతకట్టి ఎలాగైనా గెలిచేందుకు ఎస్పీ వ్యూహంలో భాగంగానే జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపింది. ఆపార్టీ నేత రాంగోపాల్ యాదవ్ న్యాయ కమిషన్‌ను కలిసినపుడు కూడా 2019లోనే జమిలి ఎన్నికలు రావాలని, 2024లో అయితే వద్దని స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపిన మరో పార్టీ అన్నాడిఎంకె కూడా తన రాజకీయ అవసరాలను మాత్రమే చూసుకుంది. 2019లో జమిలి ఎన్నికలైతే తాము వ్యతిరేకిస్తామని, 2024లో అయితే తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఎందుకంటే 2016లో తమిళనాడులో ఎన్నికలు జరిగాయి. ఇప్పటికి రెండేళ్ల పాలన ముగిసింది. ఇంకా మూడేళ్ళ పాలన మిగిలి ఉంది. 2019 నాటికి ఇంకా రెండేళ్ల పాలన కాలం ఉంటుంది.

అంటే 2019లో జమిలి ఎన్నికలు వస్తే రెండేళ్ల పాలన కాలం రద్దు అవుతుంది. ముందస్తు అసెంబ్లీ పోరుకు వెళ్తే అన్నాడిఎంకెకి ఓటమి తప్పదు. రెండేళ్ల పాలన అనవసరంగా ఒదులుకున్నట్లు అవుతుందని భావించి 2024లో జమిలి ఎన్నికలు అయితే మద్దతు తెలుపుతామని చెప్పారు. అందుకనే న్యాయ కమిషన్‌ను కలిసినప్పుడు తమను ఐదేళ్లు పరిపాలించమని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నాడిఎంకె నేత తంబిదురై తెలిపారు. టిడిపి తన అభిప్రాయం వ్యక్తం చేయడంలో కూడా రాజకీయ ప్రయోజనాలనే చూసింది. 2019లో జమిలి ఎన్నికలైతే పర్వాలేదని, ముందస్తు ఎన్నికలైతే తాము శాసన సభను రద్దు చేయమని స్పష్టం చేసింది. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు వస్తే సిద్ధమని, అంతేతప్ప ఏడాది ముందు అసెంబ్లీని వదులుకోమని తెలిపింది. ఈ విధంగా కొన్ని రాజకీయ పార్టీలు స్వప్రయోజనాలను దృష్టితో వ్యవహరించాయి. తమ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలకు వ్యతి రేకమైన ఒక విధానపరమైన అంశానికి మద్దతి వ్వడం దారుణమైనది. ఎందుకంటే ఇప్పుడు ఆయా పార్టీలు తమ ప్రయోజనాల కోసం మద్దతిస్తే, భవిష్యత్‌లో దానికి ప్రజాస్వామ్యం, ఆ పార్టీలు కూడా బలవుతాయి. ❋

మతోన్మాదం

# మైనారిటీలపై గోగూండాల దాడులు

**జియా ఉస్ సలామ్**



రచయిత ప్రముఖ పాత్రికేయులు

రంజాన్ పండుగకు రెండురోజుల ముందు ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌లో గోగూండాలు ఒక వ్యక్తిని దారుణంగా చంపేశారు. మరోవ్యక్తిని తీవ్రంగా గాయపరిచారు. పండుగ సమయంలో ముస్లిం సమాజంలో తీవ్రమైన భయాందోళనలు పెంచే విధంగా ఒక పథకం ప్రకారం వారు ఈ పని చేశారు.

2016వ సంవత్సరంలో బాబా నరసింగా నంద సరస్వతి 15 వేల మంది కార్యకర్తలతో హిందూ స్వాభిమానసేన అనే పేరుతో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఒక ప్రయివేటు సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. ఈ హిందూసేన దస్నా, మీరట్, ముజఫర్‌నగర్‌లాంటి చోట్ల 50 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి బాలురు, బాలికలు, పెద్దలకు ఆయుధ వినియోగంలో శిక్షణనిచ్చింది. పిల్లల్లో మరీ చిన్నవాళ్లైన 8 సంవత్సరాల వయసు కలిగిన వారికి కూడా లాఠీలు, పిస్టల్స్, తుపాకులు ఉపయోగించే విధంగా శిక్షణనిచ్చారు. 2020 నాటికి ఇస్లామిక్ రాజ్యశక్తుల మీద దాడిచేసే స్థాయికి హిందూసేన ఎదుగుతుందని సరస్వతి అన్నారు.

మూడు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ లోని దాద్రీలో మహమ్మద్ అఖ్లాక్ అనే అతనిని గొడ్డుమాంసం నిల్వచేశాడని ఆరోపిస్తూ ఇంటి నుండి బయటికి ఈడ్చుకొచ్చి, ఈదుల్ జుహా (బక్రీద్) పండుగ తరువాత రోజు దారుణంగా హత్య చేశారు. దీని తర్వాత గోగూండాలు ఖాసీం అనే మాంసం విక్రయదారుణ్ణి రంజాన్ పండుగ రెండురోజుల తరువాత పశ్చిమ ఉత్తరప్రదేశ్ లోని, పిల్‌ఖువా ప్రాంతంలో పాశవికంగా చంపేశారు. జూన్ 18వ తేది ఉదయం ఖాసిం 60 వేల రూపాయలతో పశువులను కొనుగోలు చేయడానికి తన గ్రామం నుంచి బయలుదేరి వెళ్లాడు. అతని సోదరుడు సలీం చెప్పిన దాని ప్రకారం, ఆరోజు ఉదయం 11 గంటలకు బజ్‌హెరా ప్రాంతానికి రమ్మని ఖాసీంకు ఫోన్ వచ్చింది. మరోవైపు, కొంతమంది ఆవుల వ్యాపారులు ఆవులను చంపడానికి వాటిని దొంగిలించారనే పుకారు అనేక ప్రాంతాలకు వ్యాపించింది." నా సోదరుడు ముస్లిం కావడం వల్లనే వారు నా సోదరుణ్ణి చంపారు. అంతకు మించి వారికి ఎటువంటి ఇతర కారణము లేదు." అని ఖాసిం సోదరుడు సలీం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో చెప్పాడు.

ఖాసీం మీద డజను కంటే ఎక్కువ మంది యువకులు దాడి చేశారు. అతను చనిపోయిన ప్పటికీ బలంగా తోసి, ఘోరంగా లాఠీలతో దాడి చేశారు. చనిపోయే ముందు దాహం వేస్తుందని మంచినీళ్లు అడిగితే మంచినీళ్ళివ్వ కుండా ఆ గుంపులో ఉన్న యువకులు, బాలురు అతనిని తిట్టి దాడికి పాల్పడ్డారు. హాపూర్ విషాదానికి సంబంధించిన చివరి చిత్రం కేవలం పిల్లల నోటి నుంచి వెలువడిన ఊతపదాలు (బూతుపదాలు) మాత్రమే కాదు, ఖాసిం శవాన్ని వీధుల వెంట ఈడ్చుకెళ్లిన దుండగులకు రక్షణ కల్పించిన రక్షక భటులకు సంబంధించినది కూడా. 2002లో గోద్రా అనంతరం జరిగిన హింసకు సంబంధించిన చిత్రంలో అన్సారి తన రెండు చేతులూ జోడించి కాపాడండి అని వేడుకోవడం గుర్తుకువస్తుంది. నూతన భారతదేశానికి సంబంధించిన చివరి చిత్రం కూడా దురదృష్టవశాత్తు ముగ్గురు పోలీసుల సమక్షంలో ఖాసింను రోడ్డమీదకు ఈడ్చుకురావడం, ఒక ఆయన (పోలీస్) రోడ్డుకుపై ఎత్తున దారి చేసే పనిలో ఉండడం, మరొక ఆయన తన మొబైల్ ఫోన్‌తో ఖాళీ లేకుండా ఉండడం, ఇక మూడవ వ్యక్తి అత్యంత భక్తిశ్రద్ధలతో గూండాలకు రక్షణ కల్పించడం చూడవచ్చు. అంతేకాకుండా ఆ చిత్రంలో పెద్ద పెద్ద రౌడీలు, గూండాలు ఖాసిం చేతులు, కాళ్లను పట్టుకొని లాగి దగ్గర్లో ఉన్న గుంటలో పూడ్చడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

ఆ ఫోటో ఎప్పుడైతే బహుళ ప్రచారమై అందరికీ తెలిసిందో, ఆ రాష్ట్ర పోలీసులు ఒక క్షమాపణ ప్రకటనను విడుదల చేశారు. "ఆ క్షణంలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల, బాధితుణ్ణి ఆ విధంగా తీసుకు రావడం జరిగింది. పోలీసులు వారి ప్రవర్తన ద్వారా సున్నితమైన ఈ విషయాన్ని మరింత సున్నితం చేశారు. అని డిజిపి పత్రికా ప్రకటనలో అంగీకరించారు. ఆ చిత్రం తీసిన కొన్ని నిమిషాల తరువాత పోలీసులు రంగప్రవేశం చేసి, బాధితుణ్ణి ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ ఫోటోలో కనిపించిన ముగ్గురు పోలీసులను బదిలీ చేశారు.

పోలీసుల పరంగా అయితే కేవలం ఆ ఫోటో వివాదానికి ప్రారంభంగా ఉంది. అయితే, పోలీసులు గోగూండాల చేత బాధితుడిపై 'హత్య' కేసు నమోదు చేయించే ప్రయత్నం చేశారని, దానిని రహదారి ప్రమాద సంఘటనగా మార్చే ప్రయత్నం చేశారని బాధితుని కుటుంబసభ్యులు ఆరోపించారు. అక్కడితో ఆగకుండా గోగూండాలు చేసిన సిగ్గుమాలిన చర్యలను ఆన్‌లైన్‌లో ఎక్కించారు. దాదాపు 10వేల సార్లు షేర్ చేసిన ఆ వీడియోలో ఖాసింమీద దాడిచేసిన దుండగులు, ఖాసింను తిట్టడం, గో హంతకుడు అని పిలవడం చూడవచ్చు.

జమాతె-ఇ- ఇస్లామీ హింద్ సెక్రటరీ జనరల్ సలీం ఇంజనీర్, మాజీ జనరల్ సెక్రటరీ నుస్రత్ అలీ, అసభ్య దుస్తుల వ్యతిరేక కమిటీ సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసును కలిసి, ఆవు పేరుతో హత్య చేయబడడం అనే విషయాన్ని మొదటి సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)తో నమోదు చేయలేదని చెప్పారు. పిల్ఖువా కొత్వాలి పోలీసులు భారతీయ శిక్షాస్మృతి సెక్షన్స్

147,148,307, 302 కింద నమోదు చేశారు. ఆవు పేరుతో హత్యచేయబడిన విషయమై ఖాసిం కుటుంబసభ్యుల చేత ఎటువంటి ఫిర్యాదు చేయబడలేదు అని పోలీసులు చెప్పారు.

**క్రూరంగా కొట్టారు**

"నా తండ్రిని అత్యంత నిర్దయగా, చని పోయేదాకా, కొట్టారు. స్థానికంగా నివాసం ఉండే బజ్‌హెరాలో అతని శవాన్ని పడేశారు. ఉదయం ఆయన ఇంటి నుండి బయలు దేరేటప్పుడు ఒక గేదెలేదా కొన్ని మేకలను కొనడానికి వెళ్తున్నట్లు నాతో చెప్పారు. ఆయన తనతో పాటు 60 వేల రూపాయలు తీసు కెళ్లాడు. కేవలం 14 వేల రూపాయలు మాత్రమే శవం దగ్గర ఉన్నాయి" అని మెహతాబ్ చెప్పారు. అంతేకాక ఖాసింను చూడడానికి పోలీస్ స్టేషన్‌కు రావాలని కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. అప్పటికే ఆయన మరణించారు. ఆరుగురు బిడ్డలకు తండ్రియైన ఖాసిం మొత్తం కుటుంబాన్ని తానొక్కడే పోషించేవాడు. "మేము దాదాపుగా మధ్యాహ్నం 3.30 గంటలకు ఫోన్ అందుకొని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాము. కానీ ఆయన అక్కడ లేరు. అప్పుడు మేము హాస్పటల్‌కు వెళ్లాము. అప్పటికే ఆయన మరణించారు. ఆయన శరీరం మీద తీవ్రంగా కొట్టిన గాయాలు, లాఠీదెబ్బల గుర్తులు, కత్తులు, కొడవళ్ల గాయాల గుర్తులు ఉన్నాయి.

ఖాసిం మీద దాడికి ప్రత్యక్ష సాక్షిగా వున్న సమీవుద్దీన్ దగ్గరలో ఉన్న పొలాల్లో గడ్డి సేకరించే పనిలో ఉండగా, కొట్టడం చూసి వేగంగా వచ్చి మధ్యలో జోక్యం చేసుకున్నందుకు అతనిని కూడా కొట్టారు. ఆ ముఠానాయకులు అప్పుడు దగ్గరలో ఉన్న 30 మందిని సమీకరించారు. సమీవుద్దీన్ నెత్తుటి గాయాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించబడ్డాడు. "ఆ ముఠా మమ్మల్ని వెంటా డింది, వాళ్లు మా కాళ్లను కట్టివేసి బజ్‌హేరా గ్రామం గుండా ఈడ్చుకెళ్లారు. ఆ దాడికి నేను సాక్షిగా ఉన్నాను. తరువాత స్పృహకోల్పోయాను అని సమీవుద్దీన్ తరువాత గుర్తుచేసుకొన్నాడు.

సమీవుద్దీన్ కుమార్తెలైన జహీదా, షహీదా కథనం ప్రకారం ఆయన గడ్డి తేవడం కోసం ఉదయం వెళ్లాడు. ఆయన మీద దాడి జరిగి నట్లు, ఆసుపత్రిలో చేర్పించినట్లు ఆ తరువాత వారికి తెలిసింది. "ఏ ఆసుపత్రిలో చేర్పించారో మాకు తెలియదు. అందువల్ల ఒకచోటి నుంచి మరోచోటికి పరుగెత్తాము. చివరికి చాలా తీవ్రమైన పరిస్థితిలో ఆయనను చూశాము. ఆసుపత్రిలో తీవ్రంగా రక్తస్రావం జరిగింది. గోగూండాల దాడికి ఆయన గురయ్యాడు.

**"ఖాసిం మీద దాడికి ప్రత్యక్ష సాక్షిగా వున్న సమీవుద్దీన్ దగ్గరలో ఉన్న పొలాల్లో గడ్డి సేకరించే పనిలో ఉండగా, కొట్టడం చూసి వేగంగా వచ్చి మధ్యలో జోక్యం చేసుకున్నందుకు అతనిని కూడా కొట్టారు. ఆ ముఠా నాయకులు అప్పుడు దగ్గరలో ఉన్న 30 మందిని సమీకరిం చారు. సమీవుద్దీన్ నెత్తుటి గాయాలతో ప్రైవేటు ఆసు పత్రిలో చేర్పించబడ్డాడు."**



**హాపూర్‌లో పోలీసుల ముందే ఖాసింను ఈడ్చుకెళ్తున్న గో గూండాలు**

అయినప్పటికీ ఆ సమీపంలో జీవించి వున్న లేదా చనిపోయిన పశువుల జాడ ఎక్కడా కనిపించలేదు. గాయపడిన వ్యక్తి సోదరుడు మెహ్రుద్దీన్ సమీవుద్దీన్ ఆచూకీని బహిర్గతం చేయాలని, పోలీసుల ముందు ఎఫ్ఐఆర్ మీద సంతకం పెట్టాలని ఆ కుటుంబాన్ని అడిగినట్లు చెప్పాడు. ఆ కుటుంబం పోలీసుల యొక్క వివాదాస్పదమైన ప్రకటనలతో విభేదించింది. రోడ్డు ప్రమాద బాధితుడుగా అతడు ఉండి ఉ ంటే, ఆయన బటన వేలిమీద సిరా గుర్తులు ఎలా వచ్చాయి అని ప్రశ్నించారు. ఇది రోడ్డు ప్రమాదమే అని నమ్మించడానికి ఉద్దేశ్య పూర్వకంగా అతడు స్పృహలో లేనప్పుడు పోలీ సులు వేలిముద్రలు తీసుకున్నారు అని కటుంబ సభ్యులు చెప్పారు. ఉద్రిక్తతలు పెంచడానికి ఆ తరువాత ఇద్దరి మీద దాడి చేయడానికి ఈ సంఘటనను ఉపయోగించారు.

సమీవుద్దీన్ మీద కుట్రపూరితంగా దాడి చేశారని వారి కుటుంబం చేసే ఆరోపణను దాడి చేసిన వ్యక్తుల గుంపు వీడియోలో అతడు కనిపిం చడం ఆరోపణను ధృవీకరించింది. ఎవరైతే సమీవుద్దీన్‌ను ఆవు గురించి ప్రశ్నించారో, ఆ విషయమై ఆరోపణలు చేశారో వారే ఆ దాడిలో పాల్గన్నారు. సమీవుద్దీన్‌ను అత్యంత తీవ్రంగా భయపెట్టారు, ఆయన రక్తమోడుతూ కనిపించాడు.

గోహంతకులు పట్టు బడ్డారు అందరూ అక్కడికి రండని దేవీదేవాలయం నుండి ఒక ప్రకటన వెలు వడినట్లు సమీవుద్దీన్ గ్రామ వాసులు, ఆరోపణ చేశారు. ఇదే విధమైన ప్రకటన అఖ్లాక్‌ను హత్యచేసిన తరువాత కూడా దేవాల యం నుండి విడుదల కావడం గమనార్హం.

దాడికి గురైన కుటుంబాలను సందర్శించిన తరువాత, ఇంజనీర్ ఇలా చెప్పారు. "ఇది దాద్రి సంఘటనను స్పష్టంగా తిరిగి గుర్తుచేస్తుంది. దాద్రీ సంఘటనలో మాదిరిగానే కొంతమంది దేవాలయం నుండి పశువుల దొంగలు గ్రామంలోకి ప్రవేశించారు అని ప్రకటించారు, ఖాసింను పట్టుకోవడానికి వెళ్లారు, అప్పుడు సమీవుద్దీన్ మీద దాడిచేశారు. ఈ సంఘటనల క్రమం ఏదో కొంతమంది అహంకారులు అప్పటికప్పుడు చేసిన దాడిగా కాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారమే చేసిన దాడిగా కనిపిస్తున్నది".

దేవాలయం నుండి ఈ రకమైన ప్రకట నలు చేయడాన్ని రాష్ట్ర పోలీసులు ఖండించారు.

"బక్రీద్ పండుగ వెంటనే అఖ్లాక్ చంప బడ్డాడు. గత సంవత్సరం 17 సంవత్సరాల జునైద్‌ఖాన్ పండుగ షాపింగ్‌ను ముగించుకొని రైలులో వస్తూ ఢిల్లీకి దగ్గరలోని బల్లాబ్‌ఘర్ వద్ద హత్యకు గురయ్యాడు. ఖాసిం, సమీవుద్దీన్, రంజాన్‌పండుగ రెండు రోజుల తర్వాత చంప బడ్డారు. ఈసంఘటనల వెనక పండుగల సమయంలో మైనారిటీ మత అనుయాయుల్లో భయాందోళన సృష్టించే కుట్రదాగి ఉంది" అని సమీవుద్దీన్ బంధువు ఒకరు అన్నారు.

**అనువాదం : కె. నాగమల్లేశ్వరరావు**

# క్యూబా ఆరోగ్య రక్షణ వ్యవస్థ

డాన్ ఫిట్జ్

**1960**లలో అమెరికాలోని పౌర హక్కుల ఉద్యమాలు, యుద్ధవ్యతిరేక నిరసనలు పెద్ద ఎత్తున జరుగుతుండడంతో క్యూబాలో మందులు అందుబాటులో ఉండడం అన్నది పెద్ద సమస్యగా ఉండేది. నేను చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న కాలంలో పశ్చిమ యూరప్, అమెరికాలలో కార్మికులు, విద్యార్థులు ఆనాటి పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద సంస్థలకు ఎదురు తిరుగుతూ ఉండేవారు. ఒక కొత్త సమాజ నిర్మాణం క్యూబాకి పెనుసవాలే.

క్యూబా విప్లవ కాలంలోని మొదటి దశాబ్దంలో వైద్యవిధానాన్ని రెండు దశలుగా విభజించవచ్చు. 1959-64 సంవత్సరాలకు మధ్యన మొదటిదశ: ఈ కాలంలో మంత్రసానుల కొరతను అధిగమించడమే పెద్ద సమస్య. ఎందుకంటే సగానికి సగంమంది వైద్యులు దేశం వదిలి పారిపోయారు. 1964-69ల మధ్య కాలం రెండో దశ. రెండో దశలో మాత్రమే క్యూబా ఆరోగ్య రంగాన్ని తీర్చిదిద్దుకోగలిగింది. ఆరోగ్యాన్ని ఒక ఏకీకృత విధానంగా రూపొందించుకోగలిగింది. ప్రజారోగ్య కేంద్రాలలో ఆరోగ్య రక్షణను ప్రాథమిక అంశంగా చేసుకుని, విధాన రూపకల్పనలు చేసి పేదదేశాలకు ఆదర్శవంతంగా నిలిచింది. వైద్య విధానానికి కొత్త వరవడిని ఏర్పరచింది.

**ఏకీకృత ప్రజారోగ్య కేంద్రాలు**

1959లో విప్లవం విజయవంతమైనప్పటికి లక్షలాది క్యూబన్లకు ఆరోగ్యరక్షణ అందుబాటులో లేదు. విప్లవం కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిపెట్టింది. ప్రజలకు అందించే వైద్య సేవల విస్తృతిని పెంచింది. నల్లజాతివారు నివసించే వాడలలో తీవ్రంగా ఉండే ఆరోగ్య సమస్యలను పరిష్కరించటానికి పూనుకుంది. విప్లవం సాధించిన నాటికి క్యూబాలో వైద్యవ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండేది. ప్రైవేటు సంస్థలు కొంతమేర ఉచిత వైద్యాన్ని అందించేవి. ప్రభుత్వం పేదలకు వైద్య సహాయాన్ని అందించేది. కొన్ని చిన్న చిన్న పథకాలు, మరి కొన్ని పెద్ద పథకాల ద్వారా కూడా వైద్య సహాయం అందేది. కొన్నిరకాల సేవలు ఒకటి కంటే ఎక్కువమంది వ్యక్తులు లేదా సంస్థలు అందించగా మరికొన్ని అవసరమైన సేవలు ఎవరి పరిధిలోనూ ఉండేవికావు. అసలు అనారోగ్యం పాలవకుండా ప్రజలను కాపాడే విధానమేదీ ప్రజలకు అందుబాటులో ఉండేది కాదు. రోగాలను నయం చేసుకోడానికి ప్రజలు ఒకచోటి నుండి మరొక చోటికి పరుగులు తీయవలసి వచ్చేది. విప్లవం తరువాత రెండో దశలో ఈ పరిస్థితి మారి, చిన్నాభిన్నంగా ఉన్న ఆరోగ్యవ్యవస్థను ఒకే గొడుగు కిందికి చేర్చి, దానిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరిగింది.

1960లలో అమలులోఉన్న వైద్య విధానం అయోమయంగా ఉండేది. అసలు పోలిక్లినిక్‌ల అవిర్భావాన్ని గురించి తెలుసుకోకుండా, అవి దేశవ్యాప్తంగా విస్తరించబడ్డాయని తెలుసుకుంటే ప్రయోజనం లేదు. పోలిక్లినిక్‌లు అంటే సర్వసాధారణంగారోగులకు మందులిచ్చి పంపడంగా అర్థం చేసుకోవడం కద్దు. కానీ క్యూబాలో పోలి క్లినిక్‌ల విధానంలో ఏమి జరిగిందో జోస్‌రాజ్ హేమండ్జ్ వివరించారు. "1961 ఆగస్టు నెలలో క్యూబా ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియానో అనే పట్టణంలో (ఆ పట్టణం జనాభా 45,000) రోగాలు రాకుండా నివారించడాన్ని, రోగాలు వచ్చిన తరువాత నయం చేయడాన్ని ఒకే గొడుగు కిందికి తెచ్చింది. 1964 మే నెలలో అదే క్యూబా మొదటి సమగ్ర ప్రజారోగ్య కేంద్రంగా మారిపోయింది. ఆ తరువాతి సంవత్సరం అదే తరహా వైద్య సేవలు క్యూబా అంతటా అందుబాటులోకి వచ్చాయి". ఈ పోలిక్లినిక్‌లలో సాధారణ వైద్యం చేయగల వైద్యుడు, నర్సు, పిల్లల వైద్యుడు, మహిళల సమస్యలు చూసే వైద్యులు, సామాజిక కార్యకర్తలు ఉంటారు. ఈ సేవను పని ప్రదేశాలకు, పాఠశాలలకు, వివిధ నివాస ప్రాంతాలకు కూడా విస్తృతం చేయబడింది. జబ్బుల నివారణకు టీకాలు వేయడం, మలేరియా డెంగు లాంటి జ్వరాలకు చికిత్స చేయడం ఈ పథకంలో భాగమే. ఫలితంగా 1962 నాటికి 80 శాతం క్యూబా పిల్లలు కేవలం 11 రోజులలో పోలియో వ్యాక్సిన్ పొందగలిగారు. 1970లో ఈ పని చేయడానికి ఒక రోజు సరిపోయింది. 1967లో క్యూబా నుండి మలేరియాను తరిమి కొట్టారు. 1971 లో డిఫ్తీరియా అంతు చూసారు.

ఆసుపత్రుల్లో ప్రాథమిక రోగాలకు, వాతావరణ సంబంధిత అనారోగ్యాలకు, ఇతర ఆరోగ్య సేవలకి, ఆహార భద్రతకి ప్రాధాన్యత నివ్వడమే కాక బడిలో, పనిప్రదేశాలలో ఆరోగ్య రక్షణ కూడా చూడబడుతుంది. అన్నిటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే ఒకసారి ఆరోగ్య కేంద్రానికి వెళితే సంపూర్ణమైన ఆరోగ్యవంతునిగా తిరిగి వచ్చేవరకు అన్ని రకాలైన సేవలను అందిచడం. భవిష్యత్తులో ఉపయోగించుకునేందుకు అనువుగా వారి ఆరోగ్యచరిత్రను భద్రపరచడం చేస్తారు.

విప్లవకాలమంతా దానిని కొనసాగించడం వల్లనే ఈ విధానం క్యూబాలో సామాజిక చైతన్యం తేవడంలో తోడ్పడిందనడంలో అతిశయోక్తి లేదు. ఈ సామాజిక చైతన్యం కలిగించడంలో అక్షరాస్యతా కార్యక్రమం, అది సాధించిన విజయం గురించి పత్యేకంగా చెప్పుకోవాలి. జాతివివక్షకు వ్యతిరేకంగా, భూ సంస్కరణలు, వ్యవసాయ కూలీలకు వేతనాలు ఇవ్వడం, కొత్త వ్యవసాయ విధానాలు అమలు పరచడం, పోషకాహారం తీసుకునే విధానాలను తెలియ చేయడం, పెన్షన్ సౌకర్యం కలిగించడం, కొత్త రహదారుల నిర్మాణం, కొత్త ఇళ్లుకట్టడం, కొత్త బడుల నిర్మాణం, ఇళ్ల వద్దకు పైపుల ద్వారా నీటి సౌకర్యం కలిగించడం, గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య అంతరాలు తగ్గించడం వంటి అంశాలన్నీ సామాజిక చైతన్యాన్ని ఒక ఉద్యమంలో భాగం చేయడం వలనే సాధ్యపడ్డాయి. అంటే ఆరోగ్య సమస్య ప్రత్యేకంగా కాక ప్రజల జీవితాలలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా చూడబడింది.

**ఆరోగ్య బీమా అంతమైంది**

ప్రజారోగ్యాన్ని కాపాడే రెండో దశలో సిబ్బందిని పెంచడం వారికి అవసరమైన శిక్షణను ఇవ్వడం వారిని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నియమించడానికి ప్రాధాన్యతనివ్వడం జరిగింది. 1969 కల్లా 20 కొత్త నర్సింగ్ స్కూళ్లు ఏర్పాటయ్యాయి. అందులో శిక్షణ పొందే నర్సులు 1958లో 2500 మంది ఉండగా 1968 నాటికి 4300కి చేరారు. ఎక్సరే తీయడం, రక్తం తదితర నమూనాలను పరీక్షించడంలో నైపుణ్యం,

పరిశుభ్రతను కాపాడడం వగైరా పనులకు కూడా శిక్షణ నివ్వడం జరిగింది. ఆరోగ్య శాఖ వీరందరికి జీతాలిచ్చి శిక్షణను ఇచ్చింది. ఈ కాలంలో వీరందరి సంఖ్యా నాలుగు రెట్లు పెరిగింది. విప్లవానికి ముందు కాలంలో ఆరోగ్య కేంద్రాలు హవానా చుట్టూ కేంద్రీకరించి ఉండేవి. ఈ పద్ధతిని మార్చాలని నిర్ణయించుకుని కొత్త ప్రాంతాలకు, వైద్య సహాయం అందుబాటులో లేని తూర్పు ప్రాంతాలకు సమగ్ర వైద్య విధానాన్ని తీసుకెళ్లారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కొద్దిపాటి ఆసుపత్రులు కూడా అన్నిరకాల సేవలను అందించలేకపోయేవి. అందువలన గ్రామీణ ప్రాంతాలలో పోలి క్లినిక్‌లను పెంచి, పట్టణాలలో ఆసుపత్రులకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఫలితంగా గ్రామాలలోని ఆసుపత్రులను, 1958లో ఉన్న 339 పోలిక్లినిక్‌లను 1968 నాటికీ 219కి తగ్గించడం జరిగింది. అదేసమయంలో పట్టణాలలోని ఆసుపత్రులలో అందించే సేవలను 83 నుంచి 181 కి పెంచడం జరిగింది.ఆసుపత్రుల సంఖ్యను కూడా 25,170 నుంచి 41,027కి పెంచారు. ఫలితంగా 1959లో క్యూబాలోని ప్రతి 1000 మందికి 3.8 పడకలుండగా వాటిని 1969 కల్లా 5.1 పడకలు ఉండేటట్టు పెంచడం జరిగింది. పోలిక్లినిక్‌లలో ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నందువలన ఆసుపత్రులకు వెళ్లే రోగుల సంఖ్య తగ్గింది. క్యూబాలో వందల సంవత్సరాల నుండి ఆరోగ్య సేవలను అందించే ప్రైవేటు సంస్థలు ఉండేవి. ఒక రకమయిన బీమా సంస్థల్లా అవి రుసుము వసూలు చేసి సభ్యులను చేర్చుకుని, వారికి కొన్ని రకాల ఆరోగ్య సేవలను అందించేవి. అయితే వందల సంవత్సరాల నుండి అమలులో ఉన్న ఆరోగ్య బీమా ప్రజల ఆరోగ్య సమస్యలను పూర్తిగా తీర్చలేకపోయింది. ఏ ఒక్క పాలసీ కూడా ఆరోగ్య సమస్యలన్నింటికి వర్తించేది కాదు. అయినా ఈ పద్ధతి ప్రజాదరణ పొందింది. విప్లవ ప్రభుత్వం ఈ సవాలును స్వీకరించవలసి వచ్చింది. 1956లో ఉన్న 456 ఆరోగ్య సంస్థలలో 42.8 శాతం ప్రైవేటు సంస్థల అధీనంలో ఉండేవి. అందులో ధనిక డాక్టర్లు ఉండేవారు. వారు అనేక రకాల రోగాలను నయం చేయగలిగిన వారే. ఇదే క్యూబా విప్లవోద్యమానికి పెద్ద సవాలు. అయితే ఈ సంస్థలేవీ రోగాలు రాకుండా నియంత్రించగల మందులను ప్రజలకు అందుబాటులోకి తేలేదు. మిగిలిన ఆస్పత్రులతో అనుసంధానం గావించబడలేదు. ప్రత్యేక ప్రాంతంలో సేవలను అందించేవి.

**“ప్రజారోగ్యాన్ని కాపాడే రెండో దశలో సిబ్బందిని పెంచడం వారికి అవసరమైన శిక్షణను ఇవ్వడం వారిని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నియమించడానికి ప్రాధాన్యతనివ్వడం జరిగింది. 1969 కల్లా 20 కొత్త నర్సింగ్ స్కూళ్లు ఏర్పాటయ్యాయి. అందులో శిక్షణ పొందే నర్సులు 1958లో 2500 మంది ఉండగా 1968 నాటికీ 4300కి చేరారు.”**



క్యూబా వైద్య విశ్వ విద్యాలయంలో శిక్షణ పొందుతున్న మానసిక వైద్య విద్యార్థులు

విప్లవానంతరం కూడా ప్రభుత్వం క్యూబాలో ఉన్న అనేక విదేశీ కంపెనీలను జాతీయం చేయకుండా వదిలేసింది. జాతీయం చేయడానికి బదులుగా ఎంఎన్ఎస్ఏపి 1963లో ఈ బీమాలను క్రమబద్ధీకరించడానికి పూనుకుంది. హవానాలో ఉన్న ప్రభుత్వ క్లినిక్‌లు ప్రజలకు సంపూర్ణ సేవలను అందించాలని నిర్ణయించాయి. 1967 తరువాత ఎంఎన్ఎస్ఏపి బడ్జెట్‌లో ప్రజల ఆరోగ్య రక్షణకు, అంతకు ముందు బీమాసంస్థలకు ఇచ్చే బడ్జెట్ తగ్గించి ప్రభుత్వ బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని చేర్చాయి. ప్రభుత్వం అందించే సేవలన్నీ ఈ సంస్థలు అందించవలసి రావడం, వాటికీ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వకపోవడంతో అవి క్రమంగా అంతరించడం ఆరంభమయ్యాయి. 1970ల తరువాత ఈ బీమా సంస్థలు కొత్త సభ్యులను చేర్చుకోవడం మానేశాయి. సభ్యుల వద్దనుండి నెలనెలా వసూళ్లు చేయడం ఆరంభించాయి. సభ్యులు, సభ్యులు కానివారి వద్దనుండి కూడా ఒకే రకంగా వసూళ్ళుచేయడం ప్రారంభించాయి. క్రమంగా అవి అంతరించిపోయాయి. అదే విధంగా ప్రైవేటు వైద్యాన్ని నిషేధించక పోయినా క్రమంగా ప్రైవేటు వైద్య సంస్థలు కనుమరుగయ్యాయి.

## కేంద్రీకరణ /వికేంద్రీకరణ

క్యూబా ప్రణాళికలను రచించేవారు సోవియెట్ యూనియన్‌లోని ఆరోగ్య విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ విధానాలు పూర్తిగా కేంద్రీకరించబడి ఉన్నాయి. వీటిలో వ్యక్తులకు, స్థానిక సంస్థలకు చొరవ చూపే అవకాశం లేదు. అందుకని క్యూబా కేంద్రీకరణ / వికేంద్రీకరణ విధానాన్ని రూపొందించింది. క్యూబన్ ఆరోగ్య విధానంలో పోలిక్లినిక్‌లను ఒక అంతర్భాగంగా చేసింది.

విప్లవం తరువాత 1959లో ప్రభుత్వం సూత్రప్రాయంగా వికేంద్రీకరణ విధానాలను అనుసరించింది. కేంద్రం ఆరోగ్యానికి అనుసరించవలసిన విధివిధానాలను రూపొందిస్తుంది. వాటిని ఎలా అమలు చేయాలన్న అంశాన్ని స్థానిక సంస్థలకు వదిలిపెడుతుంది. క్షయవ్యాధి వంటి రోగాలను ఎలా నియంత్రించాలన్న అంశం కేంద్రం అధీనంలో ఉంటే, వాటిని సమర్ధవంతంగా నియంత్రించే పని స్థానిక సంస్థలకు అప్పచెప్పబడింది. అందువలన స్థానిక సంస్థలు నియంత్రించడంలో చొరవ తీసు కున్నాయి. ఆసుపత్రులు గాని పోలిక్లినిక్స్ గాని వాటికి కావలసిన పరికరాలు కొనుగోలు చేయడంలో

> **❝ఆ రకంగా పోలిక్లినిక్‌లకు కొత్త జాతీయ వైద్య విధానసేవల నిర్మాణంలో ఆసుపత్రుల నియంత్రణ నుండి విడివడి స్వతంత్రంగా పని చేస్తూ, వారంతట వారే నైపుణ్యాన్ని సంతరించుకుంటూ, ముఖ్యంగా ఒక ప్రాంతానికి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలకు ముఖ ద్వారంగా ఉంటూ అదే సమయంలో జాతీయ వైద్య విధాన మార్గ దర్శకాలను అనుసరిస్తూ అభివృద్ధి చెందాయి.❞**



బాలలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించబడింది. ఇదే క్యూబన్ ఆరోగ్య విధానానికి, సోవియెట్ ఆరోగ్య విధానానికి ప్రధానమైన తేడా.

ఈ చర్యల వలన రోగులు ఆసుపత్రుల నుండి పోలి క్లినిక్‌లకు తరలించబడ్డారు. పోలి క్లినిక్‌లు స్వతంత్రంగా పనిచేసినప్పటికీ అవి ఆసుపత్రులపై ఆధారపడి ఉండేవి. ఆసుపత్రులలో రోగనిర్ధారణకు అవసరమైన పరీక్షలు నిర్వహించబడుతుండేవి. ఆసుపత్రులలోని డాక్టర్లు పోలిక్లినిక్‌లలో పాక్షికంగా పనిచేసేవారు. అలాగే పోలిక్లినిక్‌లలోని డాక్టర్లు కూడా ఆసుపత్రులలో కొంత సమయం పనిచేసేవారు. దశాబ్దకాలం దాటే సరికి 268 క్యూబన్ పోలి క్లినిక్‌లు 25,000 నుండి 30,000 వేలమంది రోగులకు సేవలందించడం సాధ్యమయింది. పోలిక్లినిక్‌లు ప్రాథమిక ఆరోగ్యాన్ని అందించడంలో సఫలమయ్యాయి.

న్యూక్లియర్ యుద్ధ భయం కూడా ఉండడం వలన డాక్టర్లు సైనికులతో కూడా కలిసి మెలసి పనిచేసేవారు.

**వైద్య విప్లవం కోసం సమీకరణలు**

ఆ రకంగా పోలిక్లినిక్‌లకు కొత్త జాతీయ వైద్య విధానసేవల నిర్మాణంలో ఆసుపత్రుల నియంత్రణ నుండి విడివడి స్వతంత్రంగా పని చేస్తూ, వారంతట వారే నైపుణ్యాన్ని సంతరించుకుంటూ, ముఖ్యంగా ఒక ప్రాంతానికి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలకు ముఖ ద్వారంగా ఉంటూ అదే సమయంలో జాతీయ వైద్య విధాన మార్గదర్శకాలను అనుసరిస్తూ అభివృద్ధి చెందాయి. అయినా ప్రజల అంచనాలలో అవి సాధారణ ఆరోగ్య సేవలను అందించే స్థాయి నుండి ఎదగలేకపోయాయి.

ఫైడల్ కాస్ట్రో, ఆయన బృందం ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు. ప్రజల పాత్ర ఎలావుండాలో అక్షరాస్యత కార్యక్రమం వారికి తెలియచెప్పింది. ప్రజల చురుకైన పాత్ర లేకుండా ప్రచారం జరగదని అర్థం చేసుకున్నారు. అందుకనే ఫైడెల్ నాయకత్వం వహించి పోలిక్లినిక్‌లను కూడా అదే బాటలో నడిపించారు. "విప్లవంలో ప్రజారోగ్యానికి ప్రధానమైన, ప్రముఖమైన స్థానం ఉంటుందని" తెలియచేశారు. అందులో భాగంగా హవానా నుండి నిపుణులైన వైద్యులను శాంటియాగో, లాస్ విల్లాస్ మొదలైన ప్రదేశాలకు పంపించారు. 1969 కల్లా కేవలం హవానాలోనే 40 ఆసుపత్రులలో డాక్టర్లు బోధనలు చేయడానికి నియమించబడ్డారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆరోగ్యాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో చూపించే ఒక నమూనాగా క్యూబాను ఫైడెల్ కాస్ట్రో రూపొందించదలచుకున్నారు. 1965లో నిర్మితమైన హోలగంలోని లెనిన్ ఆసుపత్రికి యుఎస్ఎస్ఆర్ పరికరాలను, 850 పడకలను దానం చేసింది. అందుకు బదులుగా క్యూబా తన కంటే పేద దేశాలైన గినియా, కాంగో, మాలి, వియత్నాం దేశాలకు వైద్య సహాయాన్ని అందించింది.

క్యూబా రెడ్ క్రాస్ సంస్థ తూర్పు యూరప్ రెడ్ క్రాస్ సంస్థ కంటే ఏంతో చిన్నది. అయినా జాతీయ రైతుసంఘం సహాయంతో అది క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించింది. క్యూబన్ మహిళా సమాఖ్య సహాయంతో వైద్య విద్యను, సమతుల్య ఆహార వినియోగ విధానాన్ని, తల్లి పిల్లల ఆరోగ్య రక్షణను ముమ్మరంగా ప్రచారం చేసింది. కాన్ఫెడరేషన్ అఫ్ క్యూబన్ వర్కర్స్ పని ప్రదేశాలలో, రాష్ట్ర వ్యవసాయ కేంద్రాలలో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియజేసేందుకు రక్షణ కమిటీలను నిర్వహించింది. రక్షిత ఆహారంపై కేంద్రీకరించి పనిచేసింది.

అన్నిటికన్నా చెప్పుకోదగిన పాత్ర పోషించినది విప్లవ రక్షణ కమిటీ. 1960లలో అమెరికా దాడులను, విద్రోహాలను ఎదుర్కోవడానికి దీనిని నిర్మించారు. వారు సమాజంలో పూర్తిగా అల్లుకుపోయి ప్రజారోగ్య రంగంలో కూడా ప్రముఖ పాత్రను పోషించారు. 1962కి రోగ నిరోధక మందులను అందించే బాధ్యతను, పోలియో నివారణ బాధ్యతను తీసుకుని విజయవంతంగా అమలుచేశారు. ప్రజల సహాయంతో దోమల నివారణ చర్యలను చేపట్టారు. పోలిక్లినిక్‌లలో వంద శాతం ప్రజలను నమోదు చేయించారు. అంటురోగాల నివారణ చర్యలు చేపట్టారు. రక్తదానాన్ని ప్రోత్సహించారు. స్కూళ్లు, పార్కులు, వీధులు శుభ్రం చేయడంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు.

ప్రాంతీయ ఆరోగ్య కమిషన్ చైర్మన్ స్థానిక పోలిక్లినిక్‌ల డైరెక్టర్ కూడా. అందువలన ఆసుపత్రులు, పోలిక్లినిక్‌ల వైద్యులను సమన్వయం చేసుకుని పని చేయడం సులువైంది. అందువలనే విన్సన్ట్ నవర్రో క్యూబన్ వైద్య విధానం పరిమిత వనరులతో కూడా అపరిమిత వైద్య సేవలు అందించగలమని రుజువు చేసిందన్నారు. స్థూలంగా చెప్పాలంటే క్యూబా వైద్య విధానం విజయానికి గల కారణాలు 1. అంకితభావం, నిపుణులైన వైద్యుల సేవలు, 2. సరైన మార్గ నిర్దేశన 3. పోలిక్లినిక్‌ల వికేంద్రీకరణ, ప్రజలను ప్రజారోగ్య రక్షణలో భాగస్వాములను చేయడం.

**వెంటాడుతున్న సమస్యలు**

ఇన్ని రకాలుగా చర్యలు తీసుకున్నప్పటికీ శిశు మరణాల పెరుగుదల క్యూబాను వెన్నాడుతూనే

ఉండేది. 1965 లో వెయ్యికి 37గా ఉన్న శిశు మరణాలు 1969 నాటికి 52కి పెరిగాయి. ఇందుకు కారణం తల్లుల పోషకార లోపం కూడా కావచ్చు. మరణాలను సరిగా నమోదు చేయడం కూడా కావచ్చు. ఏమైనా శిశుమరణాలు పెరిగాయని ఆరోగ్య శాఖ ఒప్పుకుంది. తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంది.

పోలిక్లినిక్ డాక్టర్లు ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్ల కంటే తక్కువగానే చూడబడడం కొన సాగుతూనే ఉంది. ఈ భావనను రాబోయే తరాలలోనయినా తొలగించవలసి ఉంది. ఇంకో సమస్య ఆరోగ్య రక్షణలో ఆరోగ్య నిపుణుల పాత్రను గురించిన విబేధాలు. ఉదాహరణకు పిల్లలను ఆసుపత్రులలో ఉంచినప్పుడు తల్లులను అనుమతించకూడదని ఎక్కువమంది వైద్యులు అభిప్రాయపడగా డాక్టర్ ఎంజోడూన్స్ లాంటి వారు తల్లులు తోడుగా ఉంటే పిల్లలు త్వరగా కోలుకుంటారని, ధైర్యంగా ఉంటారని అందు వలన తల్లులను అనుమతించాలని పట్టుబట్టారు. ఆఖరికి ప్రభుత్వం తల్లులను అనుమతించడానికే మొగ్గు చూపించింది. సాధారణంగా వివాదాల సందర్భంలో ప్రభుత్వం తల్లిదండ్రుల పక్షాన నిలుస్తుంది.

దశాబ్ద కాలంలో డాక్టర్ల నియామకాలు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు టీచర్లు గాను, నర్సులుగాను ఆడపిల్లలు ఉండేవారు. ఇప్పుడు వారు డాక్టర్లు అవడానికి సిద్ధపడుతున్నారు. ఒక దశలో డాక్టర్లు అవడానికి వైద్యవిద్యలో చేరినా మధ్యలో మానేస్తుండేవారు. అలా మానేయకుండా ఉండడానికి వైద్య విద్యార్థులకు విద్యలో సహాయం అందించే సహాయకులను ప్రభుత్వం నియమించింది. క్యూబా వైద్య చరిత్ర గురించి చరిత్ర కారుడు హేడెబ్రెర్టో లోపెజ్‌ని "డాక్టర్లు పెద్ద సంఖ్యలో క్యూబాను వదిలిపోవడం వల్ల వైద్య విప్లవానికి హాని జరిగిందా అని అడిగితే "వారు పారిపోయినందు వల్ల మేలు జరిగింది. వారే గనక ఉండి ఉంటే, నూతన వైద్య విధానాన్ని అడ్డుకునే వారు" అని బదులిచ్చారు. నిపుణుల కొరత తాత్కాలికంగా ఎదుర్కోవలసి వచ్చినా విప్లవ నాయకుల చొరవతో ప్రజా ప్రయోజ నానికి అవసరమైన కొత్త విధానాలు రూపు దిద్దుకున్నాయి. ఒక దశాబ్ద కాలం గడిచేసరికి కొత్తగా వైద్య వృత్తిలోకి వచ్చిన వారు క్యూబాను వదిలి పారిపోయిన వైద్యులను మించిపోయారు. కేవలం డాక్టర్ల సంఖ్యే కాదు. రోగుల డాక్టర్ల నిష్పత్తి సహితం పెరిగింది. 1959లో క్యూబాలో 6300 మంది డాక్టర్లు ఉండేవారు. డాక్టర్ రోగుల నిష్పత్తి 1.1095గా ఉండేది. 1970 వాటికి 3000 మంది డాక్టర్లు క్యూబా వదిలి వెళ్లినా క్యూబాలో 11,760 మంది డాక్టర్లు ఉన్నారు. వైద్యులు రోగుల నిష్పత్తి 1:851 కి చేరింది. అంటే దేశం వదిలిపోయిన డాక్టర్ల కొరతను పూరించుకోవడమే కాక, డాక్టర్ల కొరతను పూర్తిగా అధిగమించగలిగారు.

తమ దేశానికి అనువైన కొత్త విధానాలను రూపొందించుకుని క్యూబా విప్లవం ప్రజారోగ్యాన్ని కాపాడడంలో ప్రముఖ పాత్రను పోషించింది. ఆనాటి నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంది. అదే పంథాను కొన సాగిస్తూ భవిష్యత్తులో కూడా క్యూబా ప్రరోగ్యాన్ని కాపాడుకుంటుదని ఆశిద్దాం.

**అనువాదం: కె ఉషారాణి**

**"దశాబ్ద కాలంలో డాక్టర్ల నియామకాలు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు టీచర్లు గాను, నర్సులుగాను ఆడపిల్లలు ఉండేవారు. ఇప్పుడు వారు డాక్టర్లు అవడానికి సిద్ధపడుతున్నారు. ఒక దశలో డాక్టర్లు అవడానికి వైద్యవిద్యలో చేరినా మధ్యలో మానేస్తుండేవారు. అలా మానేయకుండా ఉండడానికి వైద్య విద్యార్థులకు విద్యలో సహాయం అందించే సహాయకులను ప్రభుత్వం నియమించింది."**

## వాణిజ్య యుద్ధాలు - ప్రమాద సూచికలు

(23వ పేజీ తరువాయి)

తీసుకోవాలి...అమెరికా మన సంగతి చూసు కుంటుందని మనం అనే దశాబ్దాలుగా నిర్లక్ష్యంగా వ్యవహరించాం. కాని ఇప్పుడా ఆశలు లేవు. దీనర్థం ఏమంటే జర్మనీ, ఐరోపాలు ముఖ్యంగా కెనడా, జపాన్‌లతో కలిసి మన సూత్రాలను, మన ఐరోపా విలువలనూ కాపాడుకోవాలి" అన్నారు. అంటే ట్రంప్ అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా జాతీయ వాదాన్ని ప్రోత్సహిస్తుంటే, జర్మన్-ఐరోపా విలువల పేరుతో మెర్కెల్-మాక్రాన్‌లు ఐరోపా జాతీయ వాదాన్ని ప్రోత్సహిస్తున్నారన్నమాట.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మళ్లీ వాణిజ్య యుద్ధాల్లోకి వెళ్ల కూడదని సామ్రాజ్య వాద దేశాలు ఒక స్థూల అంగీకారానికి వచ్చా యి. 1975లో అయిదు సామ్రాజ్యవాద దేశా లతో - అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్‌లతో ఏర్పడిన జి5 కూటమి తరువాత కెనడా, ఇటలీలను చేర్చుకుని జి7గా మారింది. అప్పటినుండి ఇప్పటి వరకు అమెరికా నాయకత్వంలో ఈ దేశాల పాలక వర్గాలు ప్రపంచాన్ని దోచుకోవడంలో స్థూల అంగీకారాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు. 1991లో సోషలిస్టు సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తరువాత ఈ దేశాలు అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి ప్రయోజనాల కోసం ప్రపంచంపై నయా-ఉదారవాద ప్రపంచీకరణ విధానాలు రుద్దాయి. ఈ నయా-ఉదారవాద ప్రపంచీకరణ వ్యవస్థలోకి అన్ని దేశలనూ తీసుకువచ్చాయి. దాన్ని అంగీకరించని దేశాలపై యుద్ధాలకు దిగాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియాల్లో యుద్ధాలు చేసి లక్షల మందిని పొట్టన బెట్టుకున్నాయి. ఈ మొత్తం దోపిడీ, యుద్ధాల్లో సామ్రాజ్యవాదులు తమ మధ్య వైరుధ్యాలు బయటకు రాకుండా కట్టడి చేసుకున్నారు. సైనికాధిపత్యంతో నెలకొల్పబడిన ఈ వ్యవస్థ నేడు బీటలువారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు వాణిజ్య యుద్ధాలు, సైనిక వ్యూహాల రూపంలో ముందుకొస్తున్నాయి. 2008 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో తమ మధ్య వాణిజ్య యుద్ధాలకు దారితీయకుండా చూసుకోవాలని సామ్రాజ్యవాద దేశాలు నిర్ణయించాయి. కానీ ఇంతలోనే అవి వాణిజ్య యుద్ధాలకు దిగడం సంక్షోభం యొక్క ఒత్తిడి ఫలితమే.

జర్మన్ ఛాన్సలర్ రష్యాతో అంటకాగుతోందని ట్రంప్ బహిరంగంగానే విమర్శిస్తుంటే, కెనడా, జపాన్‌తో కలిసి ఐరోపా సైనిక కూటమి ఏర్పడాలని జర్మన్ ఛాన్సలర్ మెర్కెల్ పిలుపునిస్తున్నారు. అభివృద్ధి చెందిన అన్ని దేశాల్లోనూ పాలక వర్గాలు ప్రజల్లో జాతీయ వాదాన్ని రెచ్చగొడుతున్నాయి. విఫలమయిన ప్రపంచీకరణ ప్రజల్లో సృష్టించిన అసంతృప్తిని జాత్యహంకారంవైపు, వలసల వ్యతిరేకతవైపు ఇతర అనేక మితవాద ధోరణులవైపు మళ్లిస్తున్నాయి. ట్రంప్ ప్రారంభించి, విశ్వవ్యాపితం చేస్తున్న వాణిజ్య యుద్ధాలు అందులో భాగమే. ❋

# జాత్యహంకారంపై పోరాట బావుటా నెల్సన్ మండేలా

(2వ పేజీ తరువాయి)

వెళ్ళిపోయారు. దర్బన్ నగరం అంతటా వర్ణ వివక్షతో దూరంగా పెట్టే పోస్టర్లు ఉన్నాయి. ప్రధానమైన బీచ్‌ల దగ్గర 'శ్వేతేతరులు, కుక్కలు–ఈ సరిహద్దుల వెలుపలే ఉండాలి' అని పెట్టిన బోర్డులున్నాయి. కాగా వర్ణ వివక్ష అంతం కాబోతోందనే ఉల్లాసకరమైన పరిస్థితి ఉండగా మండేలా మహాసభనుద్దేశించి మాట్లాడినప్పుడు ఒక హెచ్చరిక చేశారు: "మనం సాయుధ చర్యను విడనాడాం, కానీ సాయుధ పోరాటాన్ని ఇంకా ముగించ లేదు. ప్రజాతంత్ర సమాజానికి మారుతున్న శాంతియుత మార్గాన్ని విప్లవ ప్రతీఘాత శక్తులు మరోసారి అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే దాన్ని నిలవరించాల్సి బాధ్యతను తీసుకునేందుకు ఉమ్‌ఖోంటో వి సిజ్వే సంసిద్ధంగా ఉండాలి. ప్రధానంగా వర్ణ వివక్ష వ్యవస్థ ఇప్పుడు తోకముడిచే స్థాయికి వర్గ శక్తుల మధ్య ఉన్న పొందికను మార్చే విధంగా చేసేదే ఆ పోరాటం. మన ప్రజల పోరాటాల ఫలితంగా ఎఎన్‌సిపై నిషేధం తొలగిపోయింది. మనం నేడు మన దేశంలోనే ఇక్కడ కలుసుకోగలుగుతున్నాము. ద్వేషపూరితమైన కమ్యూనిస్టు వ్యతిరేక సిద్ధాంతంపై ఆధారపడిన ప్రభుత్వం మన మిత్రపక్షమైన దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ (ఎస్‌ఎసిపి)పై నిషేధాన్నీ, అలాగే కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రచారం చేయడాన్ని నిషేధించే చట్టాల్లోని ఏర్పాట్లనూ తొలగించేలా ఒత్తిడి తెచ్చింది. మండేలా కమ్యూనిస్టు కావడం కూడా ఆయన అరెస్టుకు దారితీసిన ప్రధానమైన ఆరోపణల్లో ఒకటి. వాస్తవానికి తన అరెస్టుకు ముందు మండేలా ఎస్‌ఎసిపి సభ్యుడు. కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదం వాతావరణంలో తిరగడంతో పాటు అంతర్యుద్ధం ముగియబోతున్న కాలంలో సామ్రాజ్యవాద పాశ్చాత్య దేశాల నుంచి ఒక హెచ్చరికగా స్వేచ్ఛగా ఉన్న మండేలాపై కూడా మరోసారి అటువంటి ఆరోపణలే చేయబడ్డాయి. మహాసభ ముగింపులో జరిగిన అతిపెద్ద ప్రజా ప్రదర్శననుద్దేశించి చేసిన ప్రసంగంలో అటువంటి సైద్ధాంతిక దాడికి ఆయన సమాధానమిస్తూ ఇలా చెప్పారు: "మీ మిత్రులెవరనేది మీ వ్యవహారం, మా మిత్రులెవరనేది మా వ్యవహారం".

అదే సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన ఎస్‌ఎసిపి ఎనిమిదవ మహాసభ సందర్భంగా మరలా నేను మండేలాను కలుసుకున్నాను. మండేలా తరువాత ఉమ్‌ఖోంటో వి సిజ్వే అధినేతగా ఉన్న క్రిస్ హనీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ హనీని తరువాత విప్లవ ప్రతీఘాత వర్ణవివక్ష శక్తులు హత్య చేశాయి. అప్పటికి మండేలా ఒక దూర దృష్టి కల్గిన వ్యక్తిగా ఒక నిర్ధారణకు వచ్చారు. ఒక మానవుడు సహింపజాలనన్ని కష్టాలను దక్షిణాఫ్రికా ప్రజలు అనుభవించారు. అందువల్ల శాంతి అవసరమైన అంశమని భావించారు. ప్రతీఘాత వలసవాదులు శ్రేష్టమైన ఆయుధాలతో కొనసాగుతారు గనుక నిరంతర ఘర్షణను, నిరంతర హింసను విడనాడటం ఒక పద్ధతిగా ఆయన సత్యం, సమన్వయ కమిషన్ (ట్రూత్ అండ్ రికన్సిలియేషన్ కమిషన్)కు ప్రతిపాదించారు. అయితే శత్రువు నుంచి సాయుధ దాడి జరిగే అవకాశంపై ఉంచిన నిఘాను ఎన్నడూ తక్కువ చేయరాదని ఎస్‌ఎసిపిని, త్రైపాక్షిక కూటమి మిగతా భాగస్వాములైన ఎఎన్‌సి, కొసాటూ భాగస్వాములను హెచ్చరించారు. అందువల్ల గాంధీ వ్యూహాన్ని తరచుగా తప్పుగా అర్థం చేసుకున్న దాని కంటే మండేలాకు సంబంధించినంత వరకూ అహింస అనేది ఒక ఎత్తుగడను మించిందే. భారత్ నుంచి దక్షిణాఫ్రికాకు మీరు మోహన్‌దాస్‌ను పంపితే మేము భారత్‌కు మహాత్ముణ్ణి పంపామని దర్బన్‌లో మొట్టమొదటిసారి నాకు చెప్పింది ఆయనే.

చివరిసారిగా ఆయన్ను 1998 జులైలో జోహన్నెస్‌బర్గ్‌లో ఎస్‌ఎసిపి పదవ మహాసభలో నేను ఆయన్ను కలుసుకున్నాను. మండేలా స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగి దేశ అధ్యక్ష పదవిని థాబో ఎంబెకీకి అప్పగించారు. దక్షిణాఫ్రికా ప్రజలు అత్యంత ఉద్వేగంతో ఈ చర్యను అంగీకరించారు. ఆ విధంగా చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన ఏకైక నాయకుడు బహుశా ఆయనే అయి ఉంటారు. నాకు గుర్తున్నంత వరకూ ఈ విధంగా చేసిన మరొకరు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా స్వచ్ఛందంగా వైదొలిగిన జ్యోతిబసు. జ్యోతిబసు, మండేలా అదే విశిష్ట సంబంధాన్ని పంచుకున్నారు. మండేలా తొలిసారి భారత్‌ను సందర్శించినప్పుడు ఆయన కలకత్తాను సందర్శించాలని పట్టుబట్టారు. ఆ సమయంలో ఆయన కన్నీళ్లపర్యంతమయ్యారు. నినాదాలతో హోరెత్తిస్తున్న ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ: 'ఈనాడు ఈ నగర వీధుల్లో మాకు లభించిన స్వాగతం మేము మా సొంత ఇంటికి వచ్చామన్న, మేము తోటి విప్లవకారులలో భాగంగా ఉన్నామన్న భావనను కల్గించింది. ఆ రోజుల్లోని మీ హీరోలు నేడు మా హీరోలుగా మారారు. ప్రపంచంలోని గొప్ప వ్యక్తుల్లో నిజంగా ఒకరిగా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను మా నల్లజాతి యువకులు మా నాయకునిగా భావించారు. కలకత్తాను సందర్శించిన అనంతరం నేను సంపూర్ణమైన బలాన్ని, విశ్వాసాన్ని పొందాను. తన బ్యాటరీలు రీఛార్జి అయిన వ్యక్తిలా నేను భావిస్తున్నాను". (అక్టోబర్ 1990)

ఎస్‌ఎసిపి 10వ మహాసభలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఆ చర్చలో మండేలా చురుగ్గా పాల్గొన్నారు. కమ్యూనిస్టులు సరిగానే ఆ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రధానంగా సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు చెందిన నయా ఉదారవాద క్రమానికి మరింతగా సన్నిహితమవుతూ వచ్చాయి. అదే సమయంలో ప్రజల విముక్తి సందర్భంగా చేసిన వాగ్దానాలు సుదూర అవకాశాలుగానే మిగిలిపోయాయి. త్రైపాక్షిక పాలక కూటమిలో భాగంగా కొనసాగుతూనే తాను ప్రభుత్వ విధానాలకు 'కావలికుక్క' పాత్రను నిర్వహిస్తానని, 'పెంపుడుకుక్కగా' ఉండబోనని ఎంబెకి ప్రభుత్వానికి ఎస్‌ఎసిపి హెచ్చరిక చేసింది. దక్షిణాఫ్రికా విముక్తి ఉద్యమ వారసత్వం అపరిష్కృతంగానే ఉన్న వాస్తవాన్ని ఇది ప్రతిబింబించింది. ఆర్థికంగా వెనుకబడి పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న నల్లజాతి ప్రజలకు సాధికారతను కల్పించేందుకు అవసరమైన సంపూర్ణ భూ సంస్కరణలు చూడాలని మండేలా భావించారు. అవి నేటికీ అమలుకాలేదు. ఈ లక్ష్యం ఎఎన్‌సి స్వాతంత్ర్య ప్రాథమిక ఛార్టర్‌లోనూ, జాతీయ ప్రజాతంత్ర విప్లవం (ఎన్‌డిఆర్) అజెండాలోనూ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆర్థిక అధికారం తులాదండం నేటికీ మాజీ వలసవాద యజమానులులేదా వారికి ఇప్పుడు భాగస్వాములుగా ఉన్న చిన్న నల్లజాతి బూర్జువాల చేతిలోనే ఉంది. మండేలా తన జీవిత కాలంలో చూడలేక పోయిన ఫలవంతం కాని అజెండాగానే అది ఉండిపోయింది. దీన్ని సాధ్యమైనంత త్వరగా సాధించాలనేది ప్రస్తుత, భవిష్యత్ తరానికి మండేలా ప్రత్యేకించి ఇచ్చిన ముఖ్య లక్ష్యంగా ఉంది. "భవిష్యత్ సోషలిజానిదే" అని ఎస్‌ఎసిపి 10వ మహాసభ నినాదం సాధించాల్సి ఉన్న కొనసాగుతున్న పోరాటంగా ఉంది. ఇది అందుకు భిన్నంగా ఉన్నప్పటికీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే మానవాళి తపనలో నెల్సన్ మండేలా ఒక మహిమాన్వితమైన అడుగుగా నిలిచారు. మానవ స్వేచ్ఛ, సమానత్వాన్ని నిరంతరం నిర్వచించే అత్యున్నత స్థాయికి నేటి మన ప్రయోజనాలతో ప్రారంభించే ఈ పాటలా... 'ఆయన ధైర్యంలోని చిట్టచివరి ఔన్స్‌తో ఇంకా పోరాడేందుకు/చేరుకోజాలని తారను చేరుకునేందుకు'.

**నెల్సన్ మండేలా జీవితంలో ముఖ్యమైన ఘట్టాలు:**

నెల్సన్ రొలిహ్లాహ్లా మండేలా (జులై 18, 1918 డిసెంబర్ 5, 2013) 1994 నుంచి

1999 వరకూ దక్షిణాఫ్రికా అధ్యక్షునిగా పనిచేసిన ఒక విప్లవకారుడు, జాత్యహంకార వ్యతిరేక నాయకుడు. ఆయన తొలి నల్లజాతి దేశాధినేత, ప్రజాతంత్రయుతంగా తొలిసారిగా ఎన్నికైన నేత. వ్యవస్థాగతంగా ఉన్న వర్ణవివక్షను అడ్డుకోవడం, జాతిపరమైన సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా వర్ణవివక్షను అంతం చేయడంలో ఆయన సాధనంగా ఉన్నారు. సైద్ధాంతికంగా మండేలా ఆఫ్రికా జాతీయవాది, సామ్యవాది. ఆయన 1991 నుంచి 1997 వరకూ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) అధ్యక్షునిగా పనిచేశారు.

మండేలా జులై 18, 1918లో బ్రిటిష్ దక్షిణాఫ్రికాలోని మువెజోలో జన్మించారు. ఆయన ఫోర్ట్‌హేర్ విశ్వవిద్యాలయంలోనూ, విట్‌వాటర్స్‌రాండ్ విశ్వవిద్యాలయంలోనూ న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. మండేలా జోహన్నెస్‌బర్గ్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 1943లో ఎఎన్‌సిలో చేరారు. 1944లో దాని యువజన విభాగానికి సహవ్యవస్థాపకునిగా ఉన్నారు. 1952లో ఉల్లంఘున ప్రచారంలోనూ, 1955లో ప్రజా కాంగ్రెస్‌లోనూ పాల్గొనడం ద్వారా ప్రముఖ స్థానానికి ఎదగడంతో ఆయన ఎఎన్‌సి ట్రాన్స్‌వాల్ బ్రాంచికి అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ కాలంలో 'రాజద్రోహం కార్యకలాపాల'కు పాల్పడ్డాడనే నెపంతో పదేపదే అరెస్టయ్యారు. 1956 దేశద్రోహం విచారణలో ఆయనపై నేరం మోపడంలో విఫలమయ్యారు. మండేలా మార్క్సిజంతో ప్రభావితులయ్యారు. ఆయన రహస్యంగా దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ (ఎస్ఎసిపి)లో చేరారు. 1961లలో ఎస్ఎసిపి మిలిటరీ విభాగం ఉమ్‌కొంటో వి సిజ్వే వ్యవస్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఇది ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'విద్రోహం'కు పాల్పడ్డాడనే ప్రచారానికి దారితీసింది. ప్రాచుర్యం పొందిన రివోనియా విచారణలో ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించారనే నేరంతో ఆయనను 1962లో అరెస్టు చేశారు. రివోనియా విచారణ అక్టోబర్ 9, 1963 నుంచి జూన్ 12, 1964 వరకూ కొనసాగింది. ఈ విచారణ నెల్సన్ మండేలా, తదితరులకు జీవిత ఖైదు విధించటానికి దారితీసింది. ప్రిటోరియా ప్యాలెస్‌లో విద్రోహం నేరం మోపుతూ న్యాయమూర్తి వారికి జీవితఖైదు విధించారు. ఆయన 27 సంవత్సరాలు జైలు శిక్ష (1962 నుంచి) అనుభవించారు.

రోబెన్ దీవి, పిల్స్‌మూర్ జైలు, విక్టర్ వెర్స్‌టర్ జైళ్ళలో ఈ శిక్షను అనుభవించారు. రోబెన్ దీవిలో ఆయన 18 సంవత్సరాలు శిక్షను అనుభవించారు. దక్షిణాఫ్రికాలో ప్రజా పోరాటాలు పెరుగు తుండటం, అంతర్జాతీయ ఒత్తిడి, జాతిపరమైన అంతర్యుద్ధం వస్తుందనే భయాల నడుమ మండేలాను 1990లో విడుదల చేశారు. మండే లా, డీ క్లార్క్ చేసిన ప్రయత్నాలు వర్ణ వివక్షను అంతచేసేందుకు చర్చలకు దారితీశాయి. దాని ఫలితంగా 1994లో భిన్నజాతులు పాల్గొనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. డీ క్లార్క్‌తో కలిసి ఆయన నోబెల్ శాంతి బహుమతిని పంచు కున్నారు. భారత రత్న–భారత్, ఆర్డర్ ఆఫ్ లెనిన్–సోవియట్ యూనియన్‌తో సహా అంతర్జాతీయ సమాజం నుంచి 250కి పైగా గౌరవాలను మండేలా అందుకున్నారు. వర్ణవివక్ష అధికారికంగా ముగిసింది. మండేలా ఎఎన్‌సిని 1994లో విజయం దిశగా నడిపారు. ఆయన దక్షిణాఫ్రికా అధ్యక్షులయ్యారు. విస్తృతమైన సంకీర్ణ ప్రభుత్వానికి మండేలా నాయకత్వం వహిం చారు. ఆ ప్రభుత్వం నూతన రాజ్యాంగాన్ని ప్రకటించింది. దేశంలోని వివిధ జాతుల గ్రూపుల మధ్య సమన్వయానికి ఆయన కృషి చేశారు. గతంలో జరిగిన మానవహక్కుల ఉల్లంఘనలపై విచారించేందుకు ట్రూత్ అండ్ రీకన్సిలియేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మండేలా 1999వరకూ అధ్యక్షునిగా కొన సా గారు. రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టేం దుకు తిరస్కరించారు. ఆయన తరువాత దక్షిణా ఫ్రికా అధ్యక్షునిగా థాబో ఎంబెకి పదవిని చేపట్టారు.

అందరికీ స్వాతంత్ర్యం, సమానత్వాల కోసం తన విజన్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు మండేలా 1999లో 'నెల్సన్ మండేలా ఫౌండేషన్ ట్రస్టు' అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. దక్షిణాఫ్రికాలో ఆయనకు గొప్ప గౌరవం లభించింది. ఆయనను తరచుగా ఆయన క్సోసా తెగ పేరైన మడీబాగా పిలిచేవారు. ఆయనను దక్షిణా ఫ్రికా 'జాతిపితగా' అభివర్ణించారు. ఆయన డిసెంబర్ 5, 2013లో తుది శ్వాస విడిచారు.

**అనువాదం : సింహాద్రి సరోజిని**

# దళిత హక్కుల పరిరక్షణ సాధ్యం

(20వ పేజీ తరువాయి)

పోయాయి అని అక్కడి గ్రామస్తులు వాపోయారు. రాయలసీమలోనే మరో ప్రాంతంలో మూడు చోట్ల పరిశీలించాం. మరుగుదొడ్లు మూతలు పడివున్నాయి. ఎందుకు ఇలా అని అడిగితే ఇవి వాడాలంటే రెండు, మూడు బక్కెట్లు నీళ్లు పోయాలి. తాగడానికే నీళ్లు లేకపోతే ఇంక ఇన్ని నీళ్లు పారబోస్తే ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ల సౌకర్యం కల్పించకుండా ఇలా ఒట్టి మరుగుదొడ్లు కట్టేస్తే దానివల్ల కాంట్రాక్టర్లకు ఉపయోగం తప్ప పేదలకు ఉపయోగ పడటం లేదు. ఇవి కాదు అభివృద్ధి చర్యలు.

అభివృద్ధి అంటే దళితుల వాడల్లో రోడ్డు వేయాలంటే వారితో కమిటీ వేయాలి, మరుగు దొడ్లు కట్టించాలంటే వారితో కమిటీ వేసి ఎలా కట్టాలి. ఎలా కడితే వారికి ఉపయోగం అనేది చర్చించి దానికి అనుగుణంగా చేయాలి. సబ్ ప్లాన్ నిధులు తగినన్ని కేటాయించి ఆ నిధులను సంపూర్ణంగా దళితుల కోసమే ఖర్చు చేస్తేనే ఇది సాధ్యపడుతుంది. అప్పుడు గ్రామంతో సమానంగా దళితవాడ కూడా అభివృద్ధి చెందు తుంది. కానీ సబ్‌ప్లాన్ నిధులన్నీ అవినీతిపరుల జేబుల్లో చేరిపోతున్నాయి. అందువల్ల అవినీతి రహితంగా దళితుల కమిటీలతోనే ఆ నిధులను సక్రమంగా ఖర్చు అయ్యేలా చూడాలి. ఇందు కోసం సబ్ ప్లాన్ నిధులను రాజ్యాంగబద్ధం చేయాలి. అందుకోసం చట్టం చేయాలి. ఇవాళ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను కూడా చేర్చాలి. రిజర్వే షన్లును, ప్రమోషన్లను చేర్చాలి. ఈ విషయాలన్నిటినీ రాజ్యాంగంలో చేర్చి వాటికి చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తేనే సామాజిక న్యాయంలో ఒక్క భాగమైనా అమలు జరుగుతుంది. దళితులకు కొంతవరకైనా న్యాయం జరుగుతుంది. మిగతా కులాల వారితో సమానంగా ముందుకు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆ విధంగా ఒక ప్రత్యామ్నాయం కావాలని ఇవాళ వామపక్షాలు మీముందుకు వచ్చాయి. వీటిని మీరు పరిశీలించండి. సూచ నలు, సలహాలు ఇచ్చి వీటిని పరిపుష్టం చేయండి. నూతన రాజకీయ ప్రత్నా మ్యాయం రూపొందించి, దానిని ప్రజల్లోకి తీసు కెళ్దాం. ఒక్క సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలోనే కాదు మిగిలిన వామపక్షాలు, దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు, మిత్రులు, శ్రేయాభిలాషులు, మేధావులతో కలిసి విశాలమైన వేదికలు రూపొందించి, దళితుల హక్కుల సాధన కోసం ఒక ప్రజావేదికను నిర్మించి పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా ఒక పోరాటాలను అభివృద్ధి చేయాలని రాజమండ్రి దళిత సదస్సు డిక్లరేషన్ పిలుపునిస్తోంది. దళితుల హక్కుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సమైక్య పోరాటాలను సాగించటానికి విశాల ప్రజా బాహుళ్యమంతా ముందుకు రావాలని, ప్రత్యా మ్నాయ అభివృద్ధి కార్యక్రమం కోసం రూపొందించిన డిక్లరేషన్‌కు మద్దతివ్వాలని కోరుతున్నాం.

**శ్రీనివాసరావుగారి ప్రసంగానికి**
**వ్యాసరూపమిచ్చినవారు బి. అమర నారాయణ**

RNI Reg. No. APTEL/2006/17554 Posted on 05-08-2018 (36 pages) Postal Regd. No D/VJ/172/2018-20

# పెట్టుబడి తన సంక్షోభంలోకి కార్మికులను కూడా లాగి వారిని నాశనంచేస్తుంది

**- కార్ల్ మార్క్స్**



పెట్టుబడి ఉత్పాదకత మరింత పెరుగుతున్న కొద్దీ అది మరింతగా శ్రమ విభజన పెంచుతుంది, యంత్రాలను మరింతగా ఉపయోగంలోకి తెస్తుంది. శ్రమ విభజన మరింతగా పెరిగి, యంత్రాలు మరింతగా ఉపయోగంలోకి వచ్చేకొద్దీ పనికోసం కార్మికుల మధ్య పోటీ మరింతగా పెరిగి వారి వేతనాలు మరింతగా కుదించుకుపోతాయి.

దీనికి తోడు సమాజంలోని ఉన్నత స్థాయినుండి మరింతగా ప్రజలు కార్మికవర్గంలోకి వచ్చి చేరుతుంటారు. వ్యాపారులు, వడ్డీమీద బ్రతికేకారు దివాళాతీసి కార్మికులతో కలిసి పనిచేయడం మినహా మరోమార్గం లేని పరిస్థితులకు నెట్టబడతారు. ఆ విధంగా పని కోసం చేతులు చాచేవారి సంఖ్య మరింతగా పెరిగిపోతుంది. కాని ఆ చేతుల్లో బలం మాత్రం క్రమంగా తగ్గిపోతుంది.

మరింత ఎక్కువగా ఉత్పత్తి చేయడమే విజయంగా మారిన పరిస్థితుల్లో చిన్న ఉత్పత్తి దారులు పోటీని తట్టుకోలేరనేది స్పష్టం. వీరంతా పని కోసం కార్మికులతో చేరిపోతారు.

చివరికి పైన చెప్పిన క్రమంలో అప్పటికే ఉన్న భారీ ఉత్పత్తి సాధనాలను మరింత ఎక్కువగా ఉపయోగించుకోడానికి పెట్టుబడిదారులు నెట్టబడతారు. దాని కోసం వారు ప్రధానమైన రుణాలను తీసుకోవలసి వస్తుంది. ఈ క్రమంలో వారు పారిశ్రామిక భూకంపాలను పెంచుతుంటారు. ఈ మొత్తం వ్యవహారంలో వ్యాపార ప్రపంచం తను బ్రతకడం కోసం తన సంపదలో కొంతభాగాన్ని, తన ఉత్పత్తులను, చివరికి తన ఉత్పత్తి శక్తులను దిగువ ప్రపంచంలోని దేవుళ్లకు త్యాగం చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంక్షోభం పెరుగుతుంది. ఈ సంక్షోభాలు మరింత తరచుగా, మరింత తీవ్రంగా వస్తుంటాయి. ఉత్పత్తి పెరగడం వల్ల, విస్తారమైన మార్కెట్లు అవసరం అవుతాయి, కానీ ప్రపంచ మార్కెట్లు మరింతగా కుంచించుకుపోతాయి.

అయితే పెట్టుబడి శ్రమ మీద ఆధారపడి జీవంచడమే కాదు, ఒకప్పుడు బర్బర సమాజాల్లో యజమానులు చనిపోతే వారితోపాటు బానిసలను కూడా పూడ్చిపెట్టినట్లు అది మొత్తం సంక్షోభంలోకి కార్మికులను కూడా లాగుతుంది. సంక్షోభంలో వారు కూడా నాశనమవుతారు....

**(1847లో కార్ల్ మార్క్స్ రాసిన "వేతన శ్రమ, పెట్టుబడి గ్రంథం" నుండి ఈ వాక్యాలు గ్రహించబడ్డాయి)**

Printed and Published by B.V. Raghavulu on behalf of CPIM AP Committee. Printed and Published at Prajasakti Printers & Publishers private Ltd. D .No 14-12-19, Krishna Nagar, Tadepalli (M) Guntur Dt.
Ph: 9490099275. Editor : S. Venkatarao, RNI Reg.No. APTEL/2006/17554. Vol.13, No.4. Published on August 1, 2018